# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం 5 డిసెంబర్ 2025 | సంపుటి: 22 | సంచిక: 73 | వెల: రూ.7 | పేజీలు: 12+12

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam




## ఎర్లీ బర్డ్ ప్రోత్సాహకాలు..

### 6 కంపెనీలకు ఎస్ఐపీబీ ఆమోదం

**ఎర్లీ బర్డ్ ప్రోత్సాహకాల కింద ఆరు కంపెనీలకు రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎస్ఐపీబీ) ఆమోదం తెలిపింది. పెట్టుబడులపై పోర్టల్ ఏర్పాటు చేసి పర్యవేక్షించాలని నిర్ణయించారు. నిర్ణీత కాలపరిమితిలో ఎంవోయూల అమలుకు వీలుగా చర్యలు చేపట్టాలని తీర్మానించారు.**

**- అమరావతి, డిసెంబర్ 4 (నినాదం)**

సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన 13వ ఎస్ఐపీబీ సమావేశం జరిగింది. అనంతరం మంత్రులు టీజీ భరత్, కందుల దుర్గేశ్ మీడియాతో మాట్లాడారు. సీఐఐ సదస్సు, అంతకుముందు ఒప్పందాల్లో 50శాతం మేర ప్రక్రియ మొదలైనట్లు తెలిపారు. "విశాఖ పరిధిలో రూ.1.69 లక్షల కోట్ల పెట్టుబడుల ప్రక్రియ మొదలైంది. అమరావతి పరిధిలో రూ.87 వేల కోట్లు, తిరుపతి పరిధిలో రూ.73 వేల కోట్ల పెట్టుబడులకు ప్రక్రియ మొదలైంది. తాజా సమావేశాల్లో రూ.8.29 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. 45 రోజుల్లో క్షేత్రస్థాయిలో అమలయ్యేలా ...మిగతా 2లో

## జగన్ ఏనాడైనా సమస్యలు పట్టించుకున్నారా?

- ఎపిలో ఎన్నిరోజులు ఉంటున్నారో చెప్పగలరా
- హోంమంత్రి అనిత ఘాటు



2

## నేవీ డే సందర్భంగా మోడీ శుభాకాంక్షలు

భారత నేవీ డే సందర్భంగా ప్రధాని మోడీ నావికాదళ సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

న్యూఢిల్లీ, డిసెంబర్ 4 (నినాదం)



2

# గుర్తింపు కోసం నేను పనిచేయను

## ప్రజల కోసం మాత్రమే పనిచేస్తా

- నాకు పదవి అలంకరణ కాదు.. ఓ బాధ్యత
- ప్రజలకు సేవలందించడానికి డీడీవో ఆఫీసులు
- చిత్తూరు పర్యటనలో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్

**చిత్తూరు, డిసెంబరు 4 (నినాదం):**
ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే గ్రామీణాభివృద్ధిశాఖ పని అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. చిత్తూరులో డివిజనల్ అభివృద్ధి అధికారి డీడీవో కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అదే కార్యక్రమంలో వివిధ జిల్లాల్లోని 77 డీడీవో కార్యాలయాలకు పవన్ వర్చువల్‌గా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఏపీ వ్యాప్తంగా కొత్త డివిజన్ డెవలప్‌మెంట్ ఆఫీసుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పవన్ పాల్గొన్నారు. వర్చువల్ విధానంలో రాష్ట్ర వ్యాప్తంగా డీడీవో కార్యాలయాలను ప్రారంభించారు. పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి సంస్కరణలో భాగంగా రాష్ట్రంలో 77 డీడీవో ఆఫీసులను ప్రారంభించాం అని, విస్తృతంగా ప్రజలకు సేవలందించడానికి డీడీవో ఆఫీసులు ఉపయోగపడుతాయన్నారు. సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిష్కరించడానికి ఈ కార్యాలయాలు ఉపయోగపడతాయి పవన్ కళ్యాణ్ చెప్పారు. కూటమి ప్రభుత్వం కేంద్రానికి బలం అయ్యింది. కార్యకర్తలకు గుర్తింపు కష్టపడితే వస్తుంది. ప్రభుత్వ ఉద్యోగి ఇంటిలో పదోన్నతులపై ఎంతో ఆసక్తి ఉంటుంది. ప్రభుత్వ ఉద్యోగులకు పదోన్నతులనేది చాలా కీలకం. ఉద్యోగుల పాత్ర తెలుసు కాబట్టి పదివేల మంది ఉద్యోగులకు ...మిగతా 2లో

**గుర్తింపు కోసం నేను పనిచేయను.. ప్రజల కోసం మాత్రమే పనిచేస్తా. నాకు పదవి అలంకరణ కాదు.. ఓ బాధ్యత అని డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ అన్నారు.**





## నాణానికి రెండో వైపు చూడాలి

### చంద్రబాబు పాలనలో రైతుల అధోగతి

- వ్యవసాయాన్ని దండగలా మార్చారు
- మొంథా తుపాన్ బాధిత రైతులకు మొండిచేయి
- మా హయాంలో రైతులకు ఉచిత బీమా అమలు
- అగమ్య గోచరంగా కౌలు రైతుల పరిస్థితి
- విశాఖ స్టీల్ ప్లాంట్‌పై అప్పుడో మాట..ఇప్పుడో మాట
- సేవ్ ఆంధ్రా కార్యక్రమంలో వైఎస్ జగన్

**అమరావతి, డిసెంబర్ 4 (నినాదం)**
నాణెళినికి రెండో వైపు ఎలా ఉందో ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని వైసిపి అధినేత వైఎస్ జగన్ అన్నారు. ప్రజలకు వాస్తవాలు తెలియాలని.. రైతులు పరిస్థితి చూస్తుంటే సేవ్ ఆంధ్రప్రదేశ్ అన్నట్టుగా ఉందని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ...మిగతా 2లో



## సుప్రీంలో రాహుల్ గాంధీకి ఊరట

భారత ఆర్మీపై అనుచిత వ్యాఖ్యల కేసు

2

## హిల్ట్ పాలసీ పేరుతో కాంగ్రెస్ భారీ భూకుంభకోణం

- పారిశ్రామికవేత్తలకు భూములు కట్టబెట్టే కుట్రలు
- బిఆర్ఎస్ రాగానే ఈ పాలసీని రద్దు చేస్తాం
- ఎవరైనా పెట్టుబడి పెడితే నష్టపోక తప్పదు
- జీడిమెట్ల పారిశ్రామిక కారిడార్‌ను సందర్శించిన కెటిఆర్



2

## భారత్ చేరుకున్న రష్యా అధ్యక్షుడు పుతిన్

- ఘనంగా స్వాగతం పలికిన ప్రధాని మోడీ
- ఇరువురు నేతలు కలసి ప్రధాని నివాసానికి చేరిక
- నేడు పలు కీలక ఒప్పందాలపై సంతకాలు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 4 (నినాదం)**
రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత్‌కు చేరుకున్నారు. ఢిల్లీ సమీపంలోని ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో దిగిన ఆయనకు ప్రధాని మోదీ స్వయంగా స్వాగతం పలికారు. అనంతరం అక్కడి నుంచి ఇద్దరు నేతలు ఒకే కారులో ప్రధాని అధికారిక నివాసానికి ప్రయాణమయ్యారు. ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత తొలిసారిగా రెండు రోజుల పాటు ఇండియా పర్యటనకు వచ్చారు. ప్రధాని నరేంద్రమోడీ ఆయనను స్వయంగా ఎయిర్‌పోర్ట్‌లో స్వాగతించారు. పుతిన్ 23వ ఇండియా–రష్యా శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్నారు. రెండు దేశాల మధ్య రక్షణ, వాణిజ్య రంగాలలో పలు కీలక ఒప్పందాలు జరిగే అవకాశం ...మిగతా 2లో





## పంచాయితీ రిజర్వేషన్లపై జోక్యం చేసుకోం

పిటిషన్లపై విచారణలో హైకోర్టు స్పష్టీకరణ

## ఆదిలాబాద్‌కు వరాల జల్లు



### ఎయిర్‌పోర్టు నిర్మించి..పరిశ్రమలు రప్పిస్తాం

- యూనివర్సిటీ ఏర్పాటుకు తక్షణ హామీ
- సిమెంట్ పరిశ్రమను తెరిపించి యువతకు ఉద్యోగాలు
- రూ.18.7 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- ఆదిలాబాద్ పర్యటనలో సిఎం రేవంత్ వెల్లడి

**ఆదిలాబాద్, డిసెంబర్ 4 (నినాదం):**
ఆదిలాబాద్ జిల్లాకు సిఎం రేవంత్ రెడ్డి వరాల జల్లు ప్రకటించారు. ఎయిర్ పోర్టు, యూనివర్సిటీ, తుమ్మడిహట్టి ద్వారా నీళ్లు తీసుకొచ్చే బాధ్యత తనలదని ప్రకటించారు. ఈ క్రమంలో ఎయిర్ పోర్టుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన చేశారు. ఏడాదిలోపు ఆదిలాబాద్‌లో ఎయిర్‌పోర్టు పనులు ప్రారంభిస్తామని ..మిగతా 2లో

## అంతర్జాతీయ పరిణామాల ప్రభావం

### మరింతగా రూపాయి పతనం

### రూ.90.36 వద్ద ప్రారంభమై, 90.43కు చేరిక



2

భారతదేశ చరిత్రలోనే ఎప్పుడూ లేని స్థాయిలో రూపాయి మరింతగా పతనం అయ్యింది. తాజాగా గురువారం ఉదయం డాలర్‌తో పోలిస్తే 28 పైసలు తగ్గి, ఆల్ టైమ్ కనిష్ట స్థాయి 90.43కి చేరింది.

- ముంబై, డిసెంబర్ 4 (నినాదం)



## భారత్ చేరుకున్న రష్యా అధ్యక్షుడు పుతిన్

మొదటి పేజీ తరువాయి

ఉంది. ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభానికి కొన్ని నెలల ముందు 2021 డిసెంబరులో పుతిన్ చివరిసారి దిల్లీలో పర్యటించారు. ఆ తర్వాత ఆయన మన దేశానికి రావడం ఇదే తొలిసారి. రష్యా చమురు కొనుగోలు చేస్తోందన్న కారణంతో భారత్‌పై అమెరికా అదనపు సుంకాలు అమలు చేస్తున్న వేళ ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. పుతిన్ కు ప్రధాని మోదీ ప్రైవేటు విందు ఇవ్వనున్నట్లు సమాచారం. శుక్రవారం ఇరునేతలు ఇండియా`రష్యా 23వ వార్షిక శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పలు రక్షణ, వాణిజ్య ఒప్పందాలు కుదిరే అవకాశం ఉంది. భారత్‌తో సంబంధాలు, సహకారాన్ని మరింత పెంపొందించుకోవడానికి రష్యా ఎదురు చూస్తోందని పుతిన్ ఇప్పటికే తెలిపారు. ఇంధనం, పరిశ్రమలు, అంతరిక్షం తదితర రంగాల్లో అనేక ఉమ్మడి ప్రాజెక్టులు పూర్తి చేసుకోవడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. భారత్ నుంచి దిగుమతులు మరింత పెంచుకునే అంశంపైనా చర్చలు జరపనున్నట్లు వెల్లడిరచారు. గురువారం వ్లాదిమిర్ పుతిన్ పాలం వైమానిక దళ స్టేషన్‌లో దిగగా ప్రధాని మోదీ ఆయనకు స్వాగతం పలికారు. శుక్రవారం ఉదయం 11.00: పుతిన్ రాష్ట్రపతిని కలిసేందుకు రాష్ట్రపతి భవన్‌కు వెళతారు. ఉదయం 11.30కు రాజ్‌ఘాట్ వద్ద నివాళి అర్పిస్తారు.ఉదయం 11.50: నరేంద్ర మోదీతో సమావేశం.మధ్యాహ్నం 1.50: హైదరాబాద్ హౌస్‌లో సంయుక్త విలేకరుల సమావేశం ఉంటుంది. సాయంత్రం 7.00 గంటలు: పుతిన్ రాష్ట్రపతి భవన్‌కు వెళ్లి రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో సమావేశం అవుతారు.రాత్రి 9.00 గంటలకుఆయన తన పర్యటనను ముగించుకుని భారతదేశం నుండి బయలుదేరుతారు. పుతిన పర్యటన సందర్భంగా ఢల్లీలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఎర్లీ బర్డ్ ప్రోత్సాహకాలు..

మొదటి పేజీ తరువాయి

కార్యాచరణ రూపొందిస్తాం. రూ.13.25 లక్షల కోట్లకు సంబంధించి ఎంవోయూలు జరిగాయి. పెట్టుబడుల ద్వారా 16.13 లక్షల మందికి ఉపాధి కలగనుంది. దావోస్ ఫోరమ్‌కు ముందే వీలైనన్ని శంకుస్థాపనలు జరగాలని ఎస్‌ఐపీబీ నిర్ణయించింది. రూ. వెయ్యి కోట్లకు పైగా పెట్టుబడులకు డెడికేటెడ్ అధికారిని ప్రభుత్వం నియమిస్తుంది. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అమలు చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. పర్యాటక రంగంలో రూ.21 వేల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూలు జరిగాయి. విద్యుత్ రంగంలో రూ.4.54 లక్షల కోట్లు, ఇండస్ట్రీస్, కామర్స్‌లో రూ.2.02లక్షల కోట్లు, ఐటీ రంగంలో రూ.1.22 లక్షల కోట్లు, ఫుడ్ ప్రాసెసింగ్‌లో రూ.8,519 కోట్లు, సీఆర్‌డీఏకు సంబంధించి రూ.45 వేల కోట్లు, మారిటైమ్ బోర్డు కింద రూ.1.6 లక్షల కోట్ల మేర ఎంవోయూలు కుదిరాయి'' అని మంత్రి టీజీ భరత్ తెలిపారు.

## జగన్ ఏనాడైనా సమస్యలు పట్టించుకున్నారా?

**విజయనగరం, డిసెంబర్ 4 (నినాదం):**

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదవి పోయిన తర్వాత ఏపీలో జగన్ ఎన్ని రోజులు ఉన్నారో చెప్పాలని అన్నారు. ఆయన తమ ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలని సవాల్ విసిరారు. గురువారం విజయనగరంలో హోంమంత్రి అనిత పర్యటించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో హోంమంత్రి అనిత మాట్లాడారు. జగన్ హయాంలో ప్రజా సమస్యలను పరిష్కరించకుండా గాలికొదిలేశారని మండిపడ్డారు. ధాన్యం అమ్మిన రైతులకు 24 గంటల్లోగా డబ్బులు జమ చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనని చెప్పుకొచ్చారు. టిడ్కో ఇళ్లు పేదలకు అందకుండా చేసిన పాపం జగన్‌దని.. లబ్దిదారులకు టిడ్కో ఇళ్లు అందిస్తున్న ఘనత తమ ప్రభుత్వానిదని తెలిపారు. ఆయుధాలు విడిచి పెట్టి మావోయిస్టులను లొంగిపోవాలని కోరుతున్నామని అన్నారు. ప్రకృతి వైపరీత్యాలను అడ్డుకోలేమని... ఆపదలో ఉన్న వారిని సకాలంలో ఆదుకుంటామని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

## హిల్ట్ పాలసీ పేరుతో కాంగ్రెస్ భారీ భూ కుంభకోణం

**హైదరాబాద్, డిసెంబర్ 4 (నినాదం):**

హిల్ట్ పాలసీ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.5 లక్షల కోట్ల భారీ భూమి కుంభకోణానికి పాల్పడుతున్నది బీఆర్‌ఎస్ వర్కింగ్ కేటీఆర్‌ఆరోపించారు. ఒకప్పుడు ప్రభుత్వాలు ప్రజలు పరిశ్రమల కోసం, ఉద్యోగ ఉపాధి కల్పన కోసం ఇచ్చిన భూములను ఇప్పుడు ప్రవేట్ వ్యక్తులకు రేవంత్ సర్కార్ ధారాదత్తం చేస్తున్నదని విమర్శించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం రాగానే ఈ పాలసీది రద్దు చేస్తామని, అవసరమైతే దీనికోసం ఒక చట్టాన్ని తీసుకువస్తామని వెల్లడిరచారు. రేవంత్ రెడ్డి భూ కుంభకోణంలో భాగస్వాములు కావద్దని పారిశ్రామికవేత్తలకు విజ్ఞప్తి చేశారు. ఎవరైనా అత్యాశకు వెళ్లి ప్రభుత్వానికి డబ్బులు కడితే అటు పారిశ్రామిక భూములతో పాటు డబ్బులు కూడా పోతాయనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు.పరిశ్రమలు వద్దు అంటూ అపార్ట్‌మెంట్లు, విల్లాలు, కమర్షియల్ కాంప్లెక్సులు కట్టుకోమని పారిశ్రామిక భూములను ఇస్తున్నదని ధ్వజమెత్తారు. పారిశ్రామిక భూముల బదలాయింపుపై కేటీఆర్ నేతృత్వంలోని బీఆర్‌ఎస్ నిజనిర్ధారణ బృందం జీడిమెట్ల ఇండస్ట్రియల్ పార్క్‌లో పర్యటించింది. ఈ సందర్భంగా హమాలీలతో మాట్లాడారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వం చెబుతున్నట్లు అవి ప్రైవేటు వ్యక్తుల భూములు కావని, ప్రైవేట్ వ్యక్తులకు ప్రజలు, ప్రభుత్వం ఇచ్చిన భూములన్నారు. అందులో కేవలం పరిశ్రమలు పెట్టి ఉపాధి కల్పించాలన్న నిబంధనలతోనే ఆ భూములను ఇచ్చారని గుర్తుచేశారు. మార్కెట్‌లో గజం ధర లక్షన్నర రూపాయలు పలుకుతుంటే ప్రభుత్వం మాత్రం కేవలం రూ.4000కు ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్తున్నదని విమర్శించారు. హైదరాబాద్ నగరంలో ఇండ్లకు, పాఠశాలలు, దవాఖానలు, చివరికి స్మశానాలకు స్థలం లేదు.. కానీ ప్రైవేట్ వ్యక్తులకు 9300 ఎకరాల భూమిని ప్రభుత్వం అప్పనంగా ఇస్తామంటున్నదని మండిపడ్డారు. ఈ 9300 ఎకరాల భూములను తిరిగి వెనక్కి తీసుకొని అక్కడ కాంగ్రెస్ చెప్తున్న ఇందిరమ్మ ఇండ్లు, యంగ్ ఇండియా స్కూళ్లు, హాస్పిటళ్లు కట్టాలని డిమాండ్ చేశారు.

# గుర్తింపు కోసం నేను పనిచేయను

మొదటి పేజీ తరువాయి

ఒకేసారి పదోన్నతులు కల్పించాం. గొంతు లేని వారికి మనం గొంతు అవ్వాలి, వారికోసం బలంగా నిలబడాలి. జీవితంలో రిస్క్ తీసుకుంటునే విజయం సాధించగలం. అది కూటమి ప్రభుత్వం చేసి చూపించింది. 15 సంవత్సరాల పాటు కూటమి ప్రభుత్వం అధికారికంలో ఉంటుంది. గత ఇరవై సంవత్సరాలలో కోట్లాది రూపాయల ఎర్రచందనం తరలించి సొమ్ము చేసుకున్నారు. 2008 నుండి రాజకీయాల్లో ఉన్నాను.. చంద్రబాబు లాంటి వారిని కుప్పం రాకుండా అడ్డుకున్నారు. ఎప్పుడూ కూడా ధైర్యాన్ని కోల్పోకుడదు.. ప్రజలు అన్నింటిని దైర్యంగా ఎదుర్కొవాలి.



కూర్చుని మాట్లాడుకుంటే అన్ని సమస్యలు తీరుతాయి. జనసేన కార్యకర్తలకు పరిపాలన పరంగా అనుభవం లేకపోవచ్చు కాని సమాజం కోసం కసిగా పనిచేస్తారు. పార్టీ పరంగా ప్రతి నియోజకవర్గంలో ఓ కమిటీ ఏర్పాటు చేస్తాం' అని అన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థ పటిష్ఠానికి ఐటీ వింగ్ ఏర్పాటు చేశాం'అని పవన్ అన్నారు.చిత్తూరు, తిరుపతి ఉమ్మడి జిల్లా పర్యటన నిమిత్తం గురువారం ఉదయం 10.30 గం.లకు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న ఏపీ ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ కు అధికారులు ఘన స్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, తిరుపతి, చంద్రగిరి, శ్రీకాళహస్తి, రైల్వే కోడూరు ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు,పులివర్తి నాని, బొజ్జల సుధీర్ రెడ్డి, అరవ శ్రీధర్, రాష్ట్ర హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మన్ హరి ప్రసాద్, శ్రీకాళహస్తి మార్కెట్ కమిటీ చైర్మన్ చెంచయ్యానాయుడు, అడిషనల్ ఎస్పీ రవి మనోహరాచారి శ్రీకాళహస్తి ఆలయ చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, శ్రీకాళహస్తి ఆర్డీఓ భాను ప్రకాష్ రెడ్డి, డ్వామా పిడి శ్రీనివాసరావు, తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, తదితర అధికారులు ప్రజాప్రతినిధులు ఉప ముఖ్యమంత్రి వర్యులకు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. విమానాశ్రయం వెలుపల ప్రజల వద్ద నుండి అర్జీలు స్వీకరించారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి ఉదయం 10.40 గంటలకు రోడ్డు మార్గాన చిత్తూరు జిల్లాకు బయల్దేరి వెళ్ళారు.

# నాణానికి రెండో వైపు చూడాలి

మొదటి పేజీ తరువాయి

అన్నారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ' సేవ్ ఆంధ్రా ' పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో జగన్ మాట్లాడుతూ ఏ ప్రభుత్వమైనా రైతులను సంతోషపెట్టాలి.. రైతు సంతోషంగా ఉంటేనే రాజ్యం సంతోషంగా ఉంటుందన్నారు.పండుగలా ఉండాల్సిన వ్యవసాయాన్ని చంద్రబాబు హయాంలో దండగలా మారింది. మొంథా తుపాను ఇంకా కళ్లముందే కదలాడుతోంది. మొంథా తుపానుపై ఎంత బిల్డప్ ఇచ్చారో చూశాం. మొంథా తుపాన్ పీకను పట్టుకుని విసిరేసినట్లు బిల్డప్‌ఇచ్చారని అంటూ వైఎస్ జగన్ దుయ్యబట్టారు. మా హయాంలో రైతులకు ఉచిత పంటల బీమా హక్కుగా లభించింది. చంద్రబాబు ఊకదంపుడు ఉపన్యాసాలు తప్ప ఇన్‌పుట్ సబ్సీడీల మాటే ఎత్తరు. ఈ 19 నెలల పాలనలో 17 సార్లు ప్రకృతి వైపరీత్యాలు సంభవించాయి. రాష్ట్రంలో 84 లక్షల మంది రైతులు ఉంటే 19 లక్షల మందికి మాత్రమే పంటల బీమా ఉందని వైఎస్ జగన్ పేర్కొన్నారు. బాబు పాలనలో రైతుల జీవితాలు ఛిన్నాభిన్నమయ్యాయి. రూ.1100 కోట్ల ఇన్‌పుట్ సబ్సీడీ బకాయిలు ఉన్నాయి. మా హయాంలో హక్కుగా ఉచిత పంటల బీమా ఇచ్చాం. మా హయాంలో ఉచిత పంటల బీమా కింద రూ.7800 కోట్లు ఇచ్చాం. ఉచిత పంటల బీమాకు బాబు ఉరేశారు. బాబు పాలనలో కౌలు రైతుల పరిస్థితి దయనీయంగా ఉందని జగన్ అన్నారు. ?. రాష్ట్ర ప్రజలకు కూటమి ప్రభుత్వం గురించి చాలా విషయాలు తెలియాల్సి ఉందన్నారు. నాణెలినికి రెండో వైపు ఎలా ఉందో ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రం మొత్తం దేశం వైపు చూడాలని కోరారు. వైసిపి హయాంలో పండుగలా వ్యవసాయం ఉందని చెప్పారు. 62 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారని తెలిపారు. చంద్రబాబు హయాంలో వ్యవసాయం దండుగగా మారిందన్నారు. మొంథా తుపానును చంద్రబాబు, లోకేష్, పవన్‌లే ఆపినట్లు బిల్డప్ ఇచ్చారని విమర్శించారు. తుపాను తర్వాత కూడా రైతులకు న్యాయం చేయలేదు అని చెప్పారు. నష్టపోయిన రైతులకు పైసా సాయం అందించలేదని, పైగా పంట నష్టాన్ని దారుణంగా తగ్గించారని ఆరోపించారు. స్టీల్‌ప్లాంట్‌పై చంద్రబాబు ఎన్నికల ముందు ఏమన్నారు?.. ఇప్పుడు ఏం మాట్లాడుతున్నారంటూ వైఎస్ జగన్ నిలదీశారు. విశాఖలో ఉక్కుకు గనులు ఇవ్వాలని అసెంబ్లీలో తీర్మానం చేశామని.. మా హయాంలో స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా ఆపేశాం అని వైఎస్ జగన్ వివరించారు. ఉక్కు కార్మికులపై పీడీ యాక్ట్ పెట్టి లోపల వేస్తాడట..! అంటూ చంద్రబాబుపై వైఎస్ జగన్ మండిపడ్డారు. ఎస్‌ఏఐఎల్‌కు సొంత గనులున్నాయి. ఆర్‌ఐఎన్‌ఎల్‌కు సొంత గనులు లేవు. ఎస్‌ఏఐఎల్, ఆర్‌ఐఎన్‌ఎల్‌కు తేడా ఇదే. విశాఖ స్టీల్‌కు సొంత గనులు లేకే నష్టాలు. మిట్టల్‌కు సొంత గనులు ఇవ్వాలని బాబు అంటాడు. కానీ విశాఖ స్టీల్‌కు మాత్రం సొంత గనులు అడగరు. ప్రైవేట్‌కు గనులు అడుగుతారు కానీ.. ప్రభుత్వ ప్లాంట్‌ను పట్టించుకోరని వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.సూపర్ సిక్స్ ఇచ్చేశామంటూ నిసిగ్గుగా చంద్రబాబు అబద్దాలు ఆడుతున్నారని జగన్‌మోహన్‌రెడ్డి నిలదీశారు. సూపర్`6,7 సూపర్‌హిట్ అని ప్రచారం చేసుకుంటున్నారు. చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసింది గాడిదలను కాయడానికా? అంటూ మండిపడ్డారు. రైతులకు కూటమి ఇచ్చిన ప్రతిమాట అబద్ధమన్న వైఎస్ జగన్.. ఉచిత బస్సు ప్రయాణం కొంతమందికే, కొన్ని బస్సులు పరిమితం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సూపర్`6,7 సూపర్‌హిట్ అని ప్రచారం చేసుకుంటున్నారు. చంద్రబాబు నుంచి గోబెల్స్ పాఠాలు



నేర్చుకోవాలి. గోబెల్స్‌కు చంద్రబాబే టీచర్' అంటూ వైఎస్ జగన్ చురకలు అంటించారు. నిరుద్యోగ భృతి కింద రూ.3 వేలు ఇస్తామన్నారు. ఏమైంది?. రెండేళ్లలో ఒక్కొక్కరికి రూ. 72 వేలు ఇవ్వాలి ఏమైంది?. ఆడబిడ్డ నిధి కింద ప్రతినెలా రూ. 1500 ఇస్తామన్నారు. రెండేళ్లలో రూ.18 వేలు ఇవ్వాలి.. ఇచ్చారా?. బీసీలకు 50ఏళ్లకే పెన్షన్ అన్నారు.. ఇచ్చారా?. చంద్రబాబు ఈ`క్రాప్ వ్యవస్థను భ్రష్టుపట్టించారని అంటూ వైఎస్ జగన్ ధ్వజమెత్తారు. ఏపీసీఎస్‌వోతో మేం ఒకటినే జీతాలు ఇచ్చేలా చేశామని.. చంద్రబాబు హయాంలో ఏపీసీవోఎస్‌ను నీరుగార్చారంటూ దుయ్యబట్టారు. ఏపీసీవోఎస్‌లో రెండు, మూడు నెలలకు కూడా జీతాలు లేవు. ఐదు డీఏలు పెండిరగ్‌లో ఉన్నాయి. కేవలం ఒక డీఏ మాత్రమే ఇచ్చారు. ఒక డీఏ కూడా వాయిదాల్లో ఇస్తారంట. రిటైర్డ్ అయ్యాక ఎరియర్స్ ఇస్తామన్నది బాబు ప్రభుత్వమే. ఎన్నికల్లో ఇచ్చిన పీఆర్సీ హామీ ఇప్పటికీ లేదని అంటూ వైఎస్ జగన్ మండిపడ్డారు. పీఆర్సీ ఛైర్మన్ కూడా లేడు. జీతాలు పెరగొద్దని పీఆర్సీ ఛైర్మన్‌ను నియమించలేదు. పీఆర్సీ లేదు.. ఐఆర్ లేదు. ప్రభుత్వ ఉద్యోగులకు రూ.31 వేల కోట్లు బకాయిలు ఉన్నాయని వైఎస్ జగన్ ధ్వజమెత్తారు.

## సుప్రీంలో రాహుల్ గాంధీకి ఊరట

**న్యూఢిల్లీ, డిసెంబర్ 4 (నినాదం)**



భారత ఆర్మీపై అనుచిత వ్యాఖ్యల కేసులో కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీకి ఉపశమనం లభించింది. రాహుల్‌గాంధీపై ట్రయల్ కోర్టు చర్యలను నిలిపివేస్తూ సుప్రీంకోర్టు గురువారం మధ్యంతర ఉత్తర్వులను 2026, ఏప్రిల్ 22 వరకు పొడిగించింది. రాహుల్‌గాంధీ దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ ఎం.ఎం.సుందరేష్, జస్టిస్ సతీష్ చంద్రలతో కూడిన ధర్మాసనం విచారణకు స్వీకరించింది. ఈ అంశాన్ని వివరంగా విచారిస్తామని తెలిపింది. 2022లో చేపట్టిన భారత్ జోడోయాత్రలో రాహుల్‌గాంధీ భారత సైన్యంపై అవమానకరమైన వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలపై ఫిర్యాదుదారు ఉదరు శంకర్ శ్రీవాస్తవ పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో ట్రయల్ కోర్టు సమన్లు జారీ చేయడాన్ని సవాలు చేస్తూ రాహుల్‌గాంధీ దాఖలు చేసిన పిటిషన్‌ను అలహాబాద్ హైకోర్టు మే 29న కొట్టివేసింది. దీంతో ఈ ఉత్తర్వులపై రాహుల్ గాంధీ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ ఏడాది ఆగస్టు 4న రాహుల్ గాంధీ పిటిషన్‌ను విచారించిన సుప్రీంకోర్టు ధర్మాసనం.. తదుపరి విచారణ తేదీ వరకు స్టే విధించింది.

## నేవీ డే సందర్భంగా మోడీ శుభాకాంక్షలు

'భారత నావికాదళంలోని సిబ్బంది అందరికి నావికాదళ దినోత్సవ శుభాకాంక్షలు. మన నావికాదళం అసాధారణ ధైర్యం, దృఢ సంకల్పానికి పర్యాయపదం. వారు మన తీరాలను కాపాడుతారు. మన సముద్ర ప్రయోజనాలను కాపాడుతారు. ఇటీవలి సంవత్సరాలలో, మన నావికాదళం స్వావలంబన, ఆధునీకరణపై దృష్టి పెట్టింది. ఇది మన భద్రతను మెరుగుపరిచింది.' అని పోస్టులో పేర్కొన్నారు.

## పంచాయితీ రిజర్వేషన్లపై జోక్యం చేసుకోం

**పిటిషన్లపై విచారణలో హైకోర్టు స్పష్టీకరణ**

**హైదరాబాద్, డిసెంబర్ 4 (నినాదం):**

పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లలో జోక్యం చేసుకోలేమని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది. చట్టప్రకారం ఎన్నికల పక్రియలో జోక్యం చేసుకోలేమని ధర్మాసనం తెలిపింది. తెలంగాణ ప్రభుత్వం కేటాయించిన రిజర్వేషన్‌ల వ్యవహారంలో దాఖలైన ఆరు పిటిషన్‌లపై విచారించిన హైకోర్టు గురువారం తీర్పు వెలువరించింది. ఎస్సీ, ఎస్టీ జనాభా లేని చోట కూడా ఆయా కులాలకు వార్డుమెంబర్లు, సర్పంచి రిజర్వేషన్లు కేటాయించారన్న పిటిషనర్లు కోర్టు దృష్టికి తెచ్చారు. 2011 జనాభా లెక్కల ప్రకారం సర్పంచి రిజర్వేషన్లు కేటాయించడం వల్ల తప్పులు దొర్లాయని తెలిపారు. రిజర్వేషన్లు కేటాయించిన చోట సంబంధిత కులానికి చెందిన వ్యక్తులు లేకపోతే ఎన్నికల నిర్వహించబోమని ఎన్నికల సంఘం కోర్టుకు తెలిపింది. ఎస్‌ఈసీ వాదనను రికార్డు చేసుకున్న హైకోర్టు.. పిటిషన్లపై విచారణ ముగించింది.

## అంతర్జాతీయ పరిణామాల ప్రభావం

మొదటి పేజీ తరువాయి

ఫారిన్ ఎక్స్ఛేంజ్ మార్కెట్లో రూ.90.36 వద్ద ప్రారంభమై, కనిష్ట స్థాయి 90.43ని తాకింది. రూపాయి పడిపోవడం దిగుమతులను మరింత ఖరీదైనదిగా మారనున్నది. ఇది దేశంలో ధరల పెరుగుదలకు దారితీస్తుందని ఆర్థికవేత్తలు అభిప్రాయపడ్డారు. రూపాయి విలువ మరింతగా పతనం చెంది 91కి చేరుకుంటుందని వారు పేర్కొన్నారు. ఈ క్రమంలో ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా నేతృత్వంలోని ఆరుగురు సభ్యుల ప్యానెల్ వడ్డీ రేటుపై నిర్ణయాన్ని శుక్రవారం ప్రకటించనున్నారు. అంతర్జాతీయ విపణిలో దేశీయ కరెన్సీ రూపాయి పతనం కొనసాగుతూనే ఉంది. భారత్`అమెరికా డీల్‌పై అనిశ్చితులు, విదేశీ పెట్టుబడులు తరలిపోవడం వంటి కారణాలతో రూపాయి మారకం విలువ నానాటికీ క్షీణిస్తోంది. గురువారం నాటి ట్రేడిరగ్‌లో ఒక దశలో డాలర్‌తో పోలిస్తే మన కరెన్సీ విలువ ఏకంగా 28 పైసలు పడిపోయి 90.43 వద్ద సరికొత్త జీవనకాల కనిష్ఠానికి పడిపోయింది.క్రితం సెషన్‌లో రూపాయి విలువ 90.15 వద్ద ముగిసిన సంగతి తెలిసిందే. ఈ క్షీణత మరికొన్ని రోజులు కొనసాగే అవకాశం ఉందని, రూపాయి విలువ 90.70`91 మార్క్‌ను తాకనుందని మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. కొన్ని నెలలుగా భారత ఈక్విటీ, డెట్ మార్కెట్ల నుంచి విదేశీ మదుపర్లు పెట్టుబడులను వెనక్కి తీసుకుంటుండ టంతో, డాలర్లకు గిరాకీ పెరిగి రూపాయి విలువపై ఒత్తిడిని పెంచుతోంది. వస్తువులకు చెల్లింపులు చేసేందుకు దిగుమతిదారులు భారీగా డాలర్లను కొనుగోలు చేస్తుండటమూ రూపాయి విలువపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతోంది. మరోవైపు, నేటి ట్రేడిరగ్‌లో స్టాక్‌మార్కెట్ సూచీలు ఒడుదొడుకులకు లోనవుతున్నాయి. ఆర్‌బీఐ ద్రవ్య పరపతి సమీక్ష నిర్ణయాలు శుక్రవారం వెలువడనున్న నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తత పాటిస్తున్నారు. దీంతో సూచీలు స్తబ్దుగా కదలాడుతున్నాయి.

# ఆదిలాబాద్‌కు వరాల జల్లు

మొదటి పేజీ తరువాయి

వ్యాఖ్యానించారు. వరంగల్‌తో పాటు ఆదిలాబాద్‌కు అన్ని రకాల వసతులతో కూడిన ఎయిర్‌పోర్టు ఉండాల్సిందేనని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇక్కడ ఎయిర్‌పోర్టు వస్తే ఆదిలాబాద్‌కు పరిశ్రమలు వస్తాయని పేర్కొన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. ఎర్రబస్సే కాదని.. ఆదిలాబాద్‌కు ఎయిర్ బస్సు కూడా తీసుకువస్తామని చెప్పుకొచ్చారు. ఆదిలాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో సీఎం పాల్గొన్నారు. అనంతరం ప్రసంగించారు. ఆదిలాబాద్ అభివృద్ధి బాధ్యత నేనే తీసుకుంటానని చెప్పుకొచ్చారు. ఎర్రబస్సు రావడమే కష్టమనుకున్న ఆదిలాబాద్‌లో ఎయిర్ బస్‌ను దించి.. పరిశ్రమలు తీసుకొచ్చే బాధ్యత ప్రజా ప్రభుత్వం తీసుకుంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఏడాది తిరిగేలోపు ఆదిలాబాద్‌లో విమానాశ్రయం నిర్మాణ పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ఆదిలాబాద్‌లో ముఖ్యమంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా రూ.18.7 కోట్ల విలువైన అభివృద్ధిపనులకు శంకుస్థాపన చేసిన అనంతరం స్థానిక ఇందిరా ప్రియదర్శిని మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. రెండేళ్ల క్రితం ఓటును ఆయుధంగా మార్చి నిరంకుశ ప్రభుత్వాన్ని సాగనంపారు. ప్రజలు తెచ్చుకున్న ప్రజా ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకుంటోంది. సంక్షేమం`అభివృద్ధి రెండు కళ్లుగా భావిస్తూ ముందుకెళ్తున్నాం. రెండేళ్లుగా ఒక్క రోజు కూడా సెలవు తీసుకోకుండా పనిచేస్తున్నా. చిన్న వయసులోనే నాకు గొప్ప అవకాశం దక్కడం.. ప్రజల దీవెన, దేవుడి సంకల్పం. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి రాజకీయాలకతీతంగా కృషి చేస్తున్నాం. గత ప్రభుత్వం పదేళ్లపాటు విపక్ష ఎమ్మెల్యేలను ప్రభుత్వ కార్యక్రమాలకు కూడా అనుమతించలేదు. ఎమ్మెల్యేలను కూడా సచివాలయంలోకి రాకుండా అడ్డుకున్న ప్రభుత్వాన్ని గత పదేళ్లలో చూశాం. ఏ ఆశయంతో సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారో.. గత పదేళ్లలో అది నెరవేరలేదు. రాష్ట్ర అభివృద్ధికి తెలంగాణ రైజింగ్`2047 డాక్యుమెంటరీ రూపొందించాం. పెట్టుబడులు సాధించే లక్ష్యంతో ఈనెల 8, 9న గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నాం అని అన్నారు. పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇంద్రవెల్లి స్ఫూర్తిగానే గత ప్రభుత్వంపై నేను పోరాటం ప్రారంభించానని అన్నారు. అధికారంలోకి రాగానే ఇంద్రవెల్లి అమరుల స్థూపం పర్యాటకంగా అభివృద్ధి చేసే దస్త్రంపై సంతకం పెట్టాను. ఆదిలాబాద్‌కు సాగునీరు అందేలా ప్రాణహిత`చేవెళ్ల ప్రాజెక్టును వైఎస్‌ఆర్ చేపట్టారు. మాజీ సీఎం కేసీఆర్ ప్రాణహిత`చేవెళ్ల ప్రాజెక్టును పక్కకు పెట్టి రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారు. మూడేళ్లకే కాళేశ్వరం కూలింది. ప్రజల సొమ్ము దోచుకుని అక్రమ సొమ్ము కోసం ఇవాళ ఆ కుటుంబంలో గొడవలు పడుతున్నారు. అంబేద్కర్ ప్రాణహిత`చేవెళ్ల ప్రాజెక్టును తుమ్మిడిహెట్టి వద్దే నిర్మించి ఆదిలాబాద్‌కు నీరు ఇస్తాం. ఎన్నికల ఉత్సవం పూర్తి కాగానే మరో 40వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తి చేస్తాం అని సీఎం హామీ ఇచ్చారు.తమ్మిడిహట్టి దగ్గర ప్రాణహిత`చేవెళ్ల ప్రాజెక్టు కట్టితీరుతామని స్పష్టం చేశారు.ప్రాణ



హిత`చేవెళ్ల ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి తానే వస్తానని తెలిపారు. ఈ ప్రాంతంలో అపారమైన సున్నపు గనులు ఉన్నాయని వివరించారు సీఎం రేవంత్‌రెడ్డి. ఇంద్రవెల్లిని పర్యాటక కేంద్రంగా మారుస్తున్నామని పేర్కొన్నారు. త్వరలోనే ఆదిలాబాద్‌కు మళ్లీ వస్తానని.... రోజంతా సమస్యలపై సమీక్షిస్తానని తెలిపారు. ఎడ్యుకేషన్, ఇరిగేషన్, కమ్యూనికేషన్‌లో ఆదిలాబాద్ అభివృద్ధి చెందుతోందని వివరించారు. ఆదిలాబాద్‌లో తప్పకుండా యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. వర్సిటీ ఎక్కడ కట్టాలో స్థానిక నేతలంతా కలిసి ఒక నిర్ణయానికి రావాలని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి. ఇంద్రవెల్లిలో యూనివర్సిటీ కడితే బాగుంటుందని తన భావన అని తెలిపారు. అనుమతి మాత్రమే తనదని.. ఎక్కడ కట్టాలో నిర్ణయం మీదేనని చెప్పుకొచ్చారు. ఏడాదిలో 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని అన్నారు. రాబోయే రోజుల్లో మరో 40 వేల ఉద్యోగాలు ఇస్తామని స్పష్టం చేశారు. మన యువత ఐఏఎస్, ఐపీఎస్‌లు అయినప్పుడే తనకు సంతోషమని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. బాగా చదువుకుని తెలంగాణ ఖ్యాతిని దశదిశలా చాటాలన్నారు. సర్పంచ్‌లను చూసి ఎన్నుకోవాలని, పనిచేసే వారికే అవకాశం ఇవ్వాలన్నారు. రాష్ట్ర మంత్రులు వివేక్ వెంకటస్వామి, జూపల్లి కృష్ణారావు, తదితరులు సభలో పాల్గొన్నారు.

1st Auction Date : 29.12.2025,01:30PM. Auction Centre : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, సర్వే నెం.752, #21 NH 9 మెయిన్ రోడ్ (నక్రేకల్ తాలూకా) | 2nd Auction Date : 09.01.2026,12:00PM. Auction Centre : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, వి.టి.నగర్, సాగర్ హైవే ఇంటి పేరు - 133, మొదటి అంతస్తు 508245 (నల్గొండ జిల్లా) నకిరేకల్(3236)- MAL- 16015, 16098, 16163, 16164, 16264, 16298, 16318, 16387, 16388, 16484, 16538, 16610, 16636, 16669, SRS- 186, 139, 298, 288, 294, 184, 185, MHL- 391, 396, 517, 646, 680,

1st Auction Date : 20.12.2025,12:00PM. Auction Centre : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, సై.నెం:283/1,286/1 బహార్‌పేట్ (పార్గి తాలూక్) | 2nd Auction Date : 08.01.2026,12:00PM. Auction Centre : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, వికారాబాద్ బ్రాంచ్, H.No:4-3-303 మొదటి అంతస్తు అలంపల్లి రోడ్ వికారాబాద్, వికారాబాద్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-501101 (వికారాబాద్ జిల్లా) పరిగి(3924)- MAL- 24265, 24489, 24722, 24841, 24855, MSL- 29518, SRS- 36, MHL- 1029, 764, 635, 645, 711, ZIP- 93,

1st Auction Date : 24.12.2025,02:00PM. Auction Centre : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, ప్లాట్ నెం.3&4 సర్వే నెం.759 రాళ్లగూడ రోడ్ (శంషాబాద్ తాలూక్) | 2nd Auction Date : 08.01.2026,01:00PM. Auction Centre : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 7-4-25/1, ఓంకార్ నగర్ బైరమలగూడ గ్రామం, రంగా రెడ్డి 500074 (రంగారెడ్డి జిల్లా) శంషాబాద్-మహావీర్ ఎన్‌క్లేవ్(1791)- MAL- 10847, SRS- 111, MHL- 745, 645, 569, 665, 702, శంషాబాద్(0696)- MAL- 17533, 17625, 17645, SRS- 286, 223, 163, MHL- 733, 738, 1012, BVS- 30,

1st Auction Date : 20.12.2025,04:00PM. Auction Centre : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, H.No.9-57, మొదటి అంతస్తు, రాజ్య లక్ష్మి షాపింగ్ కాంప్లెక్స్, చేవెళ్ల రోడ్, శంకర్ పల్లి-501203, (శంకర్‌పల్లి తాలూక్) | 2nd Auction Date : 08.01.2026,01:00PM. Auction Centre : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 7-4-25/1, ఓంకార్ నగర్ బైరమలగూడ గ్రామం, రంగా రెడ్డి 500074 (రంగారెడ్డి జిల్లా) శంకర్‌పల్లి(3898)- MAL- 12101, 12175, 12245, 12290, 12493, 12502, SRS- 180, 90, MHL- 518, 681, MDL- 527,

1st Auction Date : 19.12.2025,04:00PM. Auction Centre : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 3-1-11&12, మొదటి అంతస్తు, వినాయక్ చౌక్, స్టేషన్ రోడ్, తాండూర్ (తాండూర్ తాలూక్) | 2nd Auction Date : 08.01.2026,12:00PM. Auction Centre : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, వికారాబాద్ బ్రాంచ్, H.No:4-3-303 మొదటి అంతస్తు అలంపల్లి రోడ్ వికారాబాద్, వికారాబాద్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-501101 (వికారాబాద్ జిల్లా) తాండూర్(3499)- MAL- 20485, 20551, 20763, 20786, 20792, 21017, 21095, MSL- 29054, 29106, 29107, 29128, SRS- 83, 78, ZIP- 125, తాండూరు - శివాజీ చౌక్(4773)- MAL- 3499, 3594, 3608, 3701, ZIP- 114, MBL- 532, MML- 562,

1st Auction Date : 22.12.2025,10:00AM. Auction Centre : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్,# 4-105/12 సాగర్ హైవే Sbi బ్యాంక్, తుర్కయంజల్ (అబ్దుల్లాపూర్మేట్ తాలూక్) | 2nd Auction Date : 08.01.2026,01:00PM. Auction Centre : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 7-4-25/1, ఓంకార్ నగర్ బైరమలగూడ గ్రామం, రంగా రెడ్డి 500074 (రంగారెడ్డి జిల్లా) తుర్కయంజాల్(3992)- MAL- 9593, 9716, SRS- 112, MHL- 576, 703, 669, 776, MDL- 630, MDD- 75,

1st Auction Date : 01.01.2026,04:00PM. Auction Centre : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం. 1- 62, సుంకిశాల రోడ్ (వలిగొండ తాలూక్) | 2nd Auction Date : 09.01.2026,10:00AM. Auction Centre : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 1-8-301/1, బస్టాండ్ దగ్గర, భోంగీర్ 508 116, వరంగల్, తెలంగాణ, 508116 (యాదాద్రి భువనగిరి జిల్లా) వలిగొండ(4557)- MAL- 6028, 6029, 6141, 6258, 6405, SRS- 58, 79, MHL- 387, 429, 495,

1st Auction Date : 19.12.2025,02:00PM. Auction Centre : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 4-1-303, మొదటి అంతస్తు అలంపల్లి రోడ్, వికారాబాద్ (వికారాబాద్ తాలూక్) | 2nd Auction Date : 08.01.2026,12:00PM. Auction Centre : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, వికారాబాద్ బ్రాంచ్, H.No:4-3-303 మొదటి అంతస్తు అలంపల్లి రోడ్ వికారాబాద్, వికారాబాద్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-501101 (వికారాబాద్ జిల్లా) వికారాబాద్(3497)- MAL- 11479, 11683, 11716, MSL- 13732, SRS- 114, 55, 118, 78, 62, ZIP- 52, 44, MDD- 79,

గమనిక:- వేలం వేసే తేదీ (10.12.2025) కి ముందు కస్టమర్ గోల్డ్ ఆభరణాలను విడుదల చేయవచ్చు.
గమనిక:- గుర్తింపు కార్డ్/పాన్ (PAN) కార్డ్ నం./జీఎస్‌టి సర్టిఫికెట్ ను సమర్పించ వలసిందిగా బిడ్డర్స్ కు అభ్యర్థన చేయబడింది.
(రిజిస్టర్డ్ డీలర్స్ అయిన సందర్భం లో) విజయవంతులైన బిడ్డర్స్ పూర్తి వేలం మొత్తాన్ని RTGS ద్వారా బదిలీ చేయాలి

Place : హైదరాబాద్
Date : 05-12-25

For Muthoot Finance,
M/s. SSR & Co., Law Associates, 1-19-72/1/2, Rukminipuri Colony, Behind Spencers, ECIL Post, Hyderabad - 62

## సబ్ కలెక్టరేట్‌లో మాజీ సీఎం రోశయ్య వర్ధంతి



**మిర్యాలగూడ డిసెంబర్ 4(నినాదం):** ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కె.రోశయ్య వర్ధంతినీ స్థానిక సబ్ కలెక్టరేట్ లో గురువారం నిర్వహించారు. ఆయన విచిత్రపటానికి సబ్ కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్ శర్మ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ రాములమ్మ, ఆర్ఐ జె.రామకృష్ణయ్య, జూనియర్ అసిస్టెంట్ ఎండి.జమాల్, బిందు తదితరులు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా / Union Bank of India
నల్గొండ బ్రాంచ్ (SOL ID: 03891), మహబూబ్‌నగర్ రీజియన్, మొబైల్: 8019985973.
ఇ-మెయిల్ ఐడి: ubin0803898@unionbankofindia.Bank

**వేలము ప్రకటన**

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (బ్యాంక్) చే రుణ సహాయం కల్పించబడిన దిగువ వాహనం (లు) సంబంధిత ఎగవేతదారుగా ఉన్న **శ్రీమతి దోరేపల్లి శోభ అలియాస్ కిన్నెర శోభ భర్త ఏడుకొండలు రెడ్డి** నుంచి స్వాధీనము చేసుకోబడినది అవి అమ్మకానికి లభిస్తాయి. వాహనాలను కొనుగోలు చేసుకోవాలనుకొనే ఆసక్తి గల వ్యక్తులు భౌతిక తనిఖీ కోసం మరియు వాహనాల వివరాల కోసం దిగువ సంతకముదారును సంప్రదించవచ్చును. **ఆసక్తి గల కొనుగోలుదారులు తమ ఆఫరు లెటరుతో పాటు వాహనానికి బయానాగా రూ. 13,000/- (రూపాయలు పదమూడు వేలు మాత్రమే) యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పేరున నల్గొండ వద్ద చెల్లుబాటు అయేటట్లు తీసిన, తిరిగి ఇవ్వబడే/సర్దుబాటు చేయగలిగే బ్యాంకర్స్ చెక్కును లేదా పే ఆర్డర్ జతపరచి తమ ఆఫర్లు దాఖలు చేయాలి. బయానాకు వడ్డీ చెల్లించబడదు.**
ఆసక్తి గల కొనుగోలుదారులు తమ ఆఫర్లు **సీల్డు ఎన్వలప్‌లలో** ఉంచి ఎన్వలప్‌పైన "వాహనము నెం. **TS05-UC-5487, Tata Zest XM Q JET-2017** కొనుగోలు కోసం కొటేషన్ అని వ్రాసి దాఖలు చేయాలి. **అది 18.12.2025న సా. 04.00 గం॥లలోగా దిగువ సంతకముదారకు చేరాలి. సీల్డు కొటేషన్లు 20.12.2025న సా. 05.00 గం॥లకు తెరవబడతాయి.** తమ ఆఫర్లు దాఖలు చేసిన కాగోరు కొనుగోలుదారులు ఆసమయములో హాజరు కావచ్చును.
గెలుపొందిన పాటదారులు **కొటేషన్ తెరచిన తేదీ నుంచి 10 (పది) పని రోజులలో లేదా బ్యాంకు పొడిగించిన అట్టి ఏ సమయములోపలనైన కోట్ చేసిన పూర్తి ధరను చెల్లించాలి.** లేనిచో బయానా స్వాధీనము చేసుకోబడి వాహనము(లు) వెంటనే విక్రయించబడతాయి. **వాహనాలు "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే"** పద్ధతి మీద విక్రయించబడతాయి. అవి బ్యాంకు నిర్ణయించిన రిజర్వు ధరకన్న తక్కువకు విక్రయించబడవు. ఏకారణము చూపకుండా అన్ని లేదా ఏ ఆఫరు అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు దిగువ సంతకముదారుకు హక్కు కలదు.

| క్ర.సం. | వాహన వివరణ | రిజిస్ట్రేషన్ నెం. | రిజర్వు ధర |
|---|---|---|---|
| 1. | Model: Tata Zest XM Q JET-2017<br>Maker Name:TATA Motors<br>Manufacture Year:2017 | TS05-UC-5487 | రూ. 1,30,000/- |

తేది: 04.12.2025
ప్రదేశము: నల్గొండ

ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
నల్గొండ -2 బ్రాంచ్ (SOL ID: 03891)
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

# పంచాయితీ ఎన్నికల్లో.. కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యం

### ఖమ్మం ఎంపీ రఘురామిరెడ్డిని కలిసిన టిపిసిసి సభ్యులు శౌరీ



**కొత్తగూడెం, డిసెంబరు4(నినాదం):** పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలిపే లక్ష్యంగా పనిచేద్దామని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామరెడ్డి గురువారం కోరారు. విద్యానగర్ కాలనీలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఎంపీ రఘురామిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన టిపిసిసి సభ్యులు,సంవిధాన్ బచావో కో - ఆర్డినేటర్ జే.బీ శౌరీ తో పంచాయతీ ఎన్నికల ప్రక్రియపై చర్చించారు. కొత్తగూడెం నియోజకవర్గంలో రెండో విడత, మూడో విడత నామినేషన్ల ప్రక్రియ ముగిసిన అనంతరం బరిలో నిలిచిన అభ్యర్థులతో ఎన్నికల ప్రచారం చేపట్టి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు, ఓటర్లకు తెలియజేయాలని సూచించారు. పంచాయతీల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని, అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా సైనికుల్లా పనిచేయాలని కార్యకర్తలకు సూచిస్తూ ప్రోత్సహించాలని ఎంపీ పేర్కొన్నారు. అనంతరం ఎంపీకి ఘనంగా శాలువాతో సన్మానించి సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఓ.బి.సి జిల్లా చైర్మన్ అల్లాడి నరసింహారావు, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు జమ్మల రాజశేఖర్, ఎన్.ఎస్.యూ.ఐ జిల్లా అధ్యక్షులు సురేష్ నాయక్,కొత్తగూడెం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి గౌస్ మోహినుద్దీన్,మైనార్టీ టౌన్ ఉపాధ్యక్షులు ఎండి ఉస్మాన్, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల పేరుతో థాయ్‌లాండ్‌లో చిక్కుకున్న భారతీయులను స్వదేశానికి రప్పించాలి

### పార్లమెంట్‌లో లేవనెత్తిన నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ధర్మపురి



**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 4 (నినాదం) :** తెలుగు రాష్ట్రాల నుండి యువతను థాయ్‌లాండ్‌లో ఉద్యోగాలు కల్పిస్తామని నమ్మబలికి, ఏజెంట్లు లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారు. అక్కడికి చేరిన వెంటనే వారి పాస్‌పోర్టులను స్వాధీనం చేసుకుని, మయన్మార్‌లోని మయావడ్డి వంటి తిరుగుబాటు ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న సైబర్ నేర శిబిరాలకు విక్రయిస్తున్నారు. బాధితులకు తీవ్రమైన హింస, ఆహారం ఇవ్వకపోవడం, చీకటి గదుల్లో నిర్బంధం వంటి దారుణాలు ఎదురవుతున్నాయి. ఈ పరిస్థితిని అత్యవసరంగా పరిగణించి, థాయ్ లాండ్ లో చిక్కుకున్న భారతీయులను రక్షించి, తిరిగి స్వదేశానికి రప్పించే చర్యలు తీసుకోవాలని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ అన్నారు. పార్లమెంట్ శీతకాల సమావేశాలలో నిబంధన 377 కింద అత్యవసరంగా నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ధర్మపురి థాయ్ లాండ్ లో ఉద్యోగాల పేరిట మోసపోయిన యువత పక్షాన లేవనెత్తారు. యువతను నకిలీ ఉద్యోగాల పేరుతో విదేశాలకు తరలించి, సైబర్ నేర గ్యాంగ్‌లకు బందీలుగా మార్చుతున్న అత్యంత తీవ్రమైన సమస్యపై లోక్ సభలో కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేరాలకు స్థానిక మిలీషియా, సైన్యంలో కొందరు లంచాలు తీసుకుని సహకరిస్తున్నందున రక్షణ చర్యలు మరింత కష్టతరం అవుతున్నాయని ఎంపీ అర్వింద్ ధర్మపురి ఆందోళన వ్యక్తం చేశారు. నిజామాబాద్ నియోజకవర్గానికి చెందిన పలువురు యువకులు కూడా ఈ ముఠాకు బలి అయ్యే ప్రస్తుతం అక్కడ చిక్కుకుపోయి ఉన్నారని చెప్పారు. వారి కుటుంబ సభ్యుల ద్వార ఈ విషయం తెలిసిందని పేర్కొన్నారు. ఈ పరిస్థితిని అత్యవసరంగా పరిగణించి, చిక్కుకున్న భారతీయులను రక్షించి, తిరిగి స్వదేశానికి రప్పించే చర్యలు చేపట్టాలని కోరారు. ముఖ్యంగా వెనుకబడ్డ జిల్లాలో విదేశీ ఉద్యోగ మోసాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, ఈ నేరాలకు సహకరిస్తున్న భారతీయ ఏజెంట్లు, రిక్రూటర్ల పై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఎంపీ అర్వింద్ కోరారు.

# మెటర్నల్ డెత్‌పై రివ్యూ సమావేశం






### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవిరాథోడ్

**మహబూబాబాద్, డిసెంబర్.04(నినాదం):** గురువారం జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జరిగిన మెటర్నల్ డెత్ రివ్యూ సమావేశంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్, వైద్యాధికారులు, సూపర్వైజర్ స్టాఫ్ మరియు ఆశా కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి యుపిఎస్సి తొర్రూరు, కురివి, ఇనుగుర్తి, తొర్రూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బందితో సమీక్ష నిర్వహించారు., గర్భిణీ స్త్రీల ఆరోగ్య సంరక్షణలో ప్రతి దశలోనూ అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రతి గర్భిణీ స్త్రీ తప్పనిసరిగా నాలుగు ఆంటీనేటల్ చెకప్‌లు చేయించుకోవాలని అన్నారు. హై బీపీ, అనీమియా, అధికరక్తస్రావం వంటి ప్రమాద సూచనలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో గర్భిణీ స్త్రీలు రవాణా కోసం 108 అంబులెన్స్ సేవలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఎక్కడైనా మెటర్నల్ డెత్ సంభవించిన వెంటనే సంబంధిత సమాచారం M D R కమిటీకి తప్పనిసరిగా అందించాలని ఆదేశించారు. హై రిస్క్ గర్భిణీలను ముందుగానే గుర్తించి, ప్రమాద పరిస్థితులు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.జిల్లాలో మరిన్ని మెటర్నల్ డెత్ ఘటనలు జరగకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిజిహెచ్ గైనకాలజిస్ట్ డాక్టర్ శ్రీవిద్య,ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సారంగం, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్స్ ప్రత్యూష, మౌనిక,సురేష్, సద్విజ,కె.వి రాజు తదితరులు పాల్గొన్నారు.

HDFC BANK
**హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్**
బ్రాంచ్: నెం. 3-6-310, హైదర్‌గూడ రోడ్, బషీర్‌బాగ్, హైదరాబాద్-500029.
టెలీ: 18002100018 / 040-66588491, CIN L65920MH1994PLC080618 వెబ్‌సైట్: www.hdfcbank.com

**స్థిరాస్తుల అమ్మకము కొరకు అమ్మకపు ప్రకటన**

(గౌ॥ NCLT-ముంబయి వారి ఉత్తర్వు తేది: 17 మార్చి, 2023 ప్రకారం ఆమోదించబడి విలీన పథకం క్రింద హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో విలీనమైన పూర్వపు హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్) (హెచ్‌డిఎఫ్‌సి), హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 సందలి రూల్ 8 (6) నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్స్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు జారీ చేస్తున్నారు.
ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమేమనగా కాలము(ఎ)లో తెలిపినట్లు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు కాలము (సి)లో తెలిపిన స్థిరాస్తి (లు)లను తనఖా/కుదవ పెట్టగా వాటిని హెచ్‌డిఎఫ్‌సి సెక్యూర్డ్ క్రెడిటార్‌గా అధీకృత అధికారి ద్వారా కాలము(డి)లో తెలిపినట్లు స్థిరాస్తులను **నిర్మాణాత్మకముగా/భౌతికముగా స్వాధీనము** చేసుకొనబడిన ఆస్తి(ఆస్తులు) దిగువ తెలియజేయబడిన వివరముల ప్రకారం **"ఏది ఎక్కడ ఉన్నదో అది అలా", "ఏది ఎలా ఉందో అది అలా", మరియు "అక్కడ ఏది ఉంటే అది అలా"** ప్రాతిపదికన సెక్యూర్డ్ క్రెడిటార్‌చే అమ్మబడును.
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 సందలి రూల్ 8(6) క్రింద కాలం (ఎ) సందు సూచించబడిన ప్రకారం రుణగ్రహీత(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(లు) చట్టబద్ధవారసులు మరియు చట్టబద్ధ ప్రతినిధులు (తెలిసి లేక తెలియని) సంబంధిత రుణగ్రహీత(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(లు)(మరణించినచో)/, అమలుదారు(లు), అడ్మినిస్ట్రేటర్(లు), వారసుదు(లు) మరియు అసైని(లు)లకు ఈ నోటీసు జారీచేయడమైనది.
అమ్మకము యొక్క వివరణాత్మక నియమనిబంధనల కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క వెబ్‌సైట్ అనగా **www.hdfcbank.com**కు అనుసంధానము చేస్తూ రెఫర్ చేయడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/ చట్టబద్ధవారసులు మరియు చట్టబద్ధ ప్రతినిధులు (తెలిసి లేక తెలియని) పేరు/లు | రాబట్టుకొనుట కొరకు బకాయి మొత్తము (సెక్యూర్డ్ రుణము) (రూ)* | స్థిరాస్తి/ సెక్యూర్డ్ ఆస్తి వివరణ (1 చ.మీ. 10.76 చ.అ.లకు సమానము) | స్వాధీనత రకం | రిజర్వు ధర (రూ) | బయానా (రూ) | వేలం తేది మరియు సమయం | తనిఖీ తేది మరియు సమయం |
|---|---|---|---|---|---|---|---|---|
| | (A) | (B) | (C) | (D) | (E) | (F) | (G) | (H) |
| 1 | శ్రీ మణికొండ కిషోర్ కుమార్ ప్రతినిధిగా పిఓఎ హోల్డర్ శ్రీమతి రావిల్ల నారాయణమ్మ | 31-మే-2023* నాటికి రూ. 1,59,40,412/- (రూపాయలు ఒక కోటి యాభై తొమ్మిది లక్షల నలభై వేల నాలుగు వందల పన్నెండు మాత్రమే) | సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం సరూర్‌నగర్, రంగారెడ్డి వద్ద రిజిస్ట్రేషన్, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎల్‌బి నగర్ సర్కిల్ పరిధిలోని రంగారెడ్డి జిల్లా, సరూర్‌నగర్ గ్రామం మరియు రెవెన్యూ మండలం, శ్రీ వెంకటేశ్వర కాలనీ, రోడ్ నెం.10 వద్దవున్న సర్వే నెం.లు 9/2 & 9/3 లలోని ఆర్‌ఎస్‌ఎస్ రూఫ్‌తో 187.38 చ.మీ.లకు సమానమైన లేదా 2017 చ.అ.ల మొత్తం ప్లింత్ ఏరియాతో గ్రౌండ్ ఫ్లోర్‌లో 1008 చ.అ.లు, మరియు మొదటి అంతస్తులో 1009 చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగిన 230 చ.మీ.లకు సమానమైన లేదా 276 చ.గ.ల విస్తీర్ణం గల ప్లాట్ నెం. 72లో ఇం.నెం. 11-5-410/2 (పిటిఐ నెం. 1031114345) యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.24, దక్షిణం: రోడ్డు, తూర్పు: రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 71. **సంప్రదించు వ్యక్తి : శ్రీ శ్రవణ్ దగ్గుల, సంప్రదించు నెం: 9422697640** | భౌతికంగా | Rs.1,55,00,000/- | Rs.15,50,000/- | 08 జనవరి 2026న ఉ. 10.30 గం.ల నుండి ఉ. 11.30 గం.ల వరకు (అమ్మకం పూర్తి అయ్యేంతవరకు 5 ని॥ల అపరిమిత పొడిగింపుతో) | 24 డిసెంబర్ 2025న ఉ. 10.00 గం.ల నుండి సా. 5.00 గం.ల వరకు |
| 2 | శ్రీమతి పి. దివ్య, తల్లి లేట్ సుశీల మాదాను (మరణించినారు) శ్రీ పి. జీవన్ కుమార్, తల్లి లేట్ సుశీల మాదాను (మరణించినారు) శ్రీమతి సుశీల మాదాను (మరణించినారు) యొక్క కుమార్తె/ కుమారుడు/ భర్త మరియు ఇతర తెలిసిన & తెలియని చట్టబద్ధ వారసు(లు), చట్టబద్ధ ప్రతినిధి(లు), శ్రీమతి సుశీల మాదాను (మరణించినారు) యొక్క వారసులు మరియు కేటాయింపులు | 31 అక్టోబర్, 2021* నాటికి రూ. 14,80,811/- (రూపాయలు పద్నాలుగు లక్షల ఎనభై వేల ఎనిమిది వందల పదకొండు మాత్రమే) | రిజిస్ట్రేషన్ ఉప జిల్లా వనస్థలిపురం, కమ్మగూడ గ్రామ పంచాయితీ క్రింద రంగారెడ్డి జిల్లా, హయత్ నగర్ రెవిన్యూ మండలం, తుర్కయాంజాల్ గ్రామ శివారు, కమ్మగూడ వద్ద సర్వే నెం. 257/అలో 122 చ.గ.లు లేదా 102 చ.మీ.ల విస్తీర్ణం గల ప్లాట్ నెం. 34 (దక్షిణ భాగము)లో ఆర్‌సిసి రూఫ్‌తో 858 చ.అ.లు లేదా 79.71 చ.మీ.ల ప్లింత్ ఏరియాతో నిర్మించిన గృహం యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం.34 (వాయువ్య భాగము) & ప్లాట్ నెం. 34 (ఈశాన్య భాగము) **దక్షిణం:** ప్లాట్ నెం.33, **తూర్పు:** ప్లాట్ నెం.39, **పడమర:** 25' వెడల్పు రోడ్డు. **సంప్రదించు వ్యక్తి : శ్రీ శ్రవణ్ దగ్గుల, సంప్రదించు నెం: 9422697640** | భౌతికంగా | Rs.59,80,000/- | Rs.5,98,000/- | 08 జనవరి 2026న ఉ. 11.30 గం.ల నుండి మ. 12.30 గం.ల వరకు (అమ్మకం పూర్తి అయ్యేంతవరకు 5 ని॥ల అపరిమిత పొడిగింపుతో) | 24 డిసెంబర్ 2025న ఉ. 10.00 గం.ల నుండి సా. 5.00 గం.ల వరకు |
| 3 | శ్రీ మహేంద్రద బాల సుబ్రమణ్యం (రుణగ్రహీత) శ్రీమతి కె. సుధారాణి (సహా-రుణగ్రహీత) | 30 జూన్, 2023* నాటికి రూ. 25,48,146/- (రూపాయలు ఇరవై ఐదు లక్షల నలభై ఎనిమిది వేల నూటా నలభై ఆరు మాత్రమే) | బ్లాక్ నం.4 వార్డు నం. 1 క్రింద కవర్ చేయబడిన తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, కాప్రామండలం, లేక్‌వ్యూ రెసిడెన్సీ వద్ద సర్వే 624 & 627/పి, నం. లు 76 & 77 ప్లాట్ పై నిర్మితమైన 26 చ.గలు లేదా 21.73 చ.మీ.లకు సమానమైన అవిభాజ్యావాటా భూమి విస్తీర్ణంతో కలిపి (757 చ.గ.ల విస్తీర్ణంలోని), కామన్ ఏరియా లోతో కలిపి 90.58 చ.మీ.లకు సమైనమైన 975 చ.అ.ల బిల్టప్ ఏరియాతో సాయి గణేష్ లేక్‌వ్యూ టవర్స్ లోని 2వ అంతస్తులో పిటిఐఎన్ నం. 1010116501, మున్సిపల్ డి.నం. 1-4-172/76 &777/203 నం. 203 గల ఫ్లాట్ యావత్తు. **ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం:** 7-0' వెడల్పు రోడ్డు. **దక్షిణం:** ఖాళీ ప్రదేశం, **తూర్పు:** ఖాళీ ప్రదేశం, **పడమర:** ఖాళీ ప్రదేశం, **భవనం సరిహద్దులు: ఉత్తరం:** పోరుగు వారి భూమి. **దక్షిణం:** 40' వెడల్పు రోడ్డు. **తూర్పు:** ప్లాట్ నం. 75, **పడమర:** పొరుగు వారి భూమి. **సంప్రదించవలసిన వ్యక్తి: శ్రీ కామంత్ గంగాధర్, సంప్రదించు నం. 9426794871.** | భౌతికంగా | Rs.29,10,000/- | Rs 2,91,000/- | 08 జనవరి 2026న మ. 12.30 గం.ల నుండి మ. 01.30 గం.ల వరకు (అమ్మకం పూర్తి అయ్యేంతవరకు 5 ని॥ల అపరిమిత పొడిగింపుతో) | 24 డిసెంబర్ 2025న ఉ. 10.00 గం.ల నుండి సా. 5.00 గం.ల వరకు |
| 4 | శ్రీమతి ఖుష్బు హేతల్ జోషి భర్త లేట్ శ్రీ జోషి హేతల్ (మరణించినందున) మరియు శ్రీ జోషి హేతల్ హెచ్ (రుణగ్రహీత) (మరణించినందున) మరియు ఇతర తెలిసిన మరియు తెలియని చట్టబద్ధ వారసులు, చట్టబద్ధ ప్రతినిధులు, సక్సెసర్లు మరియు అసైనీలు | 31 ఆగస్టు, 2023* నాటికి రూ. 50,47,215/- (రూపాయలు యాభై లక్షల నలభై ఏడు వేల రెండు వందల పదిహేను మాత్రమే మాత్రమే) | తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా (ప్రస్తుతం జిహెచ్ఎంసి క్రింద, రాజేంద్రనగర్ సర్కిల్, రంగారెడ్డి జిల్లా) రాజేంద్రనగర్ తాలూకా, కాటేదాన్ గ్రామం వద్ద సర్వే నెం. 129 మరియు 131లోని సుమారుగా 34.939 చ.గ.ల విస్తీర్ణము గల భూమి అవిభాజ్యవాటాతో పాటు కెన్‌వర్త్ బై ప్రొవిడెంట్‌గా పిలువబడే ప్రాజెక్ట్‌లోని 1 కార్ పార్కింగ్ ప్రదేశముతో పాటు 977 చ.అ.లు లేదా 90.76 చ.మీ.ల సూపర్ బిల్టప్ ఏరియాకు సంబంధించి, 646.49 చ.అ.లు లేదా 60.06 చ.మీ.ల కార్పెట్ ఏరియా గల టి08 బ్లాక్/వింగ్ లోని 10వ అంతస్తుపై నెం. పికెడబ్ల్యూ-టి08 - 1014 గల 2 గదుల అపార్ట్‌మెంట్. **సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ ప్రదేశము మరియు తరువాత అపార్ట్‌మెంట్ నెం. పికెడబ్ల్యూ-టి08-1013, **దక్షిణం:** ఖాళీ ప్రదేశము మరియు తరువాత అపార్ట్‌మెంట్ నెం. పికెడబ్ల్యూ-టి08-1015,**తూర్పు:** ఖాళీ ప్రదేశం, **పడమర:** కారిడార్. **సంప్రదించవలసిన వ్యక్తి: శ్రీ మహేందర్ మజ్జరి, సంప్రదించు నం. 9426794860** | భౌతికంగా | Rs.53,40,000/- | Rs.5,34,000/- | 08 జనవరి 2026న మ. 01.30 గం.ల నుండి మ. 02.30 గం.ల వరకు (అమ్మకం పూర్తి అయ్యేంతవరకు 5 ని॥ల అపరిమిత పొడిగింపుతో) | 24 డిసెంబర్ 2025న ఉ. 10.00 గం.ల నుండి సా. 5.00 గం.ల వరకు |
| 5 | శ్రీ మల్లేష్ మోదుగు (రుణగ్రహీత) శ్రీమతి మోదుగు వీణ (సహ-రుణగ్రహీత) | 31-డిసెంబర్-2021* నాటికి రూ.18,84,509/- (రూపాయలు పద్దెనిమిది లక్షల ఎనభై నాలుగు వేల ఐదు వందల తొమ్మిది మాత్రమే) | ఖమ్మం సిటీ & జిల్లా, మామిళ్లగూడెం వద్దయున్న బుర్హాన్‌పురం రెవెన్యూలోని నూతన సర్వే నెం.122, సర్వే నెం.52లో 725.73 చ.గ.లు లేదా 606.80 చ.మీ.ల విస్తీర్ణం గల డిస్మాంటిల్డ్ ఇం.నెం. 10-4-161 & 10-4-162లో 47.41 చ.గ.లకు సమానమైన లేదా 39.64 చ.మీ.ల విస్తీర్ణం గల భూమి అవిభాజ్య వాటాతో పాటు "రాజ్‌శ్రీస్ యు.వి.ఎల్.రెసిడెన్సీ" 80-00 చ.అ.లు లేదా 7.43 చ.మీ.ల కార్ పార్కింగ్ ఏరియా & కామన్ ఏరియాలతో కలుపుకొని 1090 చ.అ.లు లేదా 101.26 చ.మీ.ల ప్లింత్ ఏరియాతో 4వ అంతస్తు, ఫ్లాట్ నెం.502 గల రూఫ్ మరియు ఆర్‌సిసి పిల్లర్లతో నివాస ఫ్లాట్ యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** లిఫ్ట్ & ఖాళీ ప్రదేశం, **పడమర:** ఖాళీ ప్రదేశం & స్టెయిర్స్, **ఉత్తరం:** కారిడార్, **దక్షిణం:** ఖాళీ ప్రదేశం. **సంప్రదించాల్సిన వ్యక్తి: శ్రీ కె. గంగాధర్ రావు, సంప్రదించు నెం.: 9426794871** | భౌతికంగా | Rs.30,80,000/- | Rs.3,08,000/- | 08 జనవరి 2026న మ. 02.30 గం.ల నుండి మ. 03.30 గం.ల వరకు (అమ్మకం పూర్తి అయ్యేంతవరకు 5 ని॥ల అపరిమిత పొడిగింపుతో) | 27 డిసెంబర్ 2025న ఉ. 10.00 గం.ల నుండి సా. 5.00 గం.ల వరకు |
| 6 | శ్రీ గుగులోత్ భద్రు (రుణగ్రహీత) | 28-ఫిబ్రవరి-2023* నాటికి రూ. 52,51,309/- (రూపాయలు యాభై రెండు లక్షల యాభై ఒక్క వేల మూడు వందల తొమ్మిది మాత్రమే) | భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ టౌన్ మరియు మం॥, కొమ్ముగూడెం (గోవర్ధనగిరి కాలనీ) వద్ద గల 266.66 చు॥గు॥లు లేదా 223.00 చు॥మీ॥ల విస్తీర్ణము కలిగియుండి సర్వే నం. 76లో 40.00 చు॥అ॥లు లేదా 3.71 చు॥మీ॥ల ఆర్‌సిసి ఎల్/బి ఏరియా & 1300 చు॥అ॥లు లేదా 120.77 చు॥మీ॥లు (గ్రౌండ్ ఫ్లోర్) విస్తీర్ణము, ఇ.నం. 6-1-3/11 గల ఆర్‌సిసి భవనము యావత్తు. **సరిహద్దులు: తూర్పు:** మున్సిపల్ రోడ్డు, **పడమర:** కానిస్టేబుల్ ఇల్లు, **ఉత్తరం:** కాంపెల్లి కాంతమ్మ ఇల్లు, **దక్షిణం:** గొర్రె పెంచలయ్య ఇల్లు. **సంప్రదించాల్సిన వ్యక్తి: శ్రీ భాస్కర్ కొడూరు, సంప్రదించు నెం.: 9422399018** | భౌతికంగా | Rs.56,00,000/- | Rs.5,60,000/- | 08 జనవరి 2026న మ. 03.30 గం.ల నుండి మ. 04.30 గం.ల వరకు (అమ్మకం పూర్తి అయ్యేంతవరకు 5 ని॥ల అపరిమిత పొడిగింపుతో) | 24 డిసెంబర్ 2025న ఉ. 10.00 గం.ల నుండి సా. 5.00 గం.ల వరకు |
| 7 | శ్రీ పూనెం వెంకట్ నరసమ్మ (రుణగ్రహీత) | 31-జనవరి-2022* నాటికి రూ. 42,92,645/- (రూపాయలు నలభై రెండు లక్షల తొంభై రెండు వేల ఆరు వందల నలభై ఐదు మాత్రమే) | భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ టౌన్ మరియు మండలం శ్రీహరిపురి కాలనీ వద్దగల 198.33 చ.గ.లు లేదా 165.82 చ.మీ.ల విస్తీర్ణంలో నిర్మించబడిన 1214.83 చ.అ.లు లేదా 112.86 చ.మీ.ల విస్తీర్ణం సర్వే నెం. 745, ప్లాట్ నెం. 39లో ఇం.నెం. 22-1-179/64గల ఇల్లు యావత్తు. మరియు **సరిహద్దులు: తూర్పు:** 40.0 అడుగుల వెడల్పు రోడ్డు, **పడమర:** గారపాటి అంకిత చౌదరి యొక్క ప్లాట్ నెం. 37, **ఉత్తరం:** ప్లాట్ నెం. 38, **దక్షిణం:** హసీబ్ రుక్సానా, భర్త: మహ్మద్ గయాసతుల్లా యొక్క ప్లాట్ నెం. 40. **సంప్రదించాల్సిన వ్యక్తి: శ్రీ భాస్కర్ కొడూరు, సంప్రదించు నెం.: 9422399018** | భౌతికంగా | Rs.46,80,000/- | Rs.4,68,000/- | 08 జనవరి 2026న మ. 04.30 గం.ల నుండి మ. 05.30 గం.ల వరకు (అమ్మకం పూర్తి అయ్యేంతవరకు 5 ని॥ల అపరిమిత పొడిగింపుతో) | 24 డిసెంబర్ 2025న ఉ. 10.00 గం.ల నుండి సా. 5.00 గం.ల వరకు |

*బకాయి మొత్తము పూర్తిగా చెల్లింపు తేదీ వరకు మరియు/లేదా రాబట్టుకొను తేదీ వరకు వర్తించు ప్రకారము తదుపరి వడ్డీతో అనుషంగిక ఖర్చులు, వ్యయము, ఛార్జీలు వగైరాలతో అదనము.
1. కనీస బిడ్డుపెంపుదల మొత్తం: రూ. 10,000/-
2. ధరావత్తుతోపాటు బిడ్డు దాఖలు కొరకు ఆఖరి తేది: 07 జనవరి 2026న (సా. 05.00 గం॥లలోగా)
హెచ్‌డిఎఫ్‌సి యొక్క అధీకృత అధికారికి తెలిసిన సమాచారము మేరకు పైన తెలిపిన స్థిరాస్తులు/సెక్యూర్డ్ ఆస్తులకు సంబంధించి ఎటువంటి రుణములు లేవు.

తేది: 05-డిసెంబర్-2025
ప్రదేశం: హైదరాబాద్
రిజిస్టర్డ్ ఆఫీస్: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ పరేల్ (వెస్ట్), ముంబయి-400013.
హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ కొరకు
సం/- అధీకృత అధికారి

# బుజ్జగింపుల పర్వం... తప్పుకుంటేనే భవిష్యత్.!



**కోదాడ(నినాదం):** పంచాయతీ పోరులో బుజ్జగింపుల పర్వం ఊపందుకుంది. అధికార కాంగ్రెస్ పార్టీ నుంచి చాలాచోట్ల ఒక్కరికి మించి ఐదుగురు వరకు అభ్యర్థులు బరిలో ఉండడంతో వారిని బుజ్జగించే ప్రయత్నాలను ముఖ్యనేతలు చేస్తున్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్యులతో పాటు ఎమ్మెల్యేలు సైతం మేజర్ గ్రామ పంచాయతీల్లోనూ హస్తం హవా కొనసాగించాలన్న ఉద్దేశంతో బరిలో నుంచి తప్పుకునేవారికి భవిష్యత్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో అవకాశముంటుందని నచ్చజెప్పుతున్నారు. పల్లెల్లో అభివృద్ధి పనులు సైతం మీకు వచ్చేలా చూస్తామంటూ ఆర్థిక భరోసాను ఇస్తూ పోటీ నుంచి తప్పించేలా చూస్తున్నారు. ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలో కొన్నిచోట్ల మాత్రమే ఒక్కరికి మించి అభ్యర్థులు ఉండడంతో ఆయా పార్టీ ముఖ్యనేతలు ఒక్కరే బరిలో ఉండేలా మంతనాలు చేస్తున్నారు. అయితే కాంగ్రెస్ అభ్యర్థుల కొట్లాట, రెబల్స్ పోటీ తమకు కలిసొస్తుందని బీఆర్ఎస్ భావిస్తుండగా, కాంగ్రెస్, బీఆర్ఎస్ నుంచి ఎక్కువ మంది బరిలో ఉంటే తమకు కలిసివస్తుందని బీజేపీ లెక్కలేస్తోంది. ఇలా పల్లెల్లో పార్టీల ముఖ్యనేతలు అభ్యర్థుల కొట్లాట, రెబల్స్ పోటీ తమకు కలిసొస్తుందని బీఆర్ఎస్ భావిస్తుండగా, కాంగ్రెస్, బీఆర్ఎస్ నుంచి ఎక్కువ మంది బరిలో ఉంటే తమకు కలిసివస్తుందని బీజేపీ లెక్కలేస్తోంది. ఇలా పల్లెల్లో పార్టీల ముఖ్యనేతలు తిరుగుతూ సర్పంచ్ రెబల్స్ అభ్యర్థులను బుజ్జగిస్తుండడంతో రాజకీయ వాతావరణం హీటెక్కుతోంది. శనివారం మధ్యాహ్నం మూడు గంటల వరకు మాత్రమే నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉండడంతో
హామీ ఇచ్చి పోటీలో నిలబడదామనుకున్న నేతలకు భయం పట్టుకుంది.అయితే నవంబర్ 30 నుంచి నామినేషన్లు స్వీకరిస్తున్న రెండో విడత ఎన్నికలకు సంబంధించి కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా 6 మండలాలలో నామినేషన్ల పర్వం మంగళవారంతో ముగిసింది.

**ఎక్కువమంది విముఖత...!**

పంచాయతీ ఎన్నికలు కాబట్టి పదుల సంఖ్య ఓట్లే గెలుపు, ఓటములను నిర్దేశిస్తాయి. ఎక్కువ మంది నామినేషన్లు వేయడంతో అభ్యర్థుల గెలుపుపై ప్రభావం పడుతుందన్న ఆందోళన నెలకొంది. ప్రధానంగా అధికార పార్టీ కాంగ్రెస్కు చెందిన వారే ఎక్కువగా నామినేషన్లు వేయడంతో వారిని విరమింప చేయడానికి లీడర్లు రంగంలోకి దిగారు. డైరెక్ట్ ఫోన్లు చేసి సన్నిహితుల ద్వారా బుజ్జగించే ప్రయత్నాలు చేస్తున్నారు. డిసెంబర్ 6 నామినేషన్ల ఉపసంహరణ గడువు కావడంతో ఆలోగా ఒప్పించాలని ప్రయత్నాలు తీవ్రం చేస్తున్నారు. అయితే నామినేషన్లు ఉపసంహరించుకోవడానికి ఎక్కువ మంది విముఖత వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది.

**క్యాంపు కార్యాలయం వద్ద నేతలతో సమావేశం**

6 మండలాల నేతలతో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి విడివిడిగా సమావేశం ఏర్పాటు చేసి మండలాల వారీగా వివరాలను అడిగి తెలుసుకుంటున్నారు. పార్టీ మద్దతు తరపున నామినేషన్ వేసిన వివరాలతో పాటు రెబల్స్ వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు. మండలాలలో రెబల్స్ లేకుండా చేయాలని పార్టీ ఫైనల్ చేసి బలపరిచిన అభ్యర్థులతో మాత్రమే పోటీలో ఉండాలని ఆయా మండలాల నాయకులకు సూచించారు. శనివారం మధ్యాహ్నం ఉపసంహరణ లోపు రెబెల్స్ తమ నామినేషన్ విత్డ్రా చేసుకుంటారా లేకుంటే పోటీలో నిలిచి ఉంటారా అనేది వేచి చూడాలి..

# మన తండాలను మనం బాగు చేసుకోవాల్సిందే..

### స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి బరిలో బానోత్ విజయ ప్రసాద్



**డోర్నకల్ /మరిపెడ డిసెంబర్ 04(నినాదం):** మన తండాలను మనం బాగు చేసుకోవాల్సిందేనని మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం దంట్లకుంట తండా గ్రామపంచాయతీ సర్పంచ్ బరిలో స్వతంత్ర అభ్యర్థిగా బానోత్ విజయ ప్రసాద్ నామినేషన్ దాఖలు చేశారు.తండా అభివృద్ధి కోసం మీ ముందుకు వస్తున్న సర్పంచిగా ఓటు వేసి అభివృద్ధికి నాంది పలకాలని స్వతంత్ర అభ్యర్థి విజయ ప్రసాద్ తండా ఓటర్లను కోరారు.ఎవరో వస్తారని,తండాలను అభివృద్ధి చేస్తారని చూస్తూ ఉంటే,సంవత్సరాలు దాటుతున్న తండాలు అభివృద్ధికి నోచుకోలేదన్నారు.ఇప్పటికైనా మన తండాలను మనమే బాగు చేసుకోవాల్సిన సమయం వచ్చింది. తండా అభివృద్ధి కోసం గెలిపిస్తారని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

# రవాణా శాఖలో నిబంధనల అమలు తప్పనిసరి

## నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్ ప్రతినిధి డిసెంబర్ 4 (నినాదం) :** నాగర్‌కర్నూల్ మండల పరిధిలోని గగ్గలపల్లి గ్రామంలోని జిల్లా రవాణా అధికారి (%ఋూ%) కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలో కార్యాలయంలో అధికారులు, ఉద్యోగుల హాజరు, వారి పనితీరు, కార్యాలయ నిర్వహణ విధానాలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. ఆన్‌లైన్‌లో అందిస్తున్న సేవలపై సమగ్రంగా ఆరా తీశారు. ముఖ్యంగా స్లాట్ బుకింగ్ వ్యవస్థ, వాహనాల రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్సుల జారీ మరియు పునరుద్ధరణ, వాహనాల ఓనర్‌షిప్ బదిలీ, రోడ్డు టాక్స్ చెల్లింపు, కమర్షియల్ వాహనాల అనుమతుల మంజూరు వంటి అంశాలపై అధికారులు వివరాలను సమర్పించారు. ఆన్‌లైన్ ఫీజుల చెల్లింపు ప్రక్రియ, ఫిట్నెస్ వాహనాల తనిఖీలు ఎలా నిర్వహిస్తున్నారో కలెక్టర్ ఆరా తీశారు. జిల్లా రవాణా కార్యాలయ పరిధిలో కొత్త వాహనాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, పన్నుల చెల్లింపులు, వాహనాల బదిలీలు, డ్రైవింగ్ లైసెన్సుల జారీ, పునరుద్ధరణ, కమర్షియల్ వాహనాల అనుమతులు వంటి కార్యకలాపాలు నిరంతరంగా కొనసాగుతున్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. వాహనాల ఫిట్నెస్ తనిఖీలు, అవసరమైన పత్రాల పరిశీలన, రోజువారీ వాహన అనుమతుల మంజూరు వంటి పనులు కూడా నియమాల ప్రకారం



నిర్వహిస్తున్నామని డిటిఓ చిన్న బాలు నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రవాణా శాఖలో సేవల నిబంధనలు అమలు తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. డ్రైవింగ్ లైసెన్సుల జారీ, వాహనాల ఫిట్నెస్ మంజూరు, రోడ్డు సురక్షా ప్రమాణాల ప్రకారం వాహనాల తనిఖీలు వంటి రవాణా శాఖకు సంబంధించిన అన్ని సేవలను పూర్తిగా నిబంధనలు, మార్గదర్శకాలు, చట్టపరమైన విధి విధానాలకు కట్టుబడి, పారదర్శకంగా, ఎటువంటి



ఆలస్యం లేకుండా ప్రజలకు అందించాలని అధికారులకు సూచించారు. ఈ సేవలు సమయపాలనతో, బాధ్యతతో, వ్యవస్థబద్ధంగా అమలు కావాలని, ప్రజలకు అసౌకర్యం కలగకుండా ప్రతి దశలో జాగ్రత్తలు తీసుకోవాలని కూడా డిటిఓ కి స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ వెంట నాగర్ కర్నూల్ జిల్లా రవాణా అధికారి చిన్న బాలు నాయక్, ఆర్టీవో ఇన్స్పెక్టర్లు మహేష్ ,అనూప్ రెడ్డి, రాజశేఖర్, మనోజ్ కుమార్, తదితరులు ఉన్నారు.

# ఎన్నికలు సజావుగా ఎలాంటి అవాంతరాలు లేకుండా జరగాలి

## ప్రతిఒక్కరు సమన్వయంతో పనిచేయాలి: అడిషనల్ డీసీపీ ప్రసాద్‌రావు

**ఖమ్మం,(నినాదం):** గ్రామ పంచాయతీ ఎన్నికల పురస్కరించుకొని ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజీవుగా జరిగే విధంగా ప్రతి ఒక్కరు సహకరించాలని ఎడిషనల్ డిసిపి ప్రసాద్ రావు అన్నారు. గురువారంఖమ్మం డివిజన్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రఘునాథపాలెం మండలంలో ఎన్నికలకు నామినేషన్ వేసిన సర్పంచులు, వార్డ్ సభ్యుల అభ్యర్థులతో గణేష్ గార్డెన్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ.. ఎన్నికలను నిష్పాక్షికంగా నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. ఆరోపణలకు ఆస్కారం ఇవ్వకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా



సహకరించాలని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు అత్యంత కీలకమని, స్థానిక ఎన్నికలను అందరూ ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవడం జరుగుతుందని, కాబట్టి ప్రతీ ఒక్కరూ వారి ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు, భయ భ్రాంతులకు లోనుకాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు సద్వినియోగం చేసుకునే వాతావరణాన్ని కల్పించడం పోలీస్ శాఖ ప్రధాన బాధ్యతని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి,, సిఐ ఉస్మాన్ షరీఫ్ పాల్గొన్నారు.

# మహనీయుల జీవితం మనందరికీ ఆదర్శనీయం

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 4(నినాదం):** మహనీయుల జీవితం మనందరికీ ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్‌అను దీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ లో నిర్వహించిన కొణిజేటి రోశయ్య వర్ధంతి కార్యక్రమంలో జిల్లా కలెక్ట ర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి, జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి పాల్గొన్నారు. కొణిజెటి రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురి శెట్టి మాట్లాడుతూ కొణిజేటి రోశ య్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో ఆర్థిక, రవాణ, గృహ నిర్మాణం, వాణిజ్య పన్నుల, విద్య, వైద్య శాఖ మంత్రిగా సేవలుఅందించారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్య మం త్రిగా కొంత కాలం సేవలు అందించారని, అలాగేతమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల గవర్నర్ గా పని చేసారని తెలిపారు. మహనీయుల జీవితం మనందరికీ ఆదర్శనీయ మని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, గిరిజన సంక్షేమ శాఖ డిడి విజయ లక్ష్మి, జిల్లా మత్స్య శాఖ అధికారి శివప్రసాద్, వివిధ శాఖల అధికా రులు, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాస రావు,తహసిల్దార్ లు, ఎఫ్ఆర్ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

# అటవీ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు

### కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### కోతుల సమస్య పరిష్కారానికి కార్యాచరణ రూపొందించాలి

### అటవీ సంరక్షణ కమిటీ సమావేశంలో పాల్గొన్న కలెక్టర్






**ఖమ్మం ప్రతినిధి,(నినాదం):** జిల్లాలోని అటవీ భూములను ఆక్రమిస్తే కఠిన చెర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి స్పష్టం చేశారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం నిర్వహిం చిన అటవీ సంరక్షణ కమిటీ సమా వే శంలో జిల్లా కలెక్టర్, అదన పు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి, జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సీతారామ ఎత్తిపోతల పథకానికి సంబంధించి కాల్వల నిర్మాణానికి అవసరమైన అటవీ భూముల సేకరణ నిమిత్తం అటవీ శాఖకు ప్రత్యామ్నాయ భూ కేటాయింపు కోసం గిరిజన కార్పొ రేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో అందు బాటు లో ఉన్న 100 ఎకరాలు బది లీ చేసేందుకు కార్యాచరణ చేపట్టాలని సూచించారు. భూమిని గుర్తించి 15 రోజులు గడిచినప్పటికీ ఎటువంటి పురోగతి లేకపోవడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. గిరిజన కార్పొరేషన్ సొసైటీ భూములకు సంబంధించి ప్రత్యేకం గా సర్వే యర్‌లను కేటాయించి భూముల సర్వే వెంటనే చేపట్టాల ని, సోమవారం నాటికి 100 ఎకరాల భూమి సిఏ కోసం బదలా యింపు ప్రక్రియ పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు. పోడు భూముల పట్టా పొందిన కొంత మంది రైతు లను మభ్యపెట్టి సమీపంలో ఉన్న అటవీ భూ ముల ఆక్రమణ లకు పాల్పడుతున్నట్లు సమాచారం అందుతుందని, రెవెన్యూ శాఖ అధికారులు, అటవీశాఖ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఇంచు అటవీ భూమి కూడా అన్యాక్రాంతం కాకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు వైల్డ్ లైఫ్ సంరక్ష ణకు చర్యలు తీసుకోవాలని అటవీ జంతువులను వేటాడితే 25 వేల నుంచి లక్ష రూపాయల వరకు జరిమానా విధించడం జరుగుతుందని అన్నారు. పోడు భూముల పట్టా ఉన్నవారు ఎవరైనా అడవి జంతువుల వేటకు పాల్పడిన, అటవీ భూముల ఆక్రమణకు ప్రయత్నించిన గతంలో జారీ చేసిన పట్టా రద్దు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అటవీ ప్రాంతంలో పోడు భూములలో 11 కేవి లైన్ లలో ప్రాధాన్యత క్రమంలో ఇన్సు లేట్ చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. నీలాద్రి అర్బన్ పార్క్ పక్కన ఉన్న సింగరే ణి కాలరీస్ బ్లాస్టింగ్ సమయంలో జింకలు పార్క్ కాంపౌండ్ దూకి రోడ్డుపైకి వచ్చి ప్రమాదాలబారిన పడుతున్నాయని, పార్క్ కాంపౌం డ్ వాల్ ఎత్తును వీలైనంత పెంచేం దుకు చర్యలు తీసుకోవాలని, ఎఫ్.ఆర్.ఓ. దగ్గర ఉండి అవసరం మేరకు నిర్మాణ పనులు జరిగేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.

నీలాద్రి, వెలుగుమట్ల, పులిగుండాల అర్బన్ పార్క్ లను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. యువత, పిల్లలను ఆకర్షించేలా అర్బన్ పార్క్‌లో జంతువులను ఏర్పాటు చేయాలని అన్నారు. నైట్ సఫారీ ఏర్పాటు అవకాశాలు పరిశీలించాలని అన్నారు. అటవీ ప్రాంతంలో జరిగే నిర్మాణాలలో తప్పని సరిగా డ్యూరబుల్ పరిక రాలు వినియోగించాలనిఅన్నారు. గ్రామం నుంచి కలెక్టర్ క్యాంపు కార్యాలయం వరకు కోతుల సమ స్య ఉందని అన్నారు. రోడ్డుపై ఎక్కడ కూడా కోతులకు ఆహార పదార్థాలు ఇవ్వవద్దని, దీనికి సంబంధించి అవగాహన కార్యక్ర మాలు, బోర్డులను ఏర్పాటు చేయా లని అన్నారు. జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ మాట్లాడుతూ గిరిజనులు సాగు చేసే భూము లకు ప్రభుత్వం అందించిన పోడు పట్టాలు ఎట్టి పరిస్థితుల్లో విస్తరిం చడానికి వీలులేదని, పోడుపట్టాల్లో సమీపంలో ఉన్న అటవీభూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆర్వోఎఫ్ఆర్ భూములబండ్ లపై ఉపాధి హామీ క్రింద గచ్చకాయ ప్లాంటేషన్ చేపట్ట నున్నట్లు తెలిపారు. ప్రతి జిల్లా నుంచి వెట్ ల్యాండ్ లను గుర్తించి వాటి సంరక్షణకు నోటిఫికేషన్ జారీ చేయాలని ప్రభుత్వం ఆదేశా లు జారీ చేసినట్లు తెలిపారు. మొదటి విడత చింతకాని మండ లంలో తుమ్మలమ్మ చెరువువద్ద వెట్ ల్యాండ్ గుర్తించామని, దీని సంర క్షణకు నోటిఫికేషన్ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. రెండవ విడతలోజిల్లాలో కనీసం 100 వెట్ ల్యాండ్ గుర్తించి నోటిఫికేషన్ జారీ చేయాలని, వెట్ ల్యాండ్ వద్ద ఎక్కడైనా పర్యాట కంగా అభివృద్ధి చేయాలంటే 90శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రాంట్ వస్తుందని అన్నారు. జిల్లా వ్యాప్తం గా వెట్ లాండ్స్‌లను ప్రభుత్వ శాఖ లకు,అసైన్మెంట్ కుకేటాయిం చిన వివరాలను గ్రామాల వారీగా అందించాలని అన్నారు. ఈ సమా వేశంలో ఇరిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు విజయ లక్ష్మి, జిల్లా మత్స్య శాఖ అధికారి శివప్రసాద్, ఏడి సర్వే ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, వ్యవసాయ, హార్టికల్చర్, అగ్నిమాపక, విద్యుత్, మైన్స్, పొ ల్యూషన్ కంట్రోల్ బోర్డు, పంచా యతీ రాజ్, గ్రౌండ్ వాటర్, సింగరేణి అధికారులు, తహసిల్దార్లు,ఎఫ్ఆ ర్ఓలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రేగులచలక ఏకగ్రీవం సర్పంచును సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**ఖమ్మం, డిసెంబర్ 4(నినాదం):** రేగుల చిలక గ్రామ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన కాంగ్రెస్ అభ్యర్థి ఎండపల్లి రమాదేవిని కాంగ్రెస్ నాయకుడు ఘనంగా సన్మానం చేశారు. గురువారం ఖమ్మం నియోజవర్గ పరిధిలోని రఘునాథపాలెం మండలం రేగుల చిలక గ్రామపంచాయతీ ఎన్నిక ఏకగ్రీవం అయింది. ఈ సందర్భంగా కోయచిలక ఎంపీటీసీ పరిధి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జి ఎర్రం బాలగంగాధర్ తిలక్ రేగుల చలక గ్రామ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కన్నం ప్రసన్న కృష్ణ , కోయచిలక గ్రామ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పాలెపు వెంకటరమణ వారికి, వార్డు మెంబర్లకు శుభాకాంక్షలు తెలిపారు. రానున్న రోజుల్లో గ్రామ అభివృద్ధికి, కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు తోడ్పడాలని కోరారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశానుసారం గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గెలిచిన సర్పంచ్, వార్డ్ మెంబర్లు ఎన్నికకు సహకరించిన గ్రామ ప్రజలకు, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి, యువ నాయకులు తుమ్మల యుగంధర్ కి కాంగ్రెస్ పార్టీ నాయకులు రావూరి సైదుబాబు కి గుత్తా వెంకటేశ్వరరావు కి చంద్ర రాంబాబు కి వారు ధన్యవాదాలు తెలిపారు.

# మంత్రి తుమ్మల కృషితో గ్రామాన్ని మరింత అభివృద్ధిలో తీసుకెళ్తా..

## కోటపాడు సర్పంచ్ అభ్యర్థి నాగేశ్వరరావు



**ఖమ్మం, డిసెంబర్ 4(నినాదం):** ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రదాత రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషితో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయుటకు కృషి చేస్తానని ఖమ్మం నియోజవర్గ పరిధిలోని రఘునాథపాలెం మండలం కోటపాడులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కొంటెముక్కల నాగేశ్వరరావు అన్నారు. గురువారం తన ఎన్నికల ప్రచారాన్ని ఎస్సీ కాలనీ నుండి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో మౌలిక వసుతుల కల్పనతో పాటు, మంత్రి తుమ్మల సలహాతో వైద్య సదుపాయాలు కూడా ప్రజలకు కల్పించే విధంగా చర్యలు చేపడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో బాతుల సుధాకర్, రమేష్, స్థానిక ప్రజాప్రతినిధులు ఉన్నారు.

# పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు పదవులు నడుచుకుంటూ వస్తాయి

## మాజీ జెడ్పిటిసి కుర్ర భాస్కరరావు.



**ఖమ్మం, డిసెంబర్ 4(నినాదం):** పార్టీ పదవుల కోసం ఎవరి దగ్గర పైరవీలు చేయనివసరం లేదని, పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు నడుచుకుంటూ పదవులు వస్తాయని మాజీ జెడ్పిటిసి కుర్ర భాస్కరరావు అన్నారు గురువారం ఖమ్మం నియోజవర్గ పరిధిలోని రఘునాద పాలెం మండలం వేపకుంట్ల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది. పార్టీ లో క్రియాశీలకంగా పనిచేసే కార్యకర్త అనుబోతు నరసింహారావు ని వేపకుంట్ల బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడిగా నియమించటం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ మాజీ మండలఉపాధ్యక్షుడు ఉపేర్ల కొండలరావు మాజీ గ్రామశాఖఅధ్యక్షులుఅనుబోతు రామస్వామి, ఉపేర్ల శేఖర్, వడ్డే వీరబాద్రం, గుగ్గిళ సుధాకర్, బంధం నాగేశ్వరరావు, బోయపాటి శ్రీను, అనుబోతు గోపికృష్ణ,అనుబోతు వీరబాబు, తదితరులు పాల్గొన్నారు

# అజయ్ తండా పంచాయతీ పీఠం కాంగ్రెస్ పార్టీదే: సర్పంచ్ అభ్యర్థి తేజవత్ శివాజీ



**పాలేరు, డిసెంబర్ 4(నినాదం):** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తారని నేలకొండపల్లి మండలంలోని అజయ్ తండా గ్రామ పంచాయతీ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి తేజవత్ శివాజీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు, కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలమని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలతో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి వెన్నుదన్నుగా నిలిచారన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకి ప్రజలు ఆకర్షితులవుతున్నారని చెప్పారు. ప్రజా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీల అమలు,ఉచితవిద్యుత్,సన్నబియ్యం,కల్యాణ లక్ష్మి,వరి మద్దతు ధర,బోనస్,రుణమాఫీ,మహిళలకు వడ్డీ లేని రుణాలు వంటి పథకాలు అమలుతో ప్రజలు సంతోషంగా ఉన్నారని చెప్పారు. ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వంలో ప్రజలు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టనున్నారని ధీమా వ్యక్తం వ్యక్తం చేశారు. గ్రామంలోని 8 వార్డులతో కలిపి మొత్తం 530 మంది ఓటర్లు ఉన్నారని,ప్రతి వార్డులో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని చెప్పారు. సర్పంచ్ గా గెలిచిన వెంటనే గ్రామంలో త్రాగు నీటి సౌకర్యం,సీసీ రోడ్లు,సైడ్ డ్రయినేజీ,అంతర్గత రోడ్ల నిర్మాణం చేపడుతానని,వీధి దీపాలు ఏర్పాటు చేసి గ్రామాన్ని స్వచ్ఛ పరిశుభ్రతగా తీర్చి దిద్దుతానని హామీ ఇచ్చారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతరాములు,బోడ్డు బోందయ్య,మామిడి వెంకన్న, కుక్కల హన్మంతరావు,నెల్లూరి భద్రయ్య,ఆశీస్సులతో సర్పంచ్ గా గెలవడం ఖాయమని,శివాజీ స్పష్టం చేశారు.

# విద్యుత్ సమస్యలు రాకుండా చేయడమే లక్ష్యం

## మహబూబ్ నగర్ ఎస్ఈ బీమా నాయక్



**ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో, (నినాదం న్యూస్):** క్షేత్రస్థాయిలో విద్యుత్ సమస్యలు రాకుండా త్వరిత గతిన చర్యలు తీసుకోవడమే లక్ష్యంగా పనిచేయాలని టీజీ ఎస్పీడీసీఎల్ ఎస్ ఈ భీమా నాయక్ సూచించారు.

పల్లె బాటలో భాగంగా గురువారం బూ త్పూర్ మండల పరిధిలోని సారిక టౌన్ షిప్‌లో ఆయన పర్యటించారు. కాల నీలో ఏర్పడిన విద్యుత్ సమస్యలను క్షేత్రస్థాయి సిబ్బంది పరిష్కరించాలని సూచించారు. కాలనీలో అవసరమైన ట్రాన్స్ ఫార్మర్ లను అమార్చేందుకు అంచనాలను సిద్ధం చేసి పంపించాలని ఆయన అధికారులను ఆదేశించారు. విద్యుత్తు లైన్ల కింద కంప చెట్లు లేకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని ఆయన సూచించారు. ఎప్పటికప్పుడు సమస్యలు గుర్తించి పరిష్కరించాలని అన్నారు. అవసరమైతే అంచనాలను సిద్ధం చేసి పంపిస్తే సాధ్యమైనంత త్వరగా మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్చర్ల ఏ డిఈ చంద్రశేఖర్, ఏఈ మెత్యూషాల తదితరులు పాల్గొన్నారు.

# ఇందల్వాయి చెక్ పోస్ట్‌ను తనిఖీ చేసిన సీపీ చైతన్య



**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 4 (నినాదం) :** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఇందల్వాయి చెక్ పోస్ట్ ను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామ పంచా యతీ ఎన్నికల నేపథ్యంలో గురువారం సిపి. సాయి చైతన్య ఇంటర్ డిస్ట్రిక్ బార్డర్ చెక్ పోస్ట్ ఇందల్వాయి టోల్ ప్లాజా వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ లో సిబ్బందితో భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఎన్నికల సమయంలో అక్రమ రవాణా, నగదు, మద్యం అనుమానస్పద వ్యక్తులను తనిఖీలు కఠినంగా నిర్వహించాలని సూచించారు. ప్రజలు స్వేచ్ఛగా, భయభ్రాంతి లేకుండా ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసులు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్.ఎస్ టీమ్ ఇంచార్జ్ సాయి కుమార్, రవీంధర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా దత్త జయంతి ఉత్సవాలు



**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 4 (నినాదం) :** నిజామాబాద్ నగరంలోని పలు ఆలయాల్లో మార్గశిర పౌర్ణమి సందర్భంగా శ్రీదత్త జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం జరిగిన దత్త జయంతి వేడుకలు నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు..ఎమ్మెల్యే ధన్ పాల్ దత్త ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి భక్తులతో కలసి దత్త స్వామి వారి దివ్య దర్శనం పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ: "శ్రీ దత్త స్వామి సేవా భావం ప్రతి మనిషిలో కొనసాగాలనే సంకల్పంతోనే సర్వసాధారణ ప్రజల శ్రేయస్సు, సమాజ అభివృద్ధి, ధార్మిక ప్రేరణను మా ముఖ్య కర్తవ్యం గా తీసుకుని ముందడుగు వేస్తాను అన్నారు. భక్తులందరికీ సౌకర్యాలు, భద్రత , మౌలిక సదుపాయాలను అందించడం ప్రతి కార్యక్రమంలో మా ప్రాధాన్యత ఇస్తున్నారు. భక్తుల ప్రేమ, విశ్వాసం ఆధ్యాత్మిక శక్తి సమాజానికి కొత్త దిశను చూపిస్తుంది అని తెలిపారు. ఈ సందర్భంలో ప్రజలతో ఒకచోట కలిసే అవకాశం, వారితో క్షణాలు పంచుకునే అవకాశం నాకు లభించడం ఎంతో ఆనందాన్ని కలిగించింది." అని తెలిపారు ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఇల్లందుల ప్రభాకర్, మఠం పవన్, పవన్, బాబీ సింగ్ ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక భక్తులు పాల్గొన్నారు..

# అండర్ డ్రైనేజ్ పనులు ప్రారంభం



**కల్వకుర్తి, డిసెంబర్ 4 (నినాదం) :** కల్వకుర్తి పురపాలక అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని కల్వకుర్తి మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ తెలిపారు. పట్టణంలోని 8వ వార్డులో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన అండర్ డ్రైనేజీ పనులను గురువారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మాజీ కౌన్సి లర్లు చిన్న రాంరెడ్డి, గోరటి శ్రీనివాసులు, నాయకులు చెన్నకేశవులు, గణేష్, సంతు యాదవ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పాలియేటివ్ కేర్ సెంటర్‌ను పరిశీలించిన డిఎంహెచ్వో




**ఖమ్మం,డిసెంబర్ 4(నినాదం):** ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం కోసం వస్తున్న ఇన్ పేషెంట్లు పట్ల మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ రామారావు అన్నారు. గురువారం ఉపశమన సంరక్షణ కేంద్రాన్ని ఆయన మెడికల్ సూపరింటెండెంట్ డా. నరేందర్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాలియేటివ్ కేర్ లో ఇన్ పెషేంట్లుగా వున్న వారితో మాట్లాడి అందు తున్న సేవలు, సిబ్బంది ప్రవర్తనల గురించి తెలుసుకున్నారు. వైద్య సేవలు, శారీరక ఉపశమనతో పాటు మానసిక ప్రశాంతతను అం దించడం కోసమే ఈ కేంద్రాల అవసరత వుం దని తెలిపారు. డా. రిషిత, నర్సింగ్ ఆఫీసర్ సుజాత, ల్యాబ్ టెక్నీషియన్ రత్నం, ఫార్మసి ఆఫీసర్ మన్మధరావు, కౌన్సిలర్ మక్బూల్ పాష ల విధుల్ని,అటెండెన్స్ రిజిస్టర్‌ను పరిశీలించా రు. ఎన్.సి.డి. క్లినిక్, కీమోతెరపి వార్డులను పరిశీలించి అక్కడ వున్న పేషంట్లతో మాట్లా డారు. డా.అనూష తో పేషంట్లకు ఓ.పి.లో అందుతున్న సేవలు, సదుపాయల గురించి చర్చించారు. తెలంగాణ డయాగ్నొస్టిక్ హబ్ ను సందర్శించి శాంపిల్ కలెక్షన్, టెస్టింగ్, ల్యాబ్ రిజల్ట్స్, రికార్డ్స్, రిజిస్టర్స్, రిపోర్ట్స్ పరిశీలిం చారు. రిజల్ట్స్ ఆలస్యం కాకుండా సమయానికి అందించాలని, సిబ్బంది క్రమశిక్షణతో పాటు సమయపాలన తప్పక పాటించాలని, ఆధార్ బేస్డ్ అటెండెన్స్ అందరూ తప్పక వేయాలని, పరిసరాలను, పేషంట్ల వెయిటింగ్ హాల్ ను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.డి.రామా రావు తెలిపారు. వారి వెంట ఎన్.సి.డి. జిల్లా కో ఆర్డినేటర్లు సత్యనారాయణ, పులి మురళి వున్నారు. మొత్తంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సూచించారు.

# అభ్యర్థులు మేనిఫెస్టోను ప్రజలతో పంచుకోండి

### గ్రామాభివృద్ధిలో తన వంతుగా భాగస్వామ్యం అవుతా: సాఫ్ట్వేర్ ఇంజనీర్

### బీపీసీటీ చైర్మన్ వాసంశెట్టి పూర్ణచంద్రరావు

**పాలేరు, డిసెంబర్ 4(నినాదం):** అమ్మగూడెం పం చాయతీలో పోటీచేసే అభ్యర్థులు వారి మేనిఫెస్టోను ప్రజలతో పంచుకోవాలని స్థానికుడు, సాఫ్ట్వేర్ ఇంజనీర్, బీపీసీటీ చైర్మన్ వాసంశెట్టి పూర్ణచంద్రరావు సూచించారు. గురువారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత 40 ఏళ్ల గా గ్రామం అనుకున్నంత అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. కనుక ప్రస్తుతం పోటీలో ఉన్న అభ్యర్థులు గ్రామానికి అభివృద్ధి చేసేందుకు వచ్చే 5 ఏళ్లలో చేసే పనులను మేనిఫెస్టో ద్వారా ఓటర్లకు తెలియజేయాలని సూచించారు. గ్రామంలో ఆలయం నిర్మాణం కోసం చర్యలు తీసుకోవాలి. అయ్యప్ప స్వామి సన్నిదానం నిర్మా ణం పూర్తి కావటానికి అవసరమైన సహాకారం అందించాలన్నారు. వీరన్న స్వామి ఆలయములో



చేసే పనులను మేనిఫెస్టో ద్వారా ఓటర్ల కు తెలియజేయాలని సూచించారు. గ్రామంలో ఆలయం నిర్మాణం కోసం చర్యలు తీసుకోవాలి, అయ్యప్ప స్వామి సన్నిదానం నిర్మాణం పూర్తి కావటానికి అవసరమైన సహాకారం, అందించాలన్నారు. వీరన్న స్వామి ఆలయ అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసి అమలు చేయాలని కోరారు. ఫ్యాక్టరీ వద్ద అయ్యప్ప ఆలయం నిర్మాణం చేపట్టాలి. ఫ్యాక్టరీ నుంచి వస్తున్న కాలుష్యంను తగ్గించేందుకు చర్యలు చేపట్టాలి. ఫ్యాక్టరీ నిధులతో గ్రామాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. నిజమైన అభివృద్ధి కావాలంటే స్పష్టమైన విజన్, బలమైన ప్రణాళికలు, ప్రజా సమస్యలపై నిజమైన స్పందన అవసరం అన్నారు. ఇరువురు అభ్యర్థులు మేనిఫెస్టో ను ఓటర్లకు వివరించి... గ్రామాభివృద్ధికి పాటుపడాలని. కోరారు. గ్రామాభివృద్ధి లో తాను శక్తి వంచన లేకుండా తన వంతుగా సహాయం చేస్తానని అన్నారు.

# మొదటి విడత ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాటు

## నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్ ప్రతినిధి, (నినాదం):** మొదటి విడత పంచాయతీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, ఎలాంటి సమస్యలు లేకుండా ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల పరిశీలకులను ఆదేశించారు. హైదరాబాద్‌లోని రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయం నుంచి అదనపు కమిషనర్ మంద మకరందు, పంచాయతీ రాజ కమిషనర్ సృజన, కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గురువారం అన్ని జిల్లాల ఎన్నికల అదికారులు, కలెక్టర్‌లు, ఎస్పీలు, అదనపు



కలెక్టర్, అదనపు ఎస్పీలతో స్థానిక మొదటి విడత గ్రామపంచాయ ఎన్నికల నిర్వహణలో తీసుకోవాల్సిన చర్యలు, ఏకగ్రీవ స్థానాల వివరాలు, పోస్టల్ బ్యాలెట్ ఎన్నికల ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. నాగర్ కర్నూల్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ నుండి అదనపు కలెక్టర్ దేవ సహాయం, అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు, జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు లతో కలిసి నాగర్ కర్నూల్‌కలెక్టర్ బాదా వత్ సంతోష్ హాజరయ్యారు. నాగర్ కర్నూల్ జిల్లాలో మొదటి విడతలో జరిగే 6 మండలాల పరిధిలోని 151 సర్పంచ్ ఎన్నికలకు గాను 14 సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని, అందులో 10 ఉప సర్పంచ్ల ఎన్నిక ప్రక్రియను కూడా పూర్తి చేయ డం జరిగిందని మరో నాలుగు ఉపసర్పంచ్ స్థానాలు పెండింగ్లో ఉన్నాయని, 1326 వార్డు స్థానాలకు గాను 208 వార్డు సభ్యులు ఏకగ్రీవం గా ఎన్నిక కావడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ కు వివరించారు.

# గుర్తింపు కోసం నేను పనిచేయను

**ప్రజల కోసం మాత్రమే పనిచేస్తా**

**నాకు పదవి అలంకరణ కాదు**

**ఓ బాధ్యత**

**ప్రజలకు సేవలందించడానికి డీడీవో ఆఫీసులు**

**చిత్తూరు పర్యటనలో డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్**



**చిత్తూరు,డిసెంబరు4(నినాదం):** గురింపు కోసం నేను పనిచేయను.. ప్రజల కోసం మాత్రమే పనిచేస్తా. నాకు పదవి అలంకరణ కాదు.. ఓ బాధ్యత అని డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే గ్రామీణాభివృద్ధిశాఖ పని అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. చిత్తూరులో డివిజనల్ అభివృద్ధి అధికారి డీడీవో కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అదే కార్యక్రమంలో వివిధ జిల్లాల్లోని 77 డీడీవో కార్యాలయాలకు పవన్ వర్చువల్‌గా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఏపీ వ్యాప్తంగా కొత్త డివిజన్ డెవలప్‌మెంట్ ఆఫీసుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పవన్ పాల్గొన్నారు. వర్చువల్ విధానంలో రాష్ట్ర వ్యాప్తంగా డీడీవో కార్యాలయాలను ప్రారంభించారు. పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి సంస్కరణలో భాగంగా రాష్ట్రంలో 77 డీడీవో ఆఫీసులను ప్రారంభించాం అని, విస్తృతంగా ప్రజలకు సేవలందించడానికి డీడీవో ఆఫీసులు ఉపయోగపడుతాయన్నారు. సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిష్కరించడానికి ఈ కార్యాలయాలు ఉపయోగపడతాయి పవన్ కళ్యాణ్ చెప్పారు. కూటమి ప్రభుత్వం కేంద్రానికి బలం అయ్యింది. కార్యకర్తలకు గుర్తింపు కష్టపడితే వస్తుంది. ప్రభుత్వ ఉద్యోగి ఇంటిలో పదోన్నతులపై ఎంతో ఆసక్తి ఉంటుంది. ప్రభుత్వ ఉద్యోగులకు పదోన్నతులనేది చాలా కీలకం. ఉద్యోగుల పాత్ర తెలుసు కాబట్టి పదివేల మంది ఉద్యోగులకు ఒకేసారి పదోన్నతులు కల్పించాం. గొంతు లేని వారికి మనం గొంతు అవ్వాలి, వారికోసం బలంగా నిలబడాలి. జీవితంలో రిస్క్ తీసుకుంటునే విజయం సాధించగలం. అది కూటమి ప్రభుత్వం చేసి చూపించింది. 15 సంవత్సరాల పాటు కూటమి ప్రభుత్వం అధికారికంలో ఉంటుంది. గత ఇరవై సంవత్సరాలలో కోట్లాది రూపాయల ఎర్రచందనం తరలించి సోమ్ము చేసుకున్నారు. 2008 నుండి రాజకీయాల్లో ఉన్నాను.. చంద్రబాబు లాంటి వారిని కుప్పం రాకుండా అడ్డుకున్నారు. ఎప్పుడూ కూడా ధైర్యాన్ని కోల్పోకుడదు.. ప్రజలు అన్నింటిని ధైర్యంగా ఎదుర్కొవాలి. కూర్చుని మాట్లాడుకుంటే అన్ని సమస్యలు తీరుతాయి. జనసేన కార్యకర్తలకు పరిపాలన పరంగా అనుభవం లేకపోవచ్చు కాని సమాజం కోసం కసిగా పనిచేస్తారు. పార్టీ పరంగా ప్రతి నియోజకవర్గంలో ఓ కమిటి ఎర్పాటు చేస్తాం' అని అన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థ పటిష్టానికి ఐటీ వింగ్ ఏర్పాటు చేశాం'అని పవన్ అన్నారు. చిత్తూరు, తిరుపతి ఉమ్మడి జిల్లా పర్యటన నిమిత్తం గురువారం ఉదయం 10.30 గం.లకు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న ఏపీ ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ కు అధికారులు ఘన స్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు, తిరుపతి, చంద్రగిరి, శ్రీకాళహస్తి, రైల్వే కోడూరు ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు,పులివర్తి నాని, బొజ్జల సుధీర్ రెడ్డి, అరవ శ్రీధర్, రాష్ట్ర హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మన్ హరి ప్రసాద్, శ్రీకాళహస్తి మార్కెట్ కమిటీ చైర్మన్ చెంచయ్యనాయుడు, అడిషనల్ ఎస్పీ రవి మనోహరాచారి శ్రీకాళహస్తి ఆలయ చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి, డ్వామా పీడి శ్రీనివాసరావు, తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, తదితర అధికారులు ప్రజాప్రతినిధులు ఉప ముఖ్యమంత్రి వర్యులకు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. విమానాశ్రయం వెలుపల ప్రజల వద్ద నుండి అర్జీలు స్వీకరించారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి ఉదయం 10.40 గంటలకు రోడ్డు మార్గాన చిత్తూరు జిల్లాకు బయల్దేరి వెళ్ళారు.

# ఆరు కంపెనీలకు ఎర్లీ బర్డ్ ప్రోత్సాహకాలు

**రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు ఆమోదం**

**పెట్టుబడులపై పోర్టల్ ద్వారా నిరంతర పర్యవేక్షణ**

**సిఐఐ సదస్సుకు ముందు తరవాత 50శాతం ప్రక్రియ మొదలు**

**చంద్రబాబు అధ్యక్షతన 13వ ఎస్ఐపీబీ సమావేశం**

**వివరాలు వెల్లడించిన మంత్రులు భరత్, దుర్గేశ్**



**అమరావతి,డిసెంబరు4(నినాదం):** ఎర్లీ బర్డ్ ప్రోత్సాహకాల కింద ఆరు కంపెనీలకు రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. పెట్టుబడులపై పోర్టల్ ఏర్పాటు చేసి పర్యవేక్షించాలని నిర్ణయించారు. నిర్ణీత కాలపరిమితిలో ఎంఓయూల అమలుకు వీలుగా చర్యలు చేపట్టాలని తీర్మానించారు. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన 13వ ఎస్ఐపీబీ సమావేశం జరిగింది. అనంతరం మంత్రులు టీజీ భరత్, కందుల దుర్గేశ్ మీడియాతో మాట్లాడారు. సీఐఐ సదస్సు, అంతకుముందు ఒప్పందాల్లో 50శాతం మేర ప్రక్రియ మొదలైనట్లు తెలిపారు. పెట్టుబడుల ద్వారా 16.13 లక్షల మందికి ఉపాధి కలగనుంది. దావోస్ ఫోరమ్‌కు ముందే వీలైనన్ని శంకుస్థాపనలు జరగాలని ఎస్ఐపీబీ నిర్ణయించింది. రూ. వెయ్యి కోట్లకు పైగా పెట్టుబడులకు డెడికేటెడ్ అధికారిని ప్రభుత్వం నియమిస్తుంది. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అమలు చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. విశాఖ పరిధిలో రూ.1.69 లక్షల కోట్ల పెట్టుబడుల ప్రక్రియ మొదలైంది. అమరావతి పరిధిలో రూ.87 వేల కోట్లు, తిరుపతి పరిధిలో రూ.73 వేల కోట్ల పెట్టుబడులకు ప్రక్రియ మొదలైంది. తాజా సమావేశాల్లో రూ.8.29 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. 45 రోజుల్లో క్షేత్రస్థాయిలో అమలయ్యేలా కార్యాచరణ రూపొందిస్తాం. రూ.13.25 లక్షల కోట్లకు సంబంధించి ఎంవోయూలు జరిగాయి. పర్యాటక రంగంలో రూ.21 వేల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూలు జరిగాయి. విద్యుత్ రంగంలో రూ.4.54 లక్షల కోట్లు, ఇండస్ట్రీస్, కామర్స్‌లో రూ.2.02లక్షల కోట్లు, ఐటీ రంగంలో రూ.1.22 లక్షల కోట్లు, ఫుడ్ ప్రాసెసింగ్‌లో రూ.8,519 కోట్లు, సీఆర్‌డీఏకు సంబంధించి రూ.45 వేల కోట్లు, మారిటైమ్ బోర్డు కింద రూ.1.6 లక్షల కోట్ల మేర ఎంవోయూలు కుదిరాయి' అని మంత్రి టీజీ భరత్ తెలిపారు. ఎనర్జీ సెక్టర్‌లో 40శాతం ఎంవోయూలు జరిగాయని మంత్రి టీజీ భరత్ వ్యాఖ్యానించారు. పోర్టల్‌లో ఎంవోయూలు అప్‌లోడ్ చేశామని.. ఇవి ఏ స్థాయిలో ఉన్నాయో ఎప్పటికప్పుడు తెలిసేలా ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరానికి వెళ్లేలోపు వీలైనన్ని గ్రౌండ్ అయ్యేలా చూడాలని సీఎం చంద్రబాబు చెప్పారని అన్నారు. జనవరి 18వ తేదీలోగా గ్రౌండ్ చేయడం ద్వారా రూ. 1000 కోట్ల పెట్టుబడి ఏపీకి వస్తే వారికి ఓ ఆఫీసర్ ప్రత్యేకంగా ఫాలోఅప్ అవుతారని చెప్పుకొచ్చారు మంత్రి టీజీ భరత్. ప్రపంచం మొత్తంలో విశాఖపట్నంలో ఏర్పాటు చేసే గూగుల్‌కు ఒక బజ్ వచ్చిందని వివరించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో తాము ముందుకు వెళుతున్నామని తెలిపారు. మంత్రులు, పారిశ్రామిక వేత్తలు, అధికారులతో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి, ఎప్పటికప్పుడు పర్యవేక్షించేలా మంత్రి నారా లోకేష్ చర్యలు తీసుకున్నారని తెలిపారు. విశాఖపట్నం సమ్మిట్‌లో 30శాతం గ్రౌండ్ అయితే ఏపీ అద్భుతాలు సాధించినట్లేనని వివరించారు. ఈ పరిశ్రమలు అన్ని గ్రౌండ్ అయ్యేలా చూడాల్సిందేనని చంద్రబాబు ఆదేశించారని మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్‌లో కూడా భారీగా ఎంవోయూలు జరిగాయని గుర్తుచేశారు. పెద్దఎత్తున వివిధ రంగాల్లో పెట్టుబడులు వచ్చాయని పేర్కొన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లోనే కాకుండా స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను ఈ 18 నెలల్లో ఇచ్చామని మంత్రి కందుల దుర్గేశ్ తెలిపారు. రూ.20,440 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపామని అన్నారు. 26 సంస్థలు తమ యూనిట్ల ఏర్పాటుకు అంగీకరించాయని వివరించారు. విశాఖ సమ్మిట్ ద్వారా 50వేల ఉద్యోగాలు వస్తాయని భావించామని అన్నారు. తమ ప్రభుత్వం ద్వారా ఎర్లీబర్డ్ ఇన్సెంటివ్‌లు కూడా ఇస్తున్నామని చెప్పుకొచ్చారు. ఎంవోయూలు సరైన దిశలో అమలు చేయడానికి సీఎం, మంత్రివర్గ ఉపసంఘం, మంత్రులు ప్రయత్నాలు చేస్తున్నారని పేర్కొన్నారు. వీటన్నింటిని వరల్డ్ ఎకనామిక్ ఫోరంతో ప్రెజెంట్ చేయడానికి కృషి చేయాలని సీఎం చంద్రబాబు చెప్పారని అన్నారు. ఇన్నిపెట్టుబడులు రావడానికి కారణం తమ ప్రభుత్వానికి పెరిగిన క్రెడిబిలిటీనే కారణమని మంత్రి కందుల దుర్గేశ్ పేర్కొన్నారు.

# విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ అవినీతిపై స్పందించాలి



**పార్లమెంట్ సమావేశాల్లో దీనిపై చర్చించాలి**

**సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సిగరావు డిమాండ్**

**విశాఖపట్టణం, డిసెంబర్ 3(నినాదం):** విశాఖ పట్నం స్టీల్ ప్లాంట్ లో జరుగుతున్న అవినీతిపై కేంద్ర ఉక్కు శాఖ మంత్రి స్పందించాలని, ఈ అవినీతి వ్యవహారంపై ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాలలో చర్చించాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సిగరావు డిమాండ్ చేశారు. గురువారం జగదాంబ జంక్షన్‌లో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, విశాఖ స్టీల్ ఎ÷-లాంట్ కు నాసిరకం ముడి సరుకు సరఫరా చేశారని, ఈ వ్యవహారంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందన్నారు. అవినీతికి పాల్పడిన వారిపై తక్షణం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వ్యవహారంలో స్టీల్ ఎ÷-లాంట్ సిఎండి గా వ్యవహరిస్తున్న అధికారి పాత్ర ఉందని ఆరోపించారు. స్టీల్ ఎ÷-లాంట్ కు నాసిరకం బొగ్గు సరఫరా చేశారని, ఇందువల్ల కర్మాగారానికి నష్టాలు వస్తున్నాయన్నారు. ఇది మాత్రమే కాకుండా దేశంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు స్టీల్ కర్మాగారాలకు సొంత గనులు ఉన్నాయన్నారు. అటువంటప్పుడు ప్రభుత్వ రంగంలోని విశాఖ స్టీల్ ఎ÷-లాంట్ కు సొంత గనులు ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. ఈ ఏడాది జూన్ వరకు స్టీల్ ఎ÷-లాంట్ కు లాభాలు వచ్చాయన్నారు. ఆ తర్వాత నష్టాలు రావడానికి కారణం సిఎండి వ్యవహార శైలి అని విమర్శించారు. కేంద్ర స్టీల్ శాఖ మంత్రి విశాఖ స్టీల్ ఎ÷-లాంట్ ను సందర్శించాలని, నిజానిజాలను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. స్టీల్ ఉత్పత్తికి కార్మికుల జీతాలకు లింకు పెడుతూ ఇచ్చిన సర్క్యులర్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. స్టీల్ ఎ÷-లాంట్ లో అవినీతి తారాస్థాయికి చేరిందన్నారు. స్టీల్ ఎ÷-లాంట్ ను ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలకు అప్పగించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. ఇదే వైఖరిని కొనసాగిస్తే స్టీల్ ఎ÷-లాంట్ ను రక్షించుకోవడానికి రాష్ట్రస్థాయిలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె. లోకనాథం, సిఐటియు రాష్ట్ర నాయకులు ఎం. జగ్గు నాయుడు, విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ కె ఎస్ వి కుమార్, ఉపాధ్యక్షులు పి.మణి,కె.ఎం కుమార మంగళం, ఎం.సుబ్బారావు,కోశాధికారి ఎస్. జ్యోతీశ్వరావు, కార్యదర్శులు పి. వెంకటరావు,ఆర్.లక్ష్మణ్ మూర్తి, పి.పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

# నాణానికి రెండో వైపు చూడాలి

**- వైసిపి అధినేత వైఎస్ జగన్**



**అమరావతి,డిసెంబర్ 3(నినాదం):** నాణెలినికి రెండో వైపు ఎలా ఉందో ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని వైసిపి అధినేత వైఎస్ జగన్ అన్నారు. ప్రజలకు వాస్తవాలు తెలియాలని.. రైతులు పరిస్థితి చూస్తుంటే సేవ్ ఆంధ్రప్రదేశ్ అన్నట్టుగా ఉందని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ' సేవ్ ఆంధ్రా ' పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో జగన్ మాట్లాడుతూ ఏ ప్రభుత్వమైనా రైతులను సంతోషపెట్టాలి.. రైతు సంతోషంగా ఉంటేనే రాజ్యం సంతోషంగా ఉంటుందన్నారు. పండుగలా ఉండాల్సిన వ్యవసాయాన్ని చంద్రబాబు హయాంలో దండగలా మారింది. మొంథా తుపాను ఇంకా కళ్లముందే కదలాడుతోంది. మొంథా తుపానుపై ఎంత బిల్డప్ ఇచ్చారో చూశాం. మొంథా తుపాన్ పీకను పట్టుకుని విసిరేసిట్లు బిల్డప్‌ఇచ్చారని అంటూ వైఎస్ జగన్ దుయ్యబట్టారు. మా హయాంలో రైతులకు ఉచిత పంటల బీమా హక్కుగా లభించింది. చంద్రబాబు ఊకదంపుడు ఉపన్యాసాలు తప్ప ఇన్‌ఫుట్ సబ్సీడీల మాటే ఎత్తరు. ఈ 19 నెలల పాలనలో 17 సార్లు ప్రకృతి వైపరీత్యాలు సంభవించాయి. రాష్ట్రంలో 84 లక్షల మంది రైతులు ఉంటే 19 లక్షల మందికి మాత్రమే పంటల బీమా ఉందని వైఎస్ జగన్ పేర్కొన్నారు. బాబు పాలనలో రైతుల జీవితాలు ఛిన్నాభిన్నమయ్యాయి. రూ.1100 కోట్ల ఇన్‌ఫుట్ సబ్సీడీ బకాయిలు ఉన్నాయి. మా హయాంలో హక్కుగా ఉచిత పంటల బీమా ఇచ్చాం. మా హయాంలో ఉచిత పంటల బీమా కింద రూ.7800 కోట్లు ఇచ్చాం. ఉచిత పంటల బీమాకు బాబు ఉరేశారు. బాబు పాలనలో కౌలు రైతుల పరిస్థితి దయనీయంగా ఉందని జగన్ అన్నారు. ?. రాష్ట్ర ప్రజలకు కూటమి ప్రభుత్వం గురించి చాలా విషయాలు తెలియాల్సి ఉందన్నారు. నాణెలినికి రెండో వైపు ఎలా ఉందో ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రం మొత్తం దేశం వైపు చూడాలని కోరారు. వైసిపి హయాంలో పండుగలా వ్యవసాయం ఉందని చెప్పారు. 62 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారని తెలిపారు. చంద్రబాబు హయాంలో వ్యవసాయం దండుగగా మారిందన్నారు. మొంథా తుపానును చంద్రబాబు, లోకేష్, పవన్‌లే ఆపినట్లు బిల్డప్ ఇచ్చారని విమర్శించారు. తుపాను తర్వాత కూడా రైతులకు న్యాయం చేయలేదు అని చెప్పారు. నష్టపోయిన రైతులకు పైసా సాయం అందించలేదని, పైగా పంట నష్టాన్ని దారుణంగా తగ్గించారని ఆరోపించారు. స్టీల్‌ప్లాంట్‌పై చంద్రబాబు ఎన్నికల ముందు ఏమన్నారు?.. ఇప్పుడు ఏం మాట్లాడుతున్నారంటూ వైఎస్ జగన్ నిలదీశారు. విశాఖలో ఉక్కుకు గనులు ఇవ్వాలని అసెంబ్లీలో తీర్మానం చేశామని.. మా హయాంలో స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా ఆపేశాం అని వైఎస్ జగన్ వివరించారు. ఉక్కు కార్మికులపై పీడీ యాక్ట్ పెట్టి లోపల వేస్తాడట..! అంటూ చంద్రబాబుపై వైఎస్ జగన్ మండిపడ్డారు. ఎస్ఏఐఎల్‌కు సొంత గనులున్నాయి. ఆర్ఐఎన్ఎల్‌కు సొంత గనులు లేవు. ఎస్ఏఐఎల్, ఆర్ఐఎన్ఎల్‌కు తేడా ఇదే. విశాఖ స్టీల్‌కు సొంత గనులు లేకే నష్టాలు. మిట్టల్‌కు సొంత గనులు ఇవ్వాలని బాబు అంటాడు. కానీ విశాఖ స్టీల్‌కు మాత్రం సొంత గనులు అడగరు. ప్రైవేట్‌కు గనులు అడుగుతారు కానీ.. ప్రభుత్వ ప్లాంట్‌ను పట్టించుకోరని వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్ ఇచ్చేశామంటూ నిసిగ్గుగా చంద్రబాబు అబద్దాలు ఆడుతున్నారని జగన్‌మోహన్‌రెడ్డి నిలదీశారు. సూపర్-6,7 సూపర్‌హిట్ అని ప్రచారం చేసుకుంటున్నారు. చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసింది గాడిదలను కాయడానికా? అంటూ మండిపడ్డారు. రైతులకు కూటమి ఇచ్చిన ప్రతిమాట అబద్ధమన్న వైఎస్ జగన్.. ఉచిత బస్సు ప్రయాణం కొంతమందికే, కొన్ని బస్సులు పరిమితం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సూపర్-6,7 సూపర్‌హిట్ అని ప్రచారం చేసుకుంటున్నారు. చంద్రబాబు నుంచి గోబెల్స్ పాఠాలు నేర్చుకోవాలి. గోబెల్స్‌కు చంద్రబాబే టీచర్' అంటూ వైఎస్ జగన్ చురకలు అంటించారు. నిరుద్యోగ భృతి కింద రూ.3 వేలు ఇస్తామన్నారు. ఏమైంది?. రెండేళ్లలో ఒక్కొక్కరికి రూ. 72 వేలు ఇవ్వాలి ఏమైంది?. ఆడబిడ్డ నిధి కింద ప్రతినెలా రూ. 1500 ఇస్తామన్నారు. రెండేళ్లలో రూ.18 వేలు ఇవ్వాలి.. ఇచ్చారా?. బీసీలకు 50ఏళ్లకే పెన్షన్ అన్నారు.. ఇచ్చారా?. చంద్రబాబు ఈ-క్రాప్ వ్యవస్థను భ్రష్టుపట్టించారని అంటూ వైఎస్ జగన్ ధ్వజమెత్తారు. ఏపీసీఎస్‌వోతో మేం ఒకటినే జీతాలు ఇచ్చేలా చేశామని.. చంద్రబాబు హయాంలో ఏపీసీవోఎస్‌ను నీరుగార్చారంటూ దుయ్యబట్టారు. ఏపీసీవోఎస్‌లో రెండు, మూడు నెలలకు కూడా జీతాలు లేవు. ఐదు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయి. కేవలం ఒక డీఏ మాత్రమే ఇచ్చారు. ఒక డీఏ కూడా వాయిదాల్లో ఇస్తారంట. రిటైర్డ్ అయ్యాక ఎరియర్స్ ఇస్తామన్నది బాబు ప్రభుత్వమే. ఎన్నికల్లో ఇచ్చిన పీఆర్సీ హామీ ఇప్పటికీ లేదని అంటూ వైఎస్ జగన్ మండిపడ్డారు. పీఆర్సీ ఛైర్మన్ కూడా లేడు. జీతాలు పెరగొద్దని పీఆర్సీ ఛైర్మన్‌ను నియమించలేదు. పీఆర్సీ లేదు.. ఐఆర్ లేదు. ప్రభుత్వ ఉద్యోగులకు రూ.31 వేల కోట్లు బకాయిలు ఉన్నాయని వైఎస్ జగన్ ధ్వజమెత్తారు.

# అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి

**గెజిట్ విడుదల చేయడంపై మంత్రి హర్షం**

**రాయచోటిలో భారీ ర్యాలీ నిర్వహించిన మండిపల్లి**



**రాయచోటి,డిసెంబరు4(నినాదం):** అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటిని కొనసాగిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. రాయచోటిని జిల్లా ప్రధాన కేంద్రంగా కొనసాగిస్తూ ప్రభుత్వం గెజిట్ విడుదల చేయడాన్ని స్వాగతిస్తూ, ప్రైవేట్ విద్యాసంస్థల జేఏసీ ఆధ్వర్యంలో రాయచోటిలో భారీ కృతజ్ఞతా ర్యాలీ మరియు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి రాంప్రసాద్ రెడ్డి హాజరయ్యారు. టీడీపీ కార్యకర్తలు, విద్యార్థులు, వ్యాపారవేత్తలు, స్థానిక ప్రజలతో కలిసి చెక్‌పోస్ట్ శివాలయం నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో జరిగిన కృతజ్ఞతాభినందన సభలో పాల్గొన్నారు. సభలో సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు మంత్రి రాంప్రసాద్ రెడ్డి గజమాలలు పెట్టి ఘనంగా సన్మానించారు. ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ సహకారంతో అన్నమయ్య జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని, రాయచోటి జిల్లా కేంద్రానికి అత్యంత అనువైన ప్రదేశం అని, నీటి సౌకర్యం మరియు మౌలిక వసతులు సమృద్ధిగా ఉన్నాయని, జిల్లా ఏర్పాటు కోసం సహకరించిన మంత్రివర్గ ఉపసమితికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. అలాగే ప్రైవేట్ విద్యాసంస్థల జేఏసీ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, ఏ రాజకీయ పార్టీ చేయలేని విధంగా, ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతాభినందన సభ నిర్వహించడం ఎంతో గొప్ప విషయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో ప్రజలు స్వచ్ఛందంగా హాజరవడం తమకు మరింత ఉత్సాహాన్నిచ్చిందని తెలిపారు. రాబోయే మూడున్నర సంవత్సరాల్లో సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ సహకారంతో రాయచోటిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలబెట్టేందుకు కృషి చేస్తానని మంత్రి రాంప్రసాద్ రెడ్డి హామీ ఇచ్చారు.

# అమరావతి రెండో విడత ల్యాండ్ పూలింగ్

**2500 ఎకరాలలో అంతర్జాతీయ స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు**

**యండ్రాయిలో గ్రామసభలో రైతులతో ముఖాముఖిలో నారాయణ**



**పల్నాడు,డిసెంబర్ 3(నినాదం):** అమరావతి కోసం రెండో విడత ల్యాండ్ పూలింగ్ ప్రక్రియ గురువారం ప్రారంభమైంది. ఇందులో భాగంగా అమరావతి మండలం యండ్రాయిలో గ్రామ సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారాయణ, ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పాల్గొన్నారు. రెండో విడతలో అమరావతి మండలంలో నాలుగు గ్రామాలకు చెందిన రైతుల నుంచి అధికారులు భూమిని సేకరించనున్నారు. ముందుగా యండ్రాయి గ్రామంలో ల్యాండ్ పూలింగ్ ప్రక్రియను అధికారులు మొదలు పెట్టారు. ఈ సందర్భంగా అమరావతి కోసం యండ్రాయి రైతు నంబూరి బలరాం 4 ఎకరాల భూమిని ఇచ్చారు. ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సమక్షంలో మంత్రి నారాయణకు పొలం పత్రాలను రైతు నంబూరి అందజేశారు. గత వైసీపీ ప్రభుత్వం గుత్తేదారులకు బిల్లులు చెల్లించకపోవడంతో రాజధాని నిర్మాణం ఆలస్యమైందని ఈ సందర్భంగా మంత్రి నారాయణ విమర్శించారు. గుత్తేదారులకు చెల్లించాల్సిన బకాయిలు ఇచ్చి మళ్లీ రాజధాని పనులు ప్రారంభించే సమయానికి వర్షాలు ముంచెత్తాయని తెలిపారు. అంతర్జాతీయ రాజధాని నిర్మాణంలో భాగంగా స్మార్ట్ ఇండస్ట్రీలు, ఇంటర్నేషనల్ విమానాశ్రయం, ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారని అన్నారు. రెండో విడతలో రైతులు ఇచ్చే 7000 పైగా ఎకరాల భూముల్లో 2500 ఎకరాలలో అంతర్జాతీయ స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు చేయనున్నామని వెల్లడించారు. గతంలో భూ సమీకరణ సమయంలో రాజధాని రైతుల విషయంలో అనుసరించిన విధానాన్నే ఇక్కడ కూడా అమలు చేస్తామని చెప్పారు. ట్రంకు రోడ్లు, ప్రధాన రహదారులను వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నాలుగు, ఆరు లైన్ల రహదారి నిర్మాణం చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందించామని.. ఇక్కడ కూడా ఏడాది కాలంలోనే స్పోర్ట్స్ సిటీ నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి నారాయణ పేర్కొన్నారు. భూ సమీకరణపై రైతుల అభిప్రాయాలను మంత్రి నారాయణతో పాటు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తెలుసుకున్నారు. అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు.

# సత్యసాయి ప్రశాంతి నిలయంలో వందేభారత్ స్టాప్



**అనంతపురం,డిసెంబర్ 3(నినాదం):** కలబురగి- బెంగళూరు -కల బురగి వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను ఇకపై సత్యసాయి ప్రశాంతి నిలయం రైల్వే స్టేషన్‌లోనూ నిలపనున్నట్లు రైల్వే అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ రైలును జనవరి 2వ తేదీ నుంచి ఎస్ఎస్ పీఎన్ స్టేషన్‌లో రెండు నిమిషాల సేపు స్టాపింగ్‌ను ఏర్పాటు చేసినట్లు వివరించారు. అలాగే ఈ రైలు వేళలను కూడా సవరించినట్లు తెలిపారు. కలబురగి-బెంగళూరు ఎక్స్‌ప్రెస్ (నం. 22231) ఉదయం 5-15 గంటలకు కలబురగిలో బయలుదేరి, మధ్యాహ్నం 2 గంటలకు బెంగళూరుకు చేరేది. ఇకపై ఈ రైలు ఉదయం 6-10 గంటలకు బయలుదేరుతుందన్నారు. దీని తిరుగు ప్రయాణపు రైలు (నం. 22232) బెంగళూరులో 15 నిమిషాలు ఆలస్యంగా బయలుదేరి, మునుపటి సమయం లోనే గమ్యస్థానానికి చేరుతుందన్నారు. ఇదేవిధంగా యశ్వంత పూర్-మచిలీపట్టణం ఎక్స్‌ప్రెస్ (నం. 17212) బెంగళూరులో జనవరి 1 నుంచి మధ్యాహ్నం 1-15 గంటలకు కాకుండా 12-45 గంటలకే బయలుదేరుతుందన్నారు. కానీ గమ్యస్థానానికి యథా ప్రకారంగానే చేరుతుందన్నారు. బెంగళూరు- భువనేశ్వర్ మధ్య నడిచే ప్రశాంతి ఎక్స్‌ప్రెస్ (నం. 18464)ను గిద్దలూరు స్టేషన్ నుంచి డోన్ స్టేషన్ వరకూ సమయాలను మార్పుచేసినట్లు తెలియజేశారు. ముంబై-కోయంబత్తూరు కుర్లా ఎక్స్‌ప్రెస్ (నం. 11013) జనవరి 1 నుంచి ధర్మవరం నుంచి ధర్మపురం స్టేషన్ వరకూ వేళలను స్వల్పంగా మార్పుచేసినట్లు వివరించారు.

# హిడ్మాది బూటకపు ఎన్‌కౌంటర్

**హిడ్మాది బూటకపు ఎన్‌కౌంటర్**

**హిడ్మాతో పాటు శంకర్‌లకు చిత్రహింసలు**

**చికిత్స కోసం విజయవాడకు వెళితే పట్టుకుని కాల్చివేత**

**విశాఖపట్టణం,డిసెంబరు4(నినాదం):** మావోయిస్టు కీలక నేత హిడ్మా ఎన్‌కౌంటర్‌పై మావోయిస్టు పార్టీ మరో సంచలన లేఖను విడుదల చేసింది. హిడ్మాది పూర్తిగా బూటకపు ఎన్‌కౌంటర్ అంటూ దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ప్రతినిధి వికల్ప్ పేరుతో లేఖ విడుదలైంది. హిడ్మాతో పాటు శంకర్లను పట్టుకుని చిత్రహింసలు పెట్టి చంపేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీకి చెందిన కొందరు కలప వ్యాపారుల ద్రోహం వల్లనే వీళ్ళు దొరికిపోయారని మండిపడ్డారు. అనారోగ్యంతో ఉన్న హిడ్మా, శంకర్లు చికిత్స కోసం విజయవాడకు వెళ్లినట్లు చెప్పారు. కలప వ్యాపారులతో కలిసి విజయవాడకు వెళితే వాళ్ళని పట్టుకున్నారన్నారు. వారం రోజుల పాటు చిత్రహింసలకు గురిచేసి ఆంధ్రా పోలీసులు చంపేశారని ఆరోపించారు. హిడ్మా, శంకర్ల ఎన్‌కౌంటర్లపై సమగ్ర దర్యాప్తు చేయాలని దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ప్రతినిధి వికల్ప్ లేఖలో స్పష్టం చేశారు. కాగా.. గత నెలలో (నవంబర్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో రెండు భారీ ఎన్‌కౌంటర్లు జరిగిన విషయం తెలిసిందే. నవంబర్ 18న జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావో కీలక నేత హిడ్మాతో పాటు ఆయన భార్య, పలువురు అనుచరులు హతమవ్వగా, నవంబర్ 19న జరిగిన ఎన్‌కౌంటర్‌లో కామ్రేడ్ శంకర్ సహా ఆరుగురు మృతి చెందారు. ఈ రెండు ఎన్‌కౌంటర్లలో మొత్తం 13 మంది మావోయిస్టులు హతమయ్యారు. అలాగే ఘటనా స్థలంలో దొరికిన డైరీలోని సమాచారం ఆధారంగా ఏపీలోని పలు జిల్లాల్లో పోలీసులు తనిఖీలు చేసి దాదాపు 50 మంది మావోయిస్టులను పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు తరలించారు.



## క్వాంటం సిటీగా హైదరాబాద్

లాంటి ఆవిష్కరణలు ప్రపంచం రూపురేఖలు మార్చాయన్నారు. అదే తరహాలో రాబోయే రోజుల్లో క్వాంటం టెక్నాలజీ కూడా అనేక మార్పులకు శ్రీకారం చుట్టబోతుందన్నారు. ఏఐ, క్వాంటం టెక్నాలజీ తదితర కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్ లో తెలంగాణను గ్లోబల్ లీడర్ గా మార్చేలా పకడ్బందీ ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. "లాంగ్ టర్మ్ క్వాంటం స్ట్రాటజీ"లో భాగంగా రీసెర్చ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, సైబర్ సెక్యూరిటీ, లైఫ్ సైన్సెస్ యాక్సిలరేషన్, టాలెంట్ పైప్‌లైన్ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. క్వాంటం సెన్సింగ్, సెక్యూరిటీ, కమ్యూనికేషన్, క్వాంటం కంప్యూటింగ్ లో ఆర్అండ్ డీ, ఇన్నోవేషన్స్ ను ప్రోత్సహించేలా రూపొందించిన ఈ పాలసీ దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఒక రోల్ మోడల్ గా నిలుస్తుందన్నారు. ఇది కేవలం తమ ప్రభుత్వం రూపొందించిన ఒక పాలసీ మాత్రమే కాదని, క్వాంటం టెక్నాలజీలో దేశానికి దిశా నిర్దేశం చేసే "డైరెక్షన్" అని అన్నారు. ఈ టెక్నాలజీ లో దేశానికి ఒక బెంచ్ మార్క్ సెట్ చేసేలా ప్రత్యేకంగా "సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్"కు కూడా శ్రీకారం చుట్టామన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి స్టార్టప్స్, కొత్త ఆలోచనలకు భరోసానిచ్చేలా "ఫండ్స్ ఆఫ్ ఫండ్స్"ను ప్రారంభించబోతున్నట్లు చెప్పారు. "ఇండస్ట్రీ డే" పేరిట ప్రతి వారంలో ఒకరోజు అధికారులు, ప్రతి నెలలో ఒక రోజు సంబంధిత మంత్రి పారిశ్రామికవేత్తలతో ప్రత్యేకంగా సమావేశమవుతారన్నారు. పరిశ్రమలు ఎదుర్కొంటున్న సవాళ్లు, పరిష్కార మార్గాలు, రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం అనుసరించాల్సిన వ్యూహాలపై సలహాలు, సూచనలు స్వీకరిస్తారన్నారు. కార్యక్రమంలో నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం, మెంబర్ డా. వీకే సారస్వత్, దేబ్ జానీ ఘోష్, స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బీజాపూర్ ఎన్‌కౌంటర్‌లో 18మంది మృతి

**రాయపూర్,డిసెంబరు4(నినాదం):**

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్`దంతెవాడ సరిహద్దు అడవుల్లో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య భీకర ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఘటనలో 9 మంది మహిళలతో సహా మొత్తం 18 మంది మావోయిస్టులు మృతి చెందినట్టు బస్తర్ ఐజీ సుందర్ రాజ్ తెలిపారు. బీజాపూర్‌లో డీఐజీ కమలోచన్ కశ్యప్, ఎస్పీ జితేంద్ర కుమార్ యాదవ్‌తో కలిసి ఎన్‌కౌంటర్ వివరాలను గురువారం వెల్లడిరచారు. ఎన్‌కౌంటర్ నుంచి ప్రాణాలతో బయటపడిన మావోయిస్టులు త్వరగా లొంగిపోతే మంచిదని, లేకుంటే ప్రాణాలు పోగొట్టుకోవాల్సిన పరిస్థితి ఉంటుందని హెచ్చరించారు. కాల్పుల్లో మృతి చెందిన వారిపై రూ.1.3 కోట్ల రివార్డు ఉందని చెప్పారు. మృతుల్లో మావోయిస్టు పీఎల్జీ రెండో బెటాలియన్ కమాండర్ వెల్ల మోడియంతో పాటు కంపెనీ నెంబర్ 2, 7లకు చెందిన కీలక మావోయిస్టులు.. రైను ఓఎం, సన్ను అవలం, నందా మీడియం, లాలు, రాజు పూణెం, రమేష్ కవాసి, లక్ష్మి తాటి, బండి, మద్వి, సుకీ లేఖం, సోమ్డి కుంజం, చందు కుర్సం, మాసే, రీనా మార్కం, సోనీ మద్వి, సంగీత పద్దంగా గుర్తించామన్నారు. మరో ఇద్దరిని గుర్తించాల్సి ఉందని తెలిపారు. బస్తర్ పరిధిలో గత 19 నెలల్లో వివిధ ఎన్‌కౌంటర్లలో 469 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు ఐజీ వివరించారు. మావోయిస్టులు లొంగిపోకుంటే భద్రతా దళాలను ఎదురుకోవాల్సి ఉంటుందని తీవ్రం హెచ్చరించారు.

## పంచాయితీ రిజర్వేషన్లపై జోక్యం చేసుకోం

ఎస్సీ, ఎస్టీ జనాభా లేని చోట కూడా ఆయా కులాలకు వార్డుమెంబర్లు, సర్పంచి రిజర్వేషన్లు కేటాయించారన్న పిటిషనర్లు కోర్టు దృష్టికి తెచ్చారు. 2011 జనాభా లెక్కల ప్రకారం సర్పంచి రిజర్వేషన్లు కేటాయించడం వల్ల తప్పులు దొర్లాయని తెలిపారు. రిజర్వేషన్లు కేటాయించిన చోట సంబంధిత కులానికి చెందిన వ్యక్తులు లేకపోతే ఎన్నికల నిర్వహించబోమని ఎన్నికల సంఘం కోర్టుకు తెలిపింది. ఎస్ఈసీ వాదనను రికార్డు చేసుకున్న హైకోర్టు.. పిటిషన్లపై విచారణ ముగించింది.

## సుప్రీంలో రాహుల్‌కి ఊరట

జస్టిస్ సతీష్ చంద్రలతో కూడిన ధర్మాసనం విచారణకు స్వీకరించింది. ఈ అంశాన్ని వివరంగా విచారిస్తామని తెలిపింది. 2022లో చేపట్టిన భారత్ జోడోయాత్రలో రాహుల్‌గాంధీ భారత సైన్యంపై అవమానకరమైన వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలపై ఫిర్యాదుదారు ఉదరు శంకర్ శ్రీవాస్తవ పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో ట్రయల్ కోర్టు సమన్లు జారీ చేయడాన్ని సవాలు చేస్తూ రాహుల్‌గాంధీ దాఖలు చేసిన పిటిషన్‌ను అలహాబాద్ హైకోర్టు మే 29న కొట్టివేసింది. దీంతో ఈ ఉత్తర్వులపై రాహుల్ గాంధీ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ ఏడాది ఆగస్టు 4న రాహుల్ గాంధీ పిటిషన్‌ను విచారించిన సుప్రీంకోర్టు ధర్మాసనం.. తదుపరి విచారణ తేదీ వరకు స్టే విధించింది.

## ఉద్యోగాల పేరిట ఎర

**హైదరాబాద్, నినాదం:**

నిరుద్యోగులే వారి టార్గెట్.. విదేశాల్లో మంచి ఉద్యోగం అని చెబుతారు.. లక్షల్లో జీతం, అన్ని రకాల సౌకర్యాలుంటాయని నమ్మబలుకుతారు..విదేశాలకు పంపిస్తారు.. విదేశాల్లో ఉద్యోగం అని ఎన్నో ఆశలతో వెళ్లిన నిరుద్యోగులకు చేయకూడని పనులన్నీ చేయిస్తారు. విదేశీ ఉద్యోగం పేరుతో సైబర్ క్రైమ్‌కాల్ సెంటర్లకు నిరుద్యోగ యువతను పంపుతున్న మోసగాళ్ల ముఠా గుట్టు రట్టు అయింది. నిరుద్యోగ యువతను ఆకర్షించి మోసాలకు పాల్పడుగున్న సైబర్ క్రైం ఏజెంట్ల గ్యాంగ్ ను పోలీసులు పట్టుకున్నారు. విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి అక్కడ సైబర్ క్రైం చేయిస్తున్న ఏజెంట్ల గ్యాంగ్ ను సైబర్ సెక్యూరిటీ బ్యూరో పోలీసులు వలపన్ని పట్టుకున్నారు. ఉద్యోగాల పేరుతో యువతను మియన్మార్, థాయ్‌లాండ్‌కు తరలిస్తున్న హైదరాబాద్, విశాఖపట్నం, మైసూర్ కు చెందిన ఐదుగురు వ్యక్తులను అరెస్ట్ చేశారు. సైబర్ నేరాలకు సంబంధించి ఈ గ్యాంగ్ పై పలు కేసులు నమోదు చేశారు. విదేశీ ఉద్యోగాల పేరుతో పొంచివున్న ప్రమాదంపై యువత జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.

## సైబర్ నేరగాళ్ల షాక్

**పోలీస్ కమిషనరేట్ వెబ్‌సైట్లు హ్యాక్**

వీటిలోకి మాల్‌వేర్ చొరబడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. వెబ్‌సైట్లను క్లిక్ చేస్తే అధికారిక సమాచారానికి బదులుగా గేమింగ్ సైట్లకు రీడైరెక్ట్ అవుతున్నట్లు గుర్తించారు. దీంతో సర్వర్లను డౌన్ చేసి వాటిని నిర్వహిస్తున్న ఎన్ఐసీకి సమాచారం అందించారు. సమస్యను పరిష్కరించేందుకు రెండు కమిషనరేట్లలోని ఐటీ బృందాలు యత్నిస్తున్నాయి. వెబ్‌సైట్ల పునరుద్ధరణకు ఎన్ఐసీ పర్యవేక్షణలో ప్రతినిధులు పనిచేస్తున్నారు. రెండు కమిషనరేట్ల పోలీస్ సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ చేస్తున్నారు. మళ్లీ హ్యాకింగ్ కాకుండా అధునాతన ఫైర్‌వాల్స్ ఆడిట్ చేస్తున్నారు. ఆడిహ్యాకింగ్‌కు కారణమైన ముఠాలను గుర్తించేందుకు సైబర్ క్రైమ్‌పోలీసులతో సమన్వయం చేస్తూ సర్వర్‌ల భద్రతను బలోపేతం చేసే పనిలో నిమగ్నమయ్యారు. కాగా, ఇదే తరహాలో పలు ప్రభుత్వ శాఖల వెబ్‌సైట్లు కూడా హ్యాక్ అయినట్లు సమాచారం. ఇప్పటికే డార్క్ వెబ్‌లో 22 వెబ్‌సైట్లకు సంబంధించిన సమాచారం అందుబాటులో ఉందని సైబర్ నిపులు చెబుతున్నారు.

# గ్యారంటీ ప్రజాపాలన



**గ్యాస్ బండ భారం నుంచి విముక్తి**

పేదింటి మహిళలకు గ్యాస్ ఖర్చులు తగ్గించేందుకు ప్రభుత్వం సబ్సీడీ గ్యాస్ పథకాన్ని ప్రారంభించింది. రూ. 500 లకే గ్యాస్ సిలిండర్ను అందిస్తుంది. మిగతా మొత్తాన్ని ప్రభుత్వమే భరిస్తోంది. ఇప్పటివరకు రాష్ట్రంలో 42.90 లక్షల కుటుంబాలు గ్యాస్ సబ్సిడీతో లబ్ధి పొందుతున్నారు. వీరి పేరిట చెల్లించాల్సిన దాదాపు రూ.700 కోట్ల సబ్సిడీని ప్రభుత్వమే భరిస్తోంది. అంతమేరకు నెలనెలా భారం తగ్గి సదరు పొగు చేసుకున్న డబ్బులను కుటుంబ అవసరాలకు వినియోగించుకుంటున్నారు.

**పేదలకు 200 యూనిట్ల ఫ్రీ కరెంట్**

అర్హులైన పేద కుటుంబాలకు ఉచిత గృహ విద్యుత్తును అందించే గృహ జ్యోతి పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది. 200 యూనిట్లలోపు విద్యుత్తు వాడే గృహ వినియోగదారులందరికీ జీరో బిల్లులు జారీ చేసింది. దీంతో దాదాపు 52.28 లక్షల కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గింది. ఈ పథకం ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు దాదాపు రూ. 3438 కోట్ల సబ్సిడీని ప్రభుత్వం విడుదల చేసింది.

**రైతు భరోసా పెట్టుబడి సాయం**

తెలంగాణ రైతులు దేశానికే ఆదర్శంగా ఉండేలా ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంది. రైతుల సంక్షేమానికి, వ్యవసాయ పురోగతికి భారీ పథకాలు అమలు చేసింది. ఎకరానికి రూ.12 వేల చొప్పున రాష్ట్రంలోని రైతులందరికీ రైతు భరోసా నిధులు పంపిణీ పంపిణీ చేసింది. మొత్తం 1,57,51,000 ఎకరాలకు 69,86,548 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో ఈ నిధులు జమ చేసింది. ఈ ఏడాది వానాకాలం పంటలకు రికార్డు వేగంతో రైతు భరోసా నిధులు పంపిణీ చేసింది. గతంలో ఎన్నడూ లేనంత వేగంగా కేవలం 9 రోజుల్లోనే రూ.8744 కోట్లు జమ చేసింది.

**రైతు కూలీలకు ఆత్మీయ భరోసా**

తెలంగాణ ప్రభుత్వం భూమిలేని వ్యవసాయ కూలీలకు ఏటా రూ.12వేలు ఆర్థిక సహాయం అందించే 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పథకం కింద, లబ్ధిదారుల ఖాతాల్లో రెండు విడతల్లో రూ.6,000 చొప్పున డబ్బు జమ చేసింది. 2025 జనవరి 26 నుంచి ఈ పథకం అమల్లోకి వచ్చింది.

**సన్న వడ్లకు రూ. 500 బోనస్**

సన్న ధాన్యం పండించే రైతులను ప్రోత్సహించేందుకు ప్రతి క్వింటాల్ కు రూ. 500 అదనంగా బోనస్ రూపంలో ప్రభుత్వం అందిస్తుంది. కొనుగోలు కేంద్రాల్లో సన్న వడ్లు అమ్మిన రైతులకు మద్దతు ధరకు అదనంగా బోనస్ చెల్లించింది. దీంతో రాష్ట్రంలో సన్నరకాల వరిసాగు విస్తీర్ణం పెరిగింది. ఈ సీజన్లో ఇప్పటికే సన్నాలు అమ్మిన రైతులకు రూ.314 కోట్ల బోనస్ చెల్లించింది.

**రూ.2 లక్షల రైతు రుణమాఫీ**

తెలంగాణ ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్రం చేయని సాహసోపేత నిర్ణయం తీసుకుంది. రైతులకు ఒకేసారి రూ.2 లక్షల లోపు పంట రుణాలను మాఫీ చేసింది. ఏకంగా 25.35 లక్షల మంది రైతు కుటుంబాలను రుణ విముక్తులను చేసింది. తొలి ఏడాదిలోనే రూ.20616 కోట్ల రుణమాఫీ చేసింది.

**ఇందిరమ్మ ఇండ్లు**

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చేపట్టకుండా గత ప్రభుత్వం కేవలం గొప్పలు మాత్రమే చెప్పుకుని కాలం వెల్లదీసింది. కానీ ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమల్లోకి తెచ్చింది. లబ్ధిదారుల ఎంపికను పారదర్శకంగా చేపడుతుంది. ఇండ్లు మంజూరైన వారికి మహిళ సంఘాల ద్వారా రుణ సౌకర్యం కల్పిస్తున్నారు. ఫలితంగా లబ్ధిదారులు తమ ఇండ్ల నిర్మాణాలను శరవేగంగా చేపడుతున్నారు. నిధులను నేరుగా దశలవారీగా లబ్ధిదారుల ఖాతాల్లో వేస్తుండటంతో నిర్మాణాలు పుంజుకుంటున్నాయి. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఏండ్ల నుంచి కలలగన్న తమ సొంత ఇండ్లలోకి గృహ ప్రవేశాలు చేస్తున్నారు. ఈ పథకం ద్వారా ఈ ఏడాది ప్రతి శాసన సభా నియోజకవర్గానికి 3,500 చొప్పున రూ. 22,500 కోట్లతో 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటికే మూడు లక్షలకు పైగా ఇండ్లు వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయి. ఇండ్లకు రూ. 3,200 కోట్లకు పైగా నిధులు ప్రభుత్వం విడుదల చేసింది. ఏళ్ల తరబడి అడవుల్లో ఉంటూ గూడు సరిగాలేని ఐటీడీఏల్లోనూ ఇందిరమ్మ సొంతింటి కలలు నెరవేరాయి. చెంచులు నివసించే ఉట్నూరు, భద్రాచలం, మున్ననూర్, ఏటూరు నాగారంలోని నాలుగు సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థల పరిధిలోని 10 వేల మంది చెంచులకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయటం చారిత్రాత్మక నిర్ణయం.

**రూ. 10 లక్షలకు ఆరోగ్య శ్రీ పెంపు**

గత ప్రభుత్వం ఆరోగ్య శ్రీ పథకానికి సరైన నిధులు విడుదల చేయకపోవడంతో పేదల ఆరోగ్య సేవలకు అంతరాయం వాటిల్లింది. వీటన్నింటిని పరిగణలోకి తీసుకున్న ప్రజా ప్రభుత్వం పేదల ఆరోగ్యానికి భరోసా ఇచ్చేందుకు సంకల్పించింది. ఆరోగ్య శ్రీ పరిధిని రూ. 10 లక్షలకు పెంచింది. దీంతో పేద, మధ్య తరగతి కుటుంబాలు ధైర్యంగా కార్పొరేట్ హాస్పిటల్స్ లో వైద్యం చేయించుకోగలుగుతున్నాయి. ఆరోగ్య శ్రీ పథకం ద్వారా గుర్తించిన 1835 రకాల జబ్బులకు వైద్యం చేయించుకునే వెసులబాటు ప్రభుత్వం కల్పించింది. గుండె, కాలేయం, కిడ్నీ జబ్బులు, అవయవ మార్పిడి లాంటి ఖరీదైన చికిత్సలు ఇప్పుడు పేదలకు అందుబాటులోకి వచ్చాయంటే ప్రజా పాలన వల్లనే సాధ్యమైంది. మునుపటిలా వైద్యం కోసం బాధితులు ఎక్కువ సమయం నిరీక్షించకుండానే దరఖాస్తు చేసుకున్న 24 గంటల్లోపే ఆరోగ్య శ్రీ ట్రస్టు ద్వారా ఆమోదం పొందే వ్యవస్థను తయారు చేశారు.

**ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్కూల్స్ :**

అంతర్జాతీయ ప్రమాణాలతో పేద విద్యార్థులకు నాణ్యమైన, ఉచిత విద్యను అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేస్తుంది. ప్రస్తుతం 78 పాఠశాలలు నిర్మాణ దశలో ఉన్నాయి. వీటికి ప్రభుత్వం రూ.15600 కోట్ల బడ్జెట్ కేటాయించింది.

## భారత్ చేరుకున్న రష్యా అధ్యక్షుడు పుతిన్

**న్యూఢిల్లీ, నినాదం:**

రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత్‌కు చేరుకున్నారు. ఢిల్లీ సమీపంలోని ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో దిగిన ఆయనకు ప్రధాని మోదీ స్వయంగా స్వాగతం పలికారు. అనంతరం అక్కడి నుంచి ఇద్దరు నేతలు ఒకే కారులో ప్రధాని అధికారిక నివాసానికి ప్రయాణమయ్యారు. ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత తొలిసారిగా రెండు రోజుల పాటు ఇండియా పర్యటనకు వచ్చారు. ప్రధాని నరేంద్రమోడీ ఆయనను స్వయంగా ఎయిర్ పోర్ట్‌లో స్వాగతించారు. పుతిన్ 23వ ఇండియా`రష్యా శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్నారు. రెండు దేశాల మధ్య రక్షణ, వాణిజ్య రంగాలలో పలు కీలక ఒప్పందాలు జరిగే అవకాశం ఉంది. ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభానికి కొన్ని నెలల ముందు 2021 డిసెంబరులో పుతిన్ చివరిసారి ఢిల్లీలో పర్యటించారు. ఆ తర్వాత ఆయన మన దేశానికి రావడం ఇదే తొలిసారి. రష్యా చమురు కొనుగోలు చేస్తోందన్న కారణంతో భారత్‌పై అమెరికా అదనపు సుంకాలు అమలు చేస్తున్న వేళ ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. పుతిన్ కు ప్రధాని మోదీ ప్రైవేటు విందు ఇవ్వనున్నట్లు సమాచారం. శుక్రవారం ఇరునేతలు ఇండియా`రష్యా 23వ వార్షిక శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పలు రక్షణ, వాణి జ్య ఒప్పందాలు కుదిరే అవకాశం ఉంది. భారత్‌తో సంబంధాలు, సహకారాన్ని మరింత పెంపొందించుకోవడానికి రష్యా ఎదురు చూస్తోందని పుతిన్ ఇప్పటికే తెలిపారు. ఇంధనం, పరిశ్రమలు, అంతరిక్షం తదితర రంగాల్లో అనేక ఉమ్మడి ప్రాజెక్టులు పూర్తి చేసుకోవడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. భారత్ నుంచి దిగుమతులు మరింత పెంచుకునే అంశంపైనా చర్చలు జరపనున్నట్లు వెల్లడిరచారు. గురువారం వ్లాదిమిర్ పుతిన్ పాలం వైమానిక దళ స్టేషన్‌లో దిగగా ప్రధాని మోదీ ఆయనకు స్వాగతం పలికారు. శుక్రవారం ఉదయం 11.00: పుతిన్ రాష్ట్రపతిని కలిసేందుకు రాష్ట్రపతి భవన్‌కు వెళతారు. ఉదయం 11.30కు రాజ్‌ఘాట్ వద్ద నివాళి అర్పిస్తారు.ఉదయం 11.50: నరేంద్ర మోదీతో సమావేశం.మధ్యాహ్నం 1.50: హైదరాబాద్ హౌస్‌లో సంయుక్త విలేకరుల సమావేశం ఉంటుంది. సాయంత్రం 7.00 గంటలు: పుతిన్ రాష్ట్రపతి భవన్‌కు వెళ్లి రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో సమావేశం అవుతారు.రాత్రి 9.00 గంటలకుఆయన తన పర్యటనను ముగించుకుని భారతదేశం నుండి బయలుదేరుతారు. పుతిన పర్యటన సందర్భంగా ఢల్లీలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఎయిర్‌పోర్టు నిర్మించి.. పరిశ్రమలు రప్పిస్తాం

**ఆదిలాబాద్,డిసెంబరు4(నినాదం):**

ఆదిలాబాద్ జిల్లాకు సిఎం రేవంత్ రెడ్డి వరాల జల్లు ప్రకటించారు. ఎయిర్ పోర్టు, యూనివర్సిటీ, తుమ్మడిహట్టి ద్వారా నీళ్లు తీసుకొచ్చే బాధ్యత తనలదని ప్రకటించారు. ఈ క్రమంలో ఎయిర్‌పోర్టుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన చేశారు. ఏడాదిలోపు ఆదిలాబాద్‌లో ఎయిర్‌పోర్టు పనులు ప్రారంభిస్తామని వ్యాఖ్యానించారు. వరంగల్‌తో పాటు ఆదిలాబాద్‌కు అన్ని రకాల వసతులతో కూడిన ఎయిర్‌పోర్టు ఉండాల్సిందేనని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇక్కడ ఎయిర్‌పోర్టు వస్తే ఆదిలాబాద్‌కు పరిశ్రమలు వస్తాయని పేర్కొన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. ఎర్రబస్సే కాదని.. ఆదిలాబాద్‌కు ఎయిర్ బస్సు కూడా తీసుకు వస్తామని చెప్పుకొచ్చారు. ఆదిలాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో సీఎం పాల్గొన్నారు. అనంతరం ప్రసంగించారు. ఆదిలాబాద్ అభివృద్ధి బాధ్యత నేనే తీసుకుంటానని చెప్పుకొచ్చారు. ఎర్రబస్సు రావడమే కష్టమనుకున్న ఆదిలాబాద్‌లో ఎయిర్ బస్‌ను దించి.. పరిశ్రమలు తీసుకొచ్చే బాధ్యత ప్రజా ప్రభుత్వం తీసుకుంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఏడాది తిరిగేలోపు ఆదిలాబాద్‌లో విమానాశ్రయం నిర్మాణ పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ఆదిలాబాద్‌లో ముఖ్యమంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా రూ.18.7 కోట్ల విలువైన అభివృద్ధిపనులకు శంకుస్థాపన చేసిన అనంతరం స్థానిక ఇందిరా ప్రియదర్శిని మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. రెండేళ్ల క్రితం ఓటును ఆయుధంగా మార్చి నిరంకుశ ప్రభుత్వాన్ని సాగనంపారు. ప్రజలు తెచ్చుకున్న ప్రజా ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకుంటోంది. సంక్షేమం`అభివృద్ధి రెండుకళ్లుగా భావిస్తూ ముందుకెళ్తున్నాం. రెండేళ్లుగా ఒక్క రోజు కూడా సెలవు తీసుకోకుండా పనిచేస్తున్నా. వర్సిటీ ఎక్కడ కట్టాలో స్థానిక నేతలంతా కలిసి ఒక నిర్ణయానికి రావాలని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి. ఇంద్రవెల్లిలో యూనివర్సిటీ కడితే బాగుంటుందని తన భావన అని తెలిపారు. అనుమతి మాత్రమే తనదని.. ఎక్కడ కట్టాలో నిర్ణయం మీదేనని చెప్పుకొచ్చారు. ఏడాదిలో 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని అన్నారు. రాబోయే రోజుల్లో మరో 40 వేల ఉద్యోగాలు ఇస్తామని స్పష్టం చేశారు. మన యువత ఐఏఎస్, ఐపీఎస్‌లు అయినప్పుడే తనకు సంతోషమని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. బాగా చదువుకుని తెలంగాణ ఖ్యాతిని దశదిశలా చాటాలన్నారు.

## బండ సురేందర్ రెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలి

**సురేందర్ రెడ్డి మరణం పార్టీకి తీలని లోటు..**
**సంతాప సభకు హాజరైన ఫార్వర్డ్ బ్యాక్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి దేవరాజన్...**

**హైదరాబాద్, ప్రతినిధి:**

ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండ సురేందర్ రెడ్డి ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతిచెందగా. గురువారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో (ఐలమ్మ ప్రాంగణం) లో వామపక్ష పార్టీలతో కలిసి ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ నాయకులు ఘనంగా సంతాప సభ నిర్వహించారు..ఈ కార్యక్రమానికి ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ సెంటర్ కమిటీ సభ్యుడు,రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి జోజి రెడ్డి సభా అధ్యక్షతగా వ్యవహరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ దేవరాజన్, తెలంగాణ రాష్ట్ర వామపక్ష నాయకులతో కలిసి సభను ఉద్దేశించి ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ దేవరాజన్ మాట్లాడుతూ ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండ సురేందర్ రెడ్డి మృతి పార్టీకి తీరని లోటు అని అన్నారు.బండ సురేందర్ రెడ్డి రెండు దశాబ్ద కాలంగా పార్టీ నిర్మాణానికి ఎంతో కృషి చేశారని సురేందర్ రెడ్డి ఆశయ సాధనకై నిరంతరం కృషి చేయాలని రాష్ట్ర కమిటీకి ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నేతలకు పిలుపునిచ్చారు. ఇదే సుందరయ్య విజ్ఞాన కేంద్ర వేదికగా పార్టీ జాతీయ మహాసభలు నిర్వహించడంలో సురేందర్ రెడ్డి ఎంతో కష్టపడ్డారని సురేందర్ రెడ్డి ఆశయ సాధనకు నిరంతరం కృషి చేస్తామని అన్నారు. భారతదేశంలో పేదరికంతో బాధపడుతున్న ప్రజల కోసం, ప్రజా సమస్యల ఎజెండగా భారతదేశం వ్యాప్తంగా నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కారం కోసం ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జాతీయస్థాయిలో అనేక పోరాటాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సుభాష్ చంద్రబోస్ ఆశయాలు సాధనకై తెలంగాణ రాష్ట్ర కమిటీ కూడా భవిష్యత్తులో ప్రజా సమస్యల పైన నిరంతరం ప్రజల్లో ఉంటూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ఈ దోపిడిని ప్రజలకు వవరిస్తూ నిరంతరం ప్రజల్లో ఉంటూ అనేక పోరాటాలు నిర్వహించాలని పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. కేంద్రంలో బిజెపి మోడీ ప్రభుత్వం ఎన్కౌంటర్ పేరుతో అనేక గిరిజన కుటుంబాలను చిత్ర హింస గురి చేస్తూ సంఘవిద్రవ శక్తుల ముద్ర వేస్తూ మావోయిస్టులను ఆపరేషన్ కగారు పేరుతో ఎన్కౌంటర్లు చేస్తున్నారని కమ్యూనిస్టు పార్టీలను ప్రజా సమస్యల పైన మాట్లాడకుండా చేస్తు




న్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి రానున్న రోజుల్లో ప్రజలే సరైన రీతిలో గుణపాఠం చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ,సి.పి.ఐ (యు) రాష్ట్ర కార్యదర్శి జె.వి చలపతి,సి.పి.ఐ (ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి,ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి జోజి రెడ్డి,
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.వి. సుందర రామరాజు,సి.పి.ఐ (ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి, అన్వేష్,ఎస్.యు.సి.ఐ (సి) రాష్ట్ర కార్యదర్శి,సి హెచ్.మురహరి,
సి.పి.ఐ (ఎం.ఎల్) రాష్ట్ర కార్యదర్శి,సి.పి.ఐ (ఎం.ఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి,ప్రసాద్
ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్యాక్ పార్టీ రాష్ట్ర నేతలు ఆర్ వి ప్రసాద్, కోమటిరెడ్డి తేజ్ దీప్ రెడ్డి,దయానంద్, తదితరులు పాల్గొన్నారు




## హిల్ట్ పాలసీ పేరుతో కాంగ్రెస్ భారీ భూ కుంభకోసం

కూడా పోతాయనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు.పరిశ్రమలు వద్దు అంటూ అపార్ట్‌మెంట్లు, విల్లాలు, కమర్షియల్ కాంప్లెక్సులు కట్టుకోమని పారిశ్రామిక భూములను ఇస్తున్నదని ధ్వజమెత్తారు. పారిశ్రామిక భూముల బదలాయింపుపై కేటీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ నిజనిర్ధారణ బృందం జీడిమెట్ల ఇండస్ట్రియల్ పార్క్‌లో పర్యటించింది. ఈ సందర్భంగా హమాలీలతో మాట్లాడారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వం చెబుతున్నట్లు అవి ప్రైవేటు వ్యక్తుల భూములు కావని, ప్రైవేట్ వ్యక్తులకు ప్రజలు, ప్రభుత్వం ఇచ్చిన భూములన్నారు. అందులో కేవలం పరిశ్రమలు పెట్టి ఉపాధి కల్పించాలన్న నిబంధనలతోనే ఆ భూములను ఇచ్చారని గుర్తుచేశారు. మార్కెట్‌లో గజం ధర లక్షన్నర రూపాయలు పలుకుతుంటే ప్రభుత్వం మాత్రం కేవలం రూ.4000కు ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్తున్నదని విమర్శించారు. హైదరాబాద్ నగరంలో ఇండ్లకు, పాఠశాలలు, దవాఖానలు, చివరికి స్మశానాలకు స్థలం లేదు.. కానీ ప్రైవేట్ వ్యక్తులకు 9300 ఎకరాల భూమిని ప్రభుత్వం అప్పనంగా ఇస్తామంటున్నదని మండిపడ్డారు. ఈ 9300 ఎకరాల భూములను తిరిగి వెనక్కి తీసుకొని అక్కడ కాంగ్రెస్ చెప్తున్న ఇందిరమ్మ ఇండ్లు, యంగ్ ఇండియా స్కూళ్లు, హాస్పిటళ్లు కట్టాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో స్థలం లేదని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటిదాకా ఒక్క ఇందిరమ్మ ఇల్లు కూడా కట్టలేదన్నారు. ఇక్కడ ఉన్న కంపెనీలు తరలి వెళ్తే హైదరాబాద్ నగరంలో వాటిపైన ఆధారపడిన లక్షల మంది ఉపాధి పోతుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఈ కుంభకోణాన్ని ప్రజలకు వివరించేందుకే పారిశ్రామిక వాడల్లో పర్యటిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రైవేట్ వ్యక్తులకు ఇస్తున్న భూముల ధర నిర్ధారణ, దాని వెనుక ఉన్న అసలు నిజాలు నిర్ధారణ జరగాలన్న ఉద్దేశంతోనే ఈ పర్యటనలు చేస్తున్నామని వెల్లడిరచారు. ఈ అంశాన్ని బీఆర్ఎస్ ఇక్కడితో వదిలిపెట్టదని, కాంగ్రెస్ పార్టీ హిల్ట్ పాలసీ కుంభకోణంపై త్వరలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. జీడిమెట్ల ప్రాంతంలో గజానికి మార్కెట్ ధర లక్ష రూపాయలుగా ఉంది. కానీ ప్రభుత్వం మాత్రం కేవలం రూ.4000కే భూమిని పూర్తిగా ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెడతామని చెబుతున్నదని విమర్శించారు. ఇది కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుంభకోణానికి ఇది నిదర్శనమన్నారు. భూముల దోపిడీ ఆర్నెళ్లుగా జరుగుతున్నదని, పాలసీ ఇప్పుడు బయటకు వచ్చిందని చెప్పారు. ప్రభుత్వం చేస్తున్న భూదోపిడీని కార్మిక సంఘాలు అడ్డుకోవలన్నారు.

# రెండేళ్లుగా నీళ్లు తాగని మహిళ..

## ఆమె చెప్పిన కారణం తెలిస్తే అవాక్కవడం పక్కా..

మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే నీరు ఎంతో ముఖ్యం. నీళ్లు లేకపోతే మనిషి బతకడం కష్టం. డాక్టర్లు సైతం నీళ్లు ఎక్కువగా తాగమని చెబుతుంటారు. యూకే ఇన్‌ఫ్లుయెన్సర్ చెప్పిన ఓ విషయం ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. విక్టోరియా ఎవరెస్ట్ అనే మహిళ తాను గత రెండు సంవత్సరాలుగా నీరు తాగడం లేదని, అయినప్పటికీ సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నానని తెలిపింది. ఆమె ప్రకటన అనేక మందిని ఆశ్చర్యానికి గురి చేస్తోంది.



**నీరు తాగకుండా ఎలా జీవిస్తోంది?**

ఆరోగ్య సంబంధిత వీడియోలు చేస్తూ బాడీ-కోచ్‌గా చెప్పుకునే విక్టోరియా.. నీటికి బదులుగా పండ్లు, కూరగాయల రసాలు మాత్రమే తీసుకుంటున్నట్లు వివరించింది. "మనం తాగే నీరు నిర్జీవమైన $H_2O$. కానీ పండ్లు, కూరగాయలలోని నీటికే జీవం ఉంటుంది. దీనిని నేను $H_3O_2$ అని పిలుస్తాను. నేను తాగేది ఈ జీవంతో కూడిన నీటినే" అని ఆమె తెలిపింది. ఆమె అభిప్రాయం ప్రకారం.. పండ్లు, కూరగాయల రసాలలో విటమిన్స్, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. ఈ రసాలు శరీరానికి బాటిల్ వాటర్ కంటే ఎక్కువ హైడ్రేషన్‌ను అందిస్తాయి. బాటిల్ వాటర్‌లో టాక్సిన్స్, మైక్రోప్లాస్టిక్‌లు ఉండే అవకాశం ఉందని, అయితే రసాలు తాగడం వల్ల తన చర్మం ప్రకాశవంతంగా ఉందని, జీర్ణక్రియ సాఫీగా ఉందని, శక్తి స్థాయి తగ్గలేదని విక్టోరియా తెలిపింది.

**వ్యాపారం మొదలుపెట్టి..**

విక్టోరియా ఈ పద్ధతిని కేవలం వ్యక్తిగత జీవనశైలిగా ఉంచకుండా దీనిని ఒక వ్యాపారంగా మార్చింది. ఆమె తన అనుచరుల కోసం దీనికి సంబంధించిన సలహాలు, సూచనలు ఇవ్వడానికి ఫీజు వసూలు చేస్తోంది. భారతీయ కరెన్సీలో.. ఆమె ఈ సేవలకు గానూ సుమారు రూ. 11,600 వరకు ఫీజు తీసుకుంటుంది. ఈ కోచింగ్‌లో రోజంతా ఏ రసం, ఎప్పుడు, ఎంత పరిమాణంలో తాగాలో ఆమె సిఫార్సు చేస్తుంది.


**వైద్య నిపుణుల హెచ్చరిక**


సరైన వైద్య మార్గదర్శకత్వం లేకుండా నీటికి బదులుగా కేవలం రసాలు లేదా కూల్ డ్రింక్స్ తాగడం వల్ల తీవ్రమైన దుష్ప్రభావాలు కలిగే అవకాశం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. రసాలలో చక్కెర శాతం ఎక్కువగా ఉంటుంది. నీటిని పూర్తిగా పక్కన పెట్టడం వల్ల శరీరంలో అవసరమైన ద్రవాలు, ఖనిజాల సమతుల్యత దెబ్బతిని, కిడ్నీలు, ఇతర అవయవాలపై తీవ్రమైన భారం పడే ప్రమాదం ఉంది. వైద్యులు ఎప్పుడూ సాధారణ నీరు తాగడం వల్ల కలిగే ప్రయోజనాలను నొక్కి చెబుతారు.

# టమాటాలు తింటే కిడ్నీలో రాళ్లు వస్తాయా..?

## అసలు విషయం తెలిస్తే అవాక్కే..

**టమాటాలు కిడ్నీలో రాళ్లకు ముడిపడటానికి కారణం వాటిలో ఆక్సలేట్ ఉండటమే. కిడ్నీలో రాళ్లు ఏర్పడే రాళ్లలో కాల్షియం ఆక్సలేట్ రాళ్లు సర్వసాధారణం. అయితే టమాటాల్లో ఆక్సలేట్ చాలా తక్కువగా ఉంటుంది. 100 గ్రాముల టమాటాల్లో కేవలం 5 మిల్లీగ్రాముల ఆక్సలేట్ మాత్రమే ఉంటుంది. కిడ్నీలో రాళ్లు ఏర్పడటానికి ఇంత తక్కువ మొత్తం సరిపోదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.**





**డీహైడ్రేషన్ :**

మూత్రపిండాల్లో రాళ్లు రావడానికి ప్రధాన కారణం డీహైడ్రేషన్. మీరు ఎక్కువగా కూర్చునే ఉద్యోగం చేసినా లేదా కఠినమైన శారీరక పనిలో పాల్గొన్నా రోజుకు కనీసం 2.5 లీటర్ల నుండి 3 లీటర్ల నీరు త్రాగడం తప్పనిసరి. కిడ్నీలో రాళ్లు ఏర్పడటానికి కారణం అంతర్లీన ఆరోగ్య పరిస్థితి, కొన్ని ఎంజైమ్‌ల లోపం లేదా జీవక్రియ సమస్యలు కావచ్చు.

**అరుదైన రుగ్మత:**

ఆక్సలోసిస్ అనే అరుదైన జీవక్రియ రుగ్మత కారణంగా మూత్రపిండాలు శరీరం నుండి కాల్షియం ఆక్సలేట్ స్ఫటికాలను మూత్రం ద్వారా విసర్జించడం ఆపివేస్తాయి. ఇది కిడ్నీలు పనిచేయడం మానేయడానికి దారితీయవచ్చు.

కిడ్నీలో అన్ని రాళ్లు ఒకే రకంగా ఉండవు. కాల్షియం ఆక్సలేట్‌తో పాటు యూరిక్ యాసిడ్, స్ట్రువైట్ రాళ్లు, సిస్టీన్ రాళ్లు వంటి ఇతర రకాల స్ఫటికాల వల్ల కూడా రాళ్లు ఏర్పడతాయి. కొన్ని మాంసాహార ఆహారాలు తినడం వల్ల కిడ్నీలో రాళ్లు వచ్చే ప్రమాదం పెరుగుతుందనే నమ్మకం కూడా తప్పు. యూరిక్ యాసిడ్ అధికంగా ఉండటం వల్ల కిడ్నీలో రాళ్లు ఏర్పడితే, వైద్యులు మందులు సూచిస్తారు.

**యూరిక్ యాసిడ్ రాళ్లు:**

ఈ రకం రాళ్లు ఉన్నవారు, చేపలు, జంతువుల మాంసంలో లభించే ప్రోటీన్లతో సహా ప్యూరిన్ అధికంగా ఉండే ఆహారాన్ని తగ్గించాలి. అయితే ఈ విషయంలో ఆహారం కంటే వైద్యుల సలహా, మందులే ప్రధాన పాత్ర పోషిస్తాయి. మీరు కిడ్నీ సమస్యలు లేదా డయాబెటిస్, అధిక రక్తపోటుతో బాధపడుతుంటే, ప్రోటీన్ తక్కువగా ఉన్న ఆహారాన్ని తినడం మంచిది. ఎల్లప్పుడూ వైద్యుల సలహా తీసుకోవడం ఉత్తమం.

# రాత్రిపూట పెరుగు తింటున్నారా?..

## ఈ రహస్య ప్రయోజనం గురించి మీకు తెలుసా?

**మన పెద్దలు తరచుగా రాత్రిపూట పెరుగు తినవద్దని హెచ్చరిస్తారు. దీనివల్ల జలుబు, శ్లేష్మం ఏర్పడటం లేదా అజీర్తి వంటి సమస్యలు వస్తాయని చెబుతారు. అయితే, ఆధునిక పోషకాహార నిపుణులు శాస్త్రీయ అధ్యయనాలు దీనికి భిన్నంగా చెబుతున్నాయి. పెరుగు సరైన విధంగా తింటే జీర్ణక్రియకు మద్దతు ఇస్తుంది, నిద్రను మెరుగుపరుస్తుంది బరువు నియంత్రణకు కూడా సహాయపడుతుంది. కాబట్టి, సూర్యాస్తమయం తర్వాత పెరుగు గిన్నెను తీసుకుంటే నిజంగా ఏమి జరుగుతుంది? రాత్రిపూట పెరుగు తినడం చుట్టూ ఉన్న వాస్తవాలను తెలుసుకుందాం.**



పెరుగులోని పోషకాలు

పెరుగులో ప్రోటీన్, కాల్షియం ప్రోబయోటిక్స్ (జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికి తోడ్పడే సజీవ బ్యాక్టీరియా) పుష్కలంగా ఉంటాయి. మీరు ఎప్పుడు తీసుకున్నా ఈ పోషకాలు అలాగే ఉంటాయి. ప్రోబయోటిక్స్ ఆరోగ్యకరమైన మైక్రోబయోమ్‌ను నిర్వహించడానికి సహాయపడతాయి. ఇది జీర్ణక్రియకు మరియు రోగనిరోధక శక్తికి చాలా ముఖ్యమైనది. 'న్యూట్రియంట్స్' లో ప్రచురించబడిన ఒక అధ్యయనం ప్రకారం, కెసిన్ వంటి పాల ఉత్పత్తులలోని ప్రోటీన్లు నిద్రవేళకు ముందు తీసుకున్నప్పుడు రాత్రిపూట కండరాల మరమ్మతుకు సహాయపడతాయి. అందువల్ల, ఫిట్‌నెస్ ఔత్సాహికులకు పెరుగు మంచి ఎంపిక.

**రాత్రిపూట పెరుగు తినడం వలన కలిగే ప్రయోజనాలు**

**జీర్ణక్రియకు మద్దతు:**

పోషకాహార నిపుణుడు శిల్పా అరోరా ప్రకారం, రాత్రిపూట పెరుగు అజీర్తిని కలిగిస్తుందనే అపోహకు విరుద్ధంగా, పెరుగులోని ప్రోబయోటిక్స్ మీ జీవక్రియ రేటు నెమ్మదిగా ఉన్నప్పటికీ గట్ బ్యాక్టీరియాను సమతుల్యం చేసి, జీర్ణక్రియకు సహాయపడతాయి. ఇది భారీ విందు తర్వాత వచ్చే అసిడిటీ, ఉబ్బరం అసౌకర్యాన్ని తగ్గిస్తుంది.

**మెరుగైన నిద్రకు:**

పెరుగులో ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లం ఉంటుంది. ఇది నిద్రను నియంత్రించే సెరోటోనిన్ మెలటోనిన్ అనే హార్మోన్లను ఉత్పత్తి చేయడానికి సహాయపడుతుంది. పులియబెట్టిన పాల ఉత్పత్తులు మెలటోనిన్ ఉత్పత్తిని పెంచడం ద్వారా నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తాయని అధ్యయనాలు సూచిస్తున్నాయి.

**ఎక్కువసేపు కడుపు నిండుగా:**

ప్రోటీన్లతో నిండి, తక్కువ కేలరీలతో ఉండే పెరుగు, అర్ధరాత్రి ఆకలిని నియంత్రించి, అనారోగ్యకరమైన చిరుతిండి తినకుండా నిరోధిస్తుంది. బరువు తగ్గాలని లక్ష్యంగా పెట్టుకున్న వారికి ఇది గొప్ప ఎంపిక.

**రోగనిరోధక శక్తి పెంపు:**

మీరు నిద్రిస్తున్నప్పుడు మీ రోగనిరోధక వ్యవస్థ తిరిగి శక్తిని పుంజుకుంటుంది. పెరుగులోని ప్రోబయోటిక్స్ గట్ ఆరోగ్యాన్ని మెరుగుపరచడం ద్వారా ఈ ప్రక్రియకు మద్దతు ఇస్తాయి. బలమైన గట్ మైక్రోబయోమ్ మెరుగైన రోగనిరోధక శక్తితో ముడిపడి ఉంటుంది. నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్ లోని ఒక అధ్యయనం, పెరుగు రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడుతుందని పేర్కొంది.

**రాత్రిపూట పెరుగు తినడం వలన కలిగే నష్టాలు**

పెరుగు సాధారణంగా సురక్షితమే అయినప్పటికీ, ఆయుర్వేదం ప్రకారం కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. పెరుగును చల్లని ఆహారంగా పరిగణిస్తారు, ఇది కొంతమంది వ్యక్తులలో శ్లేష్మం ఏర్పడటానికి శ్వాసకోశ అసౌకర్యానికి దారితీస్తుంది. ఉబ్బసం, సైనస్ సమస్యలు లేదా లాక్టోస్ అసహనం ఉన్నవారు రాత్రిపూట పెరుగును నివారించాలి. లేదా మజ్జిగ వంటి తేలికపాటి ప్రత్యామ్నాయాలను ఎంచుకోవాలి. మీరు యాసిడ్ రిఫ్లక్స్ తో బాధపడుతుంటే, పెరుగు దాని ఆమ్ల స్వభావం కారణంగా లక్షణాలను మరింత తీవ్రతరం చేయవచ్చు.

**రాత్రిపూట సురక్షితంగా పెరుగు తినడం ఎలా?**

చిన్న మొత్తంలో తీసుకోండి: కొన్ని చెంచాలు లేదా ఒక చిన్న గిన్నె సరిపోతుంది.

**మసాలా లేదా తేనె కలపండి:** పెరుగులోని చల్లదనాన్ని సమతుల్యం చేయడానికి నల్ల మిరియాలు లేదా వేయించిన జీలకర్ర పొడి లేదా కొద్దిగా తేనె కలపండి.

**సాదా పెరుగు ఎంచుకోండి:** చక్కెర కలిపిన లేదా రుచికరమైన రకాలను నివారించండి, ఎందుకంటే అవి రక్తంలో చక్కెరను పెంచుతాయి.

**సరైన దానితో జత చేయండి:** తేలికగా జీర్ణమయ్యే విధంగా కిచిడీ లేదా ఆవిరిలో ఉడికించిన కూరగాయలు వంటి తేలికపాటి భోజనంతో కలిపి తినండి.

# మీ కష్టార్జితాన్ని పెట్టుబడి పెట్టాలనుకుంటే..




## ఎఫ్‌డీ మించి రాబడి ఇచ్చే ఈ ప్రభుత్వ పథకాలు బెస్ట్ ఆప్షన్

FDలాంటి సురక్షితమైన పెట్టుబడి మార్గాన్ని కోరుకుంటూ, అధిక రాబడిని సంపాదించాలనుకుంటే.. NSC సూపర్ ఆప్షన్ అని చెప్పొచ్చు. ఈ 5 సంవత్సరాల పథకం 7.7 శాతం వడ్డీ రేటును అందిస్తుంది. ఇది చాలా FDల కంటే ఎక్కువ. కేవలం రూ.1,000 నుండి ప్రారంభమయ్యే ఈ పథకం రిస్క్-ఫ్రీ, ప్రభుత్వ హామీతో ఉంటుంది. దీర్ఘకాలికంగా FD కంటే ఎక్కువ సంపాదించాలనుకునే వారికి ఒక అద్భుతమైన ఎంపిక. ఇది ప్రస్తుతం 7.10 శాతం వడ్డీని అందిస్తోంది. 15 సంవత్సరాల మెచ్యూరిటీ వ్యవధిని కలిగి ఉంది. అతిపెద్ద ప్రయోజనం ఏమిటంటే వడ్డీ, మెచ్యూరిటీ మొత్తం రెండూ పన్ను రహితంగా ఉంటాయి. దీని అర్థం భద్రత, వృద్ధి, పన్ను ఆదా, అన్నీ FD కంటే మెరుగ్గా ఉంటాయి.

తమ కుమార్తె కోసం సురక్షితమైన, అధిక రాబడి ఇచ్చే పెట్టుబడి కోసం చూస్తున్న వారికి, SSY ఉత్తమ ఎంపిక. ఈ పథకం 8.20 శాతం రాబడిని అందిస్తుంది, ఇది ఏ FD కంటే చాలా ఎక్కువ. పెట్టుబడులు సంవత్సరానికి రూ.250 నుండి రూ.1.5 లక్షల వరకు ఉంటాయి. ఈ పథకం పూర్తి ప్రభుత్వ రక్షణ, పన్ను ప్రయోజనాలతో వస్తుంది. ఫిక్స్‌డ్ డిపాజిట్లు సురక్షితమైన పొదుపులను అందిస్తున్నప్పటికీ, వడ్డీ రేట్లు తరచుగా తక్కువగా ఉంటాయి. అందుకే చాలా మంది జాతీయ పొదుపు నిధి పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ ప్రత్యేక ఆర్థిక సంస్థలు వంటి ప్రభుత్వ మద్దతు ఉన్న పథకాల వైపు మొగ్గు చూపుతున్నారు. ఈ పథకాలు 100 శాతం ప్రభుత్వ హామీని అందించడమే కాకుండా, ఫిక్స్‌డ్



డిపాజిట్ల కంటే అధిక వడ్డీ రేట్లను కూడా అందిస్తాయి. ఈ పథకాలు పన్ను ప్రయోజనాలు కూడా కలిగి ఉన్నాయి. తక్కువ FDవడ్డీ రేట్లు ఉన్న ఈ యుగంలో ప్రజలు సురక్షితమైన, ఆరోగ్యకరమైన రాబడిని అందించే ఎంపికల కోసం చూస్తున్నారు. ప్రభుత్వ పథకాలు ఈ రెండు అవసరాలను తీరుస్తాయి. ఈ పథకాలలో పెట్టుబడి పెట్టడం సులభం, ప్రమాదం తక్కువగా ఉంటుంది. దీర్ఘకాలిక రాబడి FDల కంటే గణనీయంగా మెరుగ్గా ఉంటుంది. అందువల్ల ఈ పథకాలు మరింత ప్రజాదరణ పొందుతున్నాయి.

# వరుస నష్టాలకు బ్రేక్.. కోలుకున్న సూచీలు..

గత మూడు సెషన్లుగా నష్టాలనే చవి చూస్తూ వస్తున్న దేశీయ సూచీలు గురువారం కాస్త కోలుకున్నాయి. కనిష్టాల వద్ద మదుపర్లు కొనుగోళ్లకు మొగ్గు చూపడం, ఐటీ షేర్లపై ఆసక్తి సూచీలకు ఊరట కలిగించింది. అయితే డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ (రూ.90.43) మరింతగా క్షీణించడంతో ఆందోళన తప్పలేదు.

వరుస నష్టాలకు బ్రేక్.. కోలుకున్న సూచీలు..

గత మూడు సెషన్లుగా నష్టాలనే చవి చూస్తూ వస్తున్న దేశీయ సూచీలు గురువారం కాస్త కోలుకున్నాయి. కనిష్టాల వద్ద మదుపర్లు కొనుగోళ్లకు మొగ్గు చూపడం, ఐటీ షేర్లపై ఆసక్తి సూచీలకు ఊరట కలిగించింది. అయితే డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ (రూ.90.43) మరింతగా క్షీణించడంతో ఆందోళన తప్పలేదు. విదేశీ మదుపర్ల అమ్మకాలు కొనసాగుతుండడం, ఆర్బీఐ వడ్డీ రేట్ల కోత ఇప్పట్లో ఉండదనే అంచనాలు, అంతర్జాతీయంగా ప్రతికూల సంకేతాలు, క్రూడ్ ఆయిల్ ధరలు పెరగడం కలవరపెడుతున్నాయి. దీంతో ఈ రోజు సెన్సెక్స్, నిఫ్టీ




స్వల్ప లాభాలతో రోజును ముగించాయి.

గత సెషన్ ముగింపు (85, 106)తో పోల్చుకుంటే గురువారం ఉదయం ఫ్లాట్‌గా మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత లాభాల్లోకి ఎగబాకింది. ఒక దశలో సెన్సెక్స్ 380 పాయింట్లు లాభపడి 85, 487 వద్ద ఇంట్రాడే గరిష్టానికి చేరుకుంది. మధ్యాహ్నం తర్వాత కిందకు దిగి వచ్చింది. చివరకు సెన్సెక్స్ 158 పాయింట్ల లాభంతో 85, 265 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 47 పాయింట్ల లాభంతో 26, 033 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్‌లో పెట్రోనెట్ ఎల్ఎన్‌జీ, కోఫోర్జ్, క్యామ్స్, హెచ్‌ఎఫ్‌సీఎల్, ఎక్సైడ్ ఇండస్ట్రీస్ మొదలైన షేర్లు లాభాలు ఆర్జించాయి హిటాచీ ఎనర్జీ, కేన్స్ టెక్నాలజీ, బయోకాన్, అంబర్ ఎంటర్‌ప్రైజెస్, సుజ్లాన్ ఎనర్జీ మొదలైన షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 15 పాయింట్లు నష్టపోయింది. బ్యాంక్ నిఫ్టీ 59 పాయింట్లు కోల్పోయింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 89.97గా ఉంది.

# మరింత పెరిగిన పుత్తడి ధరలు.. రికార్డు స్థాయికి వెండి

దేశంలో పసిడి ధరలు మళ్లీ పెరిగాయి. మంగళవారం కాస్తంత తగ్గిన ధరలు మళ్లీ విజృంభించాయి. వెండి ధర కూడా రికార్డు స్థాయికి చేరింది. అమెరికా ఆర్థిక వ్యవస్థ నెమ్మదిస్తున్న వైనం, ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేటు కోతపై అంతకంతకూ పెరుగుతున్న ఆశలు గోల్డ్‌కు డిమాండ్ మరింతగా పెరిగేలా చేస్తున్నాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, భారత్‌లో గురువారం ఉదయం (డిసెంబర్ 4) 6.30 గంటల సమయంలో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ. 1,30, 590గా ఉంది. నిన్నటి రేట్‌తో పోలిస్తే ఇది రూ.720 అధికం. 22 క్యారెట్ 10 గ్రాముల గోల్డ్ రేట్ కూడా రూ. 650 మేర పెరిగి రూ.1,19,710కు చేరుకుంది. ఇక పారిశ్రామిక డిమాండ్ అధికంగా ఉండటంతో వెండి ధరలూ రికార్డు స్థాయిని తాకాయి. ప్రస్తుతం కిలో వెండి ధర రూ.1,91,100 వద్ద జీవిత కాల గరిష్టానికి చేరింది. ఈ ఏడాదిలో ఇప్పటివరకూ బంగారం ధరలు 40శాతం మేర పెరిగాయని పరిశీలకులు చెబుతున్నారు. వచ్చే ఏడాది కూడా గోల్డ్ రేట్స్‌లోజోరు కొనసాగుతుందని గోల్డ్‌మన్ శాక్స్ రీసెర్చ్ తాజా నివేదికలో తేలింది. కేంద్ర బ్యాంకులు భారీగా పసిడి కొనుగోళ్లకు దిగడం, నెమ్మదిస్తున్న అమెరికా ఆర్థిక వృద్ధి, బలహీనపడుతున్న డాలర్ వంటివి పుత్తడికి డిమాండ్ పెంచుతున్నాయి. ఇక అమెరికా ఫెడరల్ రిజర్వ్ చీఫ్‌గా కొత్త వ్యక్తిని ఎంపిక చేస్తామని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడంతో వడ్డీ రేట్ కోతపై ఆశలు మరింత పెరిగాయి. ఫలితంగా బంగారం



ధరలు మరింత ఎగబాకాయి. ఎలక్ట్రానిక్స్, పునరుత్పాదక ఇంధన రంగాల నుంచి డిమాండ్ విపరీతంగా ఉండటం, సరఫరాలో తగ్గుదల వెరసి వెండి ధర ఆల్ టైమ్ గరిష్టాన్ని తాకేలా చేశాయి. గతేడాదితో ధరలతో పోలిస్తే అంతర్జాతీయ మార్కెట్‌లో వెండి ధర ఇప్పటివరకూ సుమారు 101 శాతం మేర పెరిగింది.

# పౌరుడి స్వేచ్ఛ ముందు తలవంచిన పాలన!

## సంచార్ సాథీపై కేంద్రం యూటర్న్!

## ప్రభుత్వ నిఘా భయం -ప్రజాస్వామ్యం గెలిచిందా?

కేంద్ర ప్రభుత్వం ఇటీవల అన్ని మొబైల్ ఫోన్లలో సంచార్ సాథీ యాప్‌ను డిఫాల్ట్‌గా (తప్పనిసరిగా) అందించాలని మొబైల్ తయారీదారులను ఆదేశించడం దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీసింది. సైబర్ భద్రత, మోసాల నివారణ లక్ష్యంగా ఈ యాప్‌ను తీసుకొచ్చినా, అది పౌరుల వ్యక్తిగత గోప్యత హక్కును ఉల్లంఘిస్తుందనే విమర్శలు బలంగా వచ్చాయి. ఈ యాప్ అమలు విషయంలో కేంద్రం వెనక్కి తగ్గి, యాప్‌ను డిలీట్ చేసుకునే వెసులుబాటు ఇస్తామని ప్రకటించడం, ప్రజాస్వామ్య వ్యవస్థలో పౌరుల నిరసనకు దక్కిన విజయంగా పరిగణించాలి.


**అసలు వివాదం ఏంటి?**

సంచార్ సాథీ యాప్ వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశాలు మంచివే. ఈ యాప్ ద్వారా దొంగిలించబడిన మొబైల్ ఫోన్‌లను ట్రాక్ చేసి బ్లాక్ చేయవచ్చు (%జజు×=% మాడ్యూల్), అలాగే అనధికారికంగా లేదా నకిలీ గుర్తింపు కార్డులతో పొందిన సిమ్ కార్డులను గుర్తించి నిరోధించవచ్చు. ఇది సామాన్య ప్రజలను మోసాల బారి నుండి, సైబర్ నేరాల నుండి రక్షించడానికి ఉద్దేశించిన ఒక సాంకేతిక సాధనం.

వివాదం యాప్ యొక్క ఉద్దేశం గురించి కాదు, దాని అమలు విధానం గురించే. ఈ యాప్‌ను మొబైల్ కొనుగోలు చేసిన వ్యక్తికి ఎటువంటి ఎంపిక స్వేచ్ఛ లేకుండా, డిఫాల్ట్‌గా ఇన్‌స్టాల్ చేయాలని ఆదేశించడం అనేది పౌరుల ప్రాథమిక హక్కుల ఉల్లంఘనగా విమర్శకులు భావించారు. ప్రభుత్వం రూపొందించిన సాఫ్ట్‌వేర్ పౌరుల ఫోన్లలో తప్పనిసరిగా ఉంటే, అది ఎప్పటికప్పుడు వారి సమాచారాన్ని, కదలికలను పర్యవేక్షిస్తుందనే భయం బలంగా తలెత్తింది. ఇది పౌరుల దైనందిన జీవితంలో ప్రభుత్వ జోక్యాన్ని పెంచుతుందనే ఆందోళన వ్యక్తం అయింది. భారత రాజ్యాంగం ప్రకారం వ్యక్తిగత గోప్యత హక్కు అనేది ప్రాథమిక హక్కు. ప్రజా ప్రయోజనాల కోసం ప్రభుత్వం ఒక చట్టాన్ని అమలు చేసినా, అది పౌరుడి గోప్యతను అతిక్రమించకూడదు. ఈ తప్పనిసరి ఇన్‌స్టాలేషన్ నిర్ణయం ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీసే విధంగా ఉందని పౌర సమాజం అభిప్రాయపడింది.

**వ్యక్తిగత స్వేచ్ఛ , ప్రభుత్వ భద్రత**

ఈ మొత్తం వివాదం వ్యక్తిగత స్వేచ్ఛ మరియు ప్రభుత్వ భద్రత అనే రెండు ముఖ్యమైన అంశాల మధ్య సమతుల్యత సాధించాల్సిన ఆవశ్యకతను సూచించింది. ప్రభుత్వ దృష్టిలో, జాతీయ భద్రత, సైబర్ నేరాల నివారణ అనేది అత్యంత ముఖ్యమైన అంశాలు. అందుకే, మోసాలను అరికట్టేందుకు ఒక శక్తివంతమైన సాధనాన్ని ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంచాలనుకుంది. కానీ, ఈ ప్రక్రియలో పౌరుడి ఎంపిక హక్కును విస్మరించింది. ప్రజాస్వామ్య దేశంలో, ప్రభుత్వం భద్రతా చర్యలు తీసుకునేటప్పుడు పౌరుల గోప్యతకు భంగం కలగకుండా చూసుకోవాలి. ఎందుకంటే, పౌరుడికి తన ఫోన్‌లో




ఏముండాలి, ఏది ఉండకూడదు అని నిర్ణయించుకునే స్వేచ్ఛ ఉంటుంది. సంచార్ సాథీని డిలీట్ చేసుకునే అవకాశం ఇవ్వకపోవడం అనేది ఒక నియంతృత్వ చర్యకు దగ్గరగా ఉంటుందనే అభిప్రాయం వ్యక్తం అయింది. పౌరులు తమ హక్కుల కోసం గళమెత్తడం, విమర్శలు చేయడం వల్లే ప్రభుత్వం వెనక్కి తగ్గి, డిలీట్ చేసుకునే వెసులుబాటు కల్పించింది. ఈ పరిణామం భారతదేశం ఇంకా ప్రజాస్వామ్య మార్గంలో పయనిస్తోందనడానికి నిదర్శనం.

**భారతదేశం ఎటువైపు దారి వెళుతుంది?**

ప్రస్తుతం భారతదేశం డిజిటల్ విప్లవం మధ్యలో ఉంది. సాంకేతికతను ఉపయోగించి పాలనను మెరుగుపరచడం అనేది ఎంత ముఖ్యమో, అదే సమయంలో లిలిడిజిటల్ గోప్యత లిలిను కాపాడటం కూడా అంతే ముఖ్యం. సంచార్ సాథీ వివాదం కేంద్రానికి ఒక పెద్ద గుణపాఠం నేర్పింది, అది ఏమిటంటే, భద్రతా చర్యలు తీసుకునేటప్పుడు పౌరుల గోప్యతా హక్కులు స్వేచ్ఛను గౌరవించాలి. డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ చట్టం వంటి నిబంధనలు ఉన్నప్పటికీ, ప్రభుత్వం అమలు చేసే ప్రతి సాంకేతిక విధానంపై ప్రజలు నిశితంగా పరిశీలిస్తారని ఈ ఘటన రుజువు చేసింది. ప్రజాస్వామ్య వ్యవస్థలో, ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలపై ప్రజలు ప్రశ్నించే అధికారం ఉంటుంది. విమర్శలు వచ్చిన వెంటనే ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకోవడం లేదా సవరించడం అనేది ప్రజాస్వామ్య వ్యవస్థ బలాన్ని పెంచుతుంది. భారతదేశం కేవలం సాంకేతికంగానే కాకుండా, పౌరుల హక్కులను గౌరవించే విధంగా కూడా ముందుకు సాగాలని ఈ పరిణామాలు సూచిస్తున్నాయి. ఈ సంఘటన భవిష్యత్తులో సాంకేతిక విధాన నిర్ణయాలలో పారదర్శకత, పౌరుల సమ్మతి ఎంపికకు ప్రాధాన్యత ఇవ్వడానికి ప్రేరణనిస్తుంది. ముగింపులో, సంచార్ సాథీ యాప్ విషయంలో కేంద్రం వెనక్కి తగ్గడం అనేది ప్రజాస్వామ్య విజయం. పౌరులు అప్రమత్తంగా ఉండి, తమ హక్కుల కోసం ప్రశ్నించినప్పుడే ప్రజాస్వామ్య వ్యవస్థ సురక్షితంగా ఉంటుందని ఈ మొత్తం పరిణామం స్పష్టం చేసింది. ఈ విజయం, పౌరుల స్వేచ్ఛను హరించే ఏ చర్యకైనా వ్యతిరేకంగా ప్రజలు ఏకం కాగలరనే ఆత్మవిశ్వాసాన్ని పెంచింది.



**వెంక గారి భూమయ్య,**
**సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ**
**9848559863**

## ఘనంగా మహా పడిపూజ మహోత్సవం



**శేరిలింగంపల్లి, (ప్రతినిధి, (నినాదం) :** మియాపూర్, ఎం.ఎ నగర్, హనుమాన్ టెంపుల్ వద్ద బచ్చలి శ్రీనివాస్ (టిప్పర్ శ్రీను) ఆధ్వర్యంలో అరుణ్ గురు స్వామి కరకమలములచే బుధవారం శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి వారి 18వ మహా పడిపూజ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణ్ గురు స్వామి మాట్లాడుతూ మండల దీక్ష అనేది ఒక ఆధ్యాత్మిక సాధన అని, దీనిలో భక్తులు 41 రోజులు కఠినమైన నియమ నిష్టలతో పాటించడం ద్వారా మనసును పునీతం చేసుకుంటారని అన్నారు. అయ్యప్ప దీక్ష భక్తితో ఒక ముడి, శ్రద్ధతో మరొకముడి వేసేదే ఇరుముడి అని, మాట జారకుండా మాటిమాటికీ అయ్యప్పను తలుచుకోవడం, శత్రువులోనూ స్వామిని దర్శించే గొప్ప గుణం, మండల దీక్షతో మనసును పునీతం చేసుకునే క్రతువే ఈ అయ్యప్ప దీక్ష అని అన్నారు. అయ్యప్ప భక్తులు అందరూ విచ్చేసి అయ్యప్ప స్వామిని దర్శించుకుని, తీర్థప్రసా దాలు స్వీకరించి, శ్రీ అయ్యప్ప స్వామి కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో కస్తూరి కౌశల్ గురుస్వామి, ప్రవీణ్ గురుస్వామి, ఆంజనేయులు గురుస్వామి, ప్రకాష్ స్వామి, రాకేష్ స్వామి, ప్రవీణ్ స్వామి, రాజు స్వామి, దత్తు స్వామి, సీనియర్ విలేకరులు శ్రీనివాస్, వినయ్ గౌడ్, బీజేపీ లీడర్ రాజేష్ గౌడ్, బిఆర్ఎస్ డివిజన్ ప్రెసిడెంట్ కిరణ్ యాదవ్, శ్రీధర్ ముదిరాజ్, భజన మండలి గంగపుత్ర నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన శ్రీవారి బ్రహ్మోత్సవాలు



**అల్వాల్, డిసెంబర్ 4 (నినాదం):** బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం దేవుని అల్వాల్ శ్రీవారి బ్రహ్మోత్సవాలు గురువారంతో ముగిసాయి గత పది రోజులుగా అంగరంగ వైభవంగా జరుగుతున్న బ్రహ్మోత్సవాలు ఉదయం ప్రత్యేక పూజలతో మొదలై మహా పూర్ణాహుతి శతఘటభిషేకం చక్రస్నానం ప్రత్యేక అలంకరణ తో దర్శనం తదనంతరం అన్న ప్రసాద వితరణ ఈ ప్రత్యేక పూజల లో మచ్చ బొల్లారం కార్పొరేటర్ రాజు జితేంద్రనాథ్ అల్వాల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి సురేందర్ రెడ్డి అడ్వకేట్ ప్రతాప్ రెడ్డి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో వంశపారంపర్య చైర్మన్ రాజా సంజయ్ గోపాల్ సైన్చార్ కార్యనిర్వాహణాధికారి మఠం వీరేశం, అర్చకులు విజయ సారథి రఘు పంతులు, వంశీ పంతులు, శ్రీనివాస్ పంతులు, రమణ పంతులు, పునరుద్ధరణ కమిటీ సభ్యులు వెంకటరామిరెడ్డి, రామ్ ,చందర్, నిమ్మ సునీత, శారద, రవి శ్రీనివాస్ గౌడ్ ,వెంకటేష్ గౌడ్, ఆలయ సిబ్బంది వెంకట్ రెడ్డి రాజు భక్తులు శివరామకృష్ణ పెద్ద ఎత్తున భక్తులు హాజరైనారు.

## ఘనంగా దత్తాత్రేయ జయంతి వేడుకలు



**అల్వాల్, డిసెంబర్ 4 (నినాదం):** దత్తాత్రేయ జయంతి సందర్భంగా గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని వాణి నగర్ విజయ వినాయక దేవ స్థానంలో మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనపల్లి హనుమంతరావు ప్రత్యేక పూజలు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ సభ్యులు చైర్మెన్ సిరిగిరి రాజు, పివి సత్యనారాయణ, బలరాం, వీరభద్రరావు, జన్నయ్య, లక్ష్మి, ఈవో వెంకన్న,ఆలయ పండి తులు వేణుగోపాల్ శర్మ కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ బి కే శ్రీనివాస్ గుండా నిరంజన్ పిట్టల శ్రీనివాస్ జి ఎన్ వి సతీష్ కుమార్ డివిజన్ అధ్యక్షులు వైనాల ప్రవీణ్ సంపత్ గౌడ్ వినోద్ యాదవ్ సయ్యద్ మబ్బు, సంతోష్ రాందాస్ ముదిరాజ్, బాబు సత్యనారాయణ ఆశా ప్రభ ఇందిరా ప్రియదర్శిని బాలరాజు యాదవ్ ఆగమయ్య, సురేష్ సింగ్ ఇస్తారి రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

# అబ్జర్వర్లు నిబద్ధతతో పనిచేయాలి

### ఎన్నికల పరిశీలకురాలు షేక్ యాస్మిన్ బాషా

**వికారాబాద్, డిసెంబర్ 4(నినాదం):** జిల్లాలో పోలింగ్ రోజు మైక్రో అబ్జర్వర్లు విధుల పట్ల నిబద్ధతతో పనిచేయాలని జిల్లా సాధారణ పరిశీలకులు షేక్ యాస్మిన్ భాష అన్నారు. గురువారం ఐ.డి.ఓ.సి సమావేశ హాలులో ఏర్పాటు చేసిన మైక్రో అబ్జర్వరు లు పోలింగ్ రోజున చేపట్టే విధివిధానాల శిక్షణా కార్యక్రమంలో సాధారణ పరిశీలకులు యాస్మిన్ బాష జిల్లా అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ జిల్లా లో594 గ్రామ పంచాయతీలకు గాను 98 మంది మైక్రో అబ్జర్వర్లను కేటాయించడం జరుగుతుందని ,ఎన్నికల నిర్వహణ మొత్తానికి కండ్లు, చెవులు మైక్రోఅబ్జర్వర్లే నని , ఎన్నికల నియమావళి ని అనుసరించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలని సూచించారు. వికారాబాద్, తాండూర్, కొడంగల్ , పరిగి నియోజకవర్గాలలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్ల విధులు కీలకమని అన్నారు. తప్పక చెక్ లిస్ట్ ప్రకారం విధులు నిర్వహించాలని సూచించారు. మైక్రో అబ్జర్వర్ల పోలింగ్ రోజున పోలింగ్ బూత్ లో జరిగే పోలింగ్ ప్రక్రియను పరిశీలన చేయడానికి నియమించడం జరుగుతుందని , వెబ్ క్యాస్టింగ్ ,పోలింగ్ బూత్ లో ప్రిసైడింగ్ అధికారికరెక్ట్ గా చేస్తున్నారా లేదా వారు



చేసే ప్రతి అంశాన్ని పరిశీలన చేయాలని తెలిపారు. పోలింగ్ రోజున పోలింగ్ నిర్వహణ పరిశీలన చేయాలని సూచించారు. ఎంత మంది పోలింగ్ ఏజెంట్లు హాజరు అయినది లేనిది తప్పక చూడాలని అన్నారు. ముఖ్యంగా బ్యాలట్ బాక్స్లు ఖాళీ గా ఉన్నాయా లేదా చెక్ చేయాలనీ, సీలింగ్ చేస్తున్నారా, లేదా చెక్ చేసుకోవాలని,పోలింగ్ కేంద్రాలలో అన్ని సౌకర్యాలు పరిశీలన చేయాలని సూచించారు. మైక్రో అబ్జర్వర్ల లు పోలింగ్ ముగిసిన అనంతరం సాధారణ పరిశీలకులకు రిపోర్ట్ లు సబ్మిట్ చేయాలని తెలిపారు. పోలింగ్ స్టేషన్ లో ప్రశాంతంగా



నిబద్ధతతో పనిచేయాలని పరిశీలనకు ప్రాధాన్యత ఉండాలని , విధుల పట్ల ఎలాంటి పొరపాట్లు జరుగకుండా విదులు నిర్వహించాలని మైక్రో అబ్జర్వర్లు కు ఆదేశించారు. పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా పోలింగ్ రోజు మైక్రో అబ్జర్వర్లు చేయాల్సిన విది విధానాలు మాస్టర్ ట్రైనర్స్ రామ్ రెడ్డి, కృష్ణా రెడ్డి పని చేయు విధానం గురించి వివరించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, డి ఆర్ డి ఓ శ్రీనివాస్. ఎల్ డి ఎం యాదగిరి, బి సి వెల్ఫేర్ అధికారి మాధవ రెడ్డి, మైక్రో అబ్జర్వర్స్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన స్కార్లెస్ థైరాయిడ్ శస్త్రచికిత్స

**జవహర్ నగర్, డిసెంబర్ 4, (నినాదం):** వైద్యరంగంలో హైదరాబాద్ నగరం ప్రపంచంలోనే అత్యధికంగా సర్జరీ, లైఫ్ సైన్సెస్ బయో మెడికల్ రంగంలో అభివృద్ధి సాధించిందని చైర్మన్ చీఫ్ సర్జన్ జె ఎస్ రాజ్ కుమార్ పేర్కొన్నారు. గురువారం హైదరాబాద్ పరిధిలోని ఈసీఐఎల్ లైఫ్ లైన్ తులసి ఆస్పత్రి ఆవరణలో వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ జి ఎస్ రాజకుమార్ హాజరై మాట్లాడుతూ, హైదరాబాద్లోని లైఫ్లైన్ తులసి ఆసుపత్రి వైద్య బృందం ఆధ్వర్యంలో అరుదైన ట్రాన్స్ఓరల్ ఎండోస్కోపిక్ థైరాయిడెక్టమీ %-% వెస్టిబ్యులర్ అప్రోచ్ (టిఓఈటివిఏ) శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించింది. థైరాయిడ్ నాడ్యుల్ సమస్యతో ఆసుపత్రికి వచ్చిన 60 ఏళ్ల వ్యక్తిపై ఈ స్కార్లెస్, మినిమల్ ఇన్వేసివ్ శస్త్రచికిత్స చేయడంతో రోగి ఆరోగ్యంగా కోలుకుంటున్నట్లు ఆసుపత్రి ప్రతినిధులు తెలిపారు. దేశవ్యాప్తంగా కూడా కొన్ని ఆస్పత్రులలో మాత్రమే అందుబాటులో ఉన్న ఈ శస్త్రచికిత్సకు అత్యున్నత శస్త్ర నైపుణ్యం, ప్రత్యేక పరికరాలు, బలమైన క్రిటికల్కేర్ అవసరమని వైద్యులు తెలిపారు. దక్షిణ భారతదేశంలోని హైదరాబాద్లో టిఓఈటివిఏ నిర్వహించగల సామర్థ్యం ఉన్న ఏకైక



ఆసుపత్రి లైఫ్లైన్ తులసి ఆసుపత్రేనని నిర్వాహకులు పేర్కొన్నారు. శస్త్రచికిత్స అనంతరం రోగికి ఎలాంటి సమస్యలు లేకుండా త్వరితంగా కోలుకుంటుండటం ఆసుపత్రి ఆధునిక వైద్యసేవలకు నిదర్శనమని వైద్య బృందం పేర్కొంది. ఈ శస్త్రచికిత్సలో డా. జె.ఎస్. రాజ్కుమార్ (చైర్మన్, చీఫ్ సర్జన్), డా. కల్నల్ కె.ఆర్.రావు, డా. కరుణాకర్, డా. ప్రఫుల్, డా. భార్గవ తదితరులు ఆసుపత్రి సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలు చేపట్టడంలో ముందుండాలి

### టీజీవో మహిళా విభాగం కోశాధికారి శాంతి శ్రీ



**జవహర్ నగర్, డిసెంబర్ 4, (నినాదం):** సేవా కార్యక్రమాలు చేపట్టడంలో అధికారులు స్వచ్ఛంద సంస్థలు, ఉద్యోగ సంఘాలు ముందువరుసలో ఉండాలని రంగారెడ్డి జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం సభ్యురాలు టిజీవో కేంద్ర సంఘం మహిళ కోశాధికారి శాంతశ్రీ పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా టీజీవో సంఘం అధ్యక్ష కార్యదర్శు రామారావు, దినేష్ కుమార్ సహకారంతో కొండాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవించిన నిరుపేద తల్లులకు న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శాంత కుమారి మాట్లాడుతూ ప్రసవించిన నిరుపేద తల్లులకు ఈ కిట్లు ఎంతగానో ఉపయోగపడతాయని, పేద మహిళలకు బలవర్ధక ఆహారం ఆరోగ్య దాయకమని ,ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు. ఆరోగ్యవంతమైన సమాజం దేశాభివృద్ధికి తద్వారా దేశ పురోగతికి తోడ్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ కొండాపూర్ డిస్టిక్ కోఆర్డినేటర్ డాక్టర్ అనురాగిణి, సూపరిండెంట్ డాక్టర్ విజయ కుమారి, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ అనూష, టిజీవో మహిళా అధ్యక్షురాలు దీపారెడ్డి, సుజాత శాంతి శ్రీ, సిడిపిఓ రోజా కవిత తిరుమల మాధురి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్



**అల్వాల్, డిసెంబర్ 4 (నినాదం):** అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం డివిజన్ శ్రీ సాయి సూర్య లోటస్పాండ్ కాలనీ రాయల్ ఎంక్లేవ్ కాలనీ లో 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించ తలపెట్టిన సిసి రోడ్డు పనులకు కార్పొరేటర్ రాజేంద్రనాథ్ టెంకాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా డివిజన్లో ఇంకా చాలా చోట్ల సిసి రోడ్డు వేసేందుకు మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సహకారంతో ముందుకు వెళ్తామని కార్పొరేటర్ తెలిపారు. మచ్చ బొల్లారం డివిజన్ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తానని వారు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, సందీప్ రెడ్డి, శ్రీ సాయి సూర్య లోటస్ పాండ్ కాలనీ అధ్యక్షులు చెప్యాల రాజు గౌడ్, శ్రావణ్ రెడ్డి, నరేందర్ రెడ్డి, శ్రీనివాసరావు, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రమేష్ యాదవ్, సతీష్, శ్రీధర్ రెడ్డి, ప్రదీప్, సత్యనారాయణ, ప్రణయ్ గౌడ్,బూపతి రెడ్డి, సీతారామ్ రెడ్డి, శంకర్ నాయక్ పాల్గొన్నారు.

# పల్లుగట్టను ఆదర్శవార్డుగా తీర్చిదిద్దుతా..

### మున్సిపల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్

**చేవెళ్ల డిసెంబర్ 04(నినాదం):** ఎమ్మెల్యే కాలె యాదయ్య సహకారంతో పల్లుట్ట వార్డును అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ అన్నారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పల్లుగ్గట్ట వార్డులో రూ.40లక్షలతో సీసీ రోడ్డు పనులు, రూ. 5 లక్షలతో వీధి దీపాలను గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మున్సిపల్ వార్డులో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే కాలె యాదయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాల్గారి జనార్దన్ రెడ్డి గారి సహకారంతో పరిష్కరించి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని తెలిపారు వార్డులోని ప్రతి కాలనీలో అండర్ డ్రైనేజ్, సీసీ రోడ్డు పనులకు మరిన్ని నిధులు మంజూరు చేయించి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. గ్రామంలో ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకొస్తే ఎమ్మెల్యేతో నిధులు మంజూరు చేయిస్తామన్నారు. సీసీ రోడ్డుకు నిధులు మంజూరు చేసిన



ఎమ్మెల్యేకు గ్రామస్తులంతా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్ రామ్ రెడ్డి, వాసు దేవ్ రెడ్డి, దేవాలయ కమిటీ చైర్మన్ బుచ్చిరెడ్డి, మాజీ సర్పంచ్ లు నడిపెల్లి నర్సింలు, మాజీ సర్పంచ్ నారాయణ గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మల్గారి కార్తీక్ రెడ్డి, నారాయణ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ లు బుల్కాపురం నరసింహారెడ్డి, గుడెపు రంగారెడ్డి, దేవాలయ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, నాయకులు పుల్లగుర్లబుచ్చిరెడ్డి, మాల్గారి రవీందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, కేశపల్లి శేఖర్ రెడ్డి, పందిరి రాఘవేందర్,నడిపెల్లి శ్రీశైలం, వెంకట్ రెడ్డి, గంగిడి మధుసూదన్ రెడ్డి,కేశపల్లి నర్సింహా రెడ్డి, కేశపల్లి చంద్రశేఖర్ రెడ్డి, బండారు బాల్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# అయ్యప్పలకు అన్నదానం మహాభాగ్యం

### కేఎన్ఆర్ కాలనీలో ఘనంగా అయ్యప్ప పడిపూజ

**జవహర్నగర్, డిసెంబర్ 4 (నినాదం):** అయ్యప్పలకు అన్నదానం చేయడం మహాభాగ్య మనీ మాలధారణ చేసిన అయ్యప్ప భక్తులు కఠిన నియయాలతో దీక్ష చేస్తారు. ఉదయాష్టమ సంధ్యలలో స్వామికి పూజలు చేస్తూ ఏకభుక్తం తింటూ 41 రోజుల పాటు దీక్షను మాలధారణ చేసిన అయ్యప్ప భక్తులు కఠిన నియయాలతో దీక్ష చేస్తారు. ఉదయాష్టమ సంధ్యలలో స్వామికి పూజలు చేస్తూ ఏకభుక్తం తింటూ 41 రోజుల పాటు దీక్షను కొనసాగిస్తారు. కఠిన నిమయాల్లో భిక్షకు అధిక ప్రాధాన్యత ఉంది. దీన్ని ఎక్కడబడితే అక్కడ చేయరాదు. దీక్షలో ఉన్న భక్తులకు అన్న దానం చేయడానికి చాలా మంది ముందుకు వస్తారు. దీని వల్ల వ్యక్తిగత పనుల కోసం దూర



ప్రాంతాల నుంచి భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా భిక్ష చేసే అవకాశం కలుగుతుంది. ఇలాంటి భక్తులకు వివిధ నగరాలు, పట్టణాల్లో దాతల సహకారంతో ఉచిత అన్నదానం నిర్వహి స్తున్నారు. జవహర్నగర్ గ్రేటర్ హైదరాబాద్ కేఎన్ఆర్ కాలనీలో అన్నదాన కర్త బాసెట్టి వీరేష్ ఆధ్వర్యంలో గురువారం అయ్యప్ప స్వాములకు మహా అన్నదార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బాశెట్టి వీరేష్ మాట్లాడుతూ అయ్య ప్పస్వాములకు పడిపూజ ద్వారా మహా అన్న దానం నిర్వహించడం మా పూర్వ జన్మ సుకృత మని ఈ భాగ్యం దక్కడం ఆ అయ్యప్ప మాకు కల్పించిన కరుణ కటాక్షాలేనని తెలిపారు. జ్యోతి స్వరూపుడు దేవదేవుడు, హరిహర పుత్రుడు, అయ్యప్ప స్వామి కరుణ కటాక్షాలు కాలనీ ప్రజల ందరితో పాటు జవహర్ నగర్ ప్రజలందరిపై ఉండాలని ఆ దేవదేవుని వేడుకుంటున్నట్టు తెలి పారు. ఈ కార్యక్రమంలో, నవీన్ స్వామి, ప్రణీత్ సామి, సౌమిత్ సామి, జమ్మయ్య గురుస్వామి, ప్రసాద్ స్వామి, కాలనీవాసులు, చంద్రశేఖర్, శంకర్, రాజు గౌడ్, మోహన్, వెంకటేష్ గౌడ్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నదానాన్ని స్వీకరించి అయ్యప్ప కృపకు పాత్రులయ్యారు.

## ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నిక

### ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల అధ్యక్ష కార్యదర్శులు రేశ్వంత్, చరణ్ గౌడ్



**చేవెళ్ళ డిసెంబర్ 04(నినాదం):** ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడి వాళ్ళ సమస్యలు అడిగి తెలుసుకున్నారు.. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల పరిధిలోని కార్యదర్శి మాట్లాడుతూ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయాలని అన్నారు,సర్వే నిర్వహించి సభ్యత్వ నమోదు చేసి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. .విద్యార్థులకు అక్షయపాత్ర భోజనాన్ని రద్దు చేయాలని మధ్యాహ్న భోజన కార్మికులతో పాఠశాల వద్ద వండించి పెట్టాలని అన్నారు.

**(ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తోల్కట్ట)** అధ్యక్షుడు వి.విష్ణు, కార్యదర్శి కె.నవీన్ చారి , కమిటీ సభ్యులు, ఎం.డి. ఆర్మన్ అలి, కె. జశ్వంత్ చారి, బి. మధు, కె.విష్ణు ,వినయ్, శివ కుమార్,విష్ణు ప్రసాద్, పండు, శైక్రేహాన్, ఎం.శ్రీకాంత్. గర్ల్స్ కన్వీనర్ కమిటీ, కె.రుచిత, ముంతః,మిస్బా, నూరియా,ప్రణవి, హిందూ మత, ఆశ్విత, గాయత్రి, మహేశ్వరి, అక్షిత. ఈ కార్యక్ర మంలో మండల నాయకులు విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సేవకుడిగా పనిచేస్తా..

### నాగర్గూడ సర్పంచ్ అభ్యర్థి బండ స్వరూప మహేందర్ గౌడ్

**చేవెళ్ళ డిసెంబర్ 04(నినాదం):** ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ సేవకుడిగా పనిచేస్తానని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బండ స్వరూప మహేందర్ గౌడ్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం లో భాగంగా షాబాద్ మండల పరిధిలోని



నాగర్ గూడ గ్రామంలో గడపగడపకు ప్రచారం జోరుగా ఉషారుగా సాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, సమస్యలను పరిష్కరించే పరిష్కరిస్తానని,అన్నారు. గ్రామంలోని మహిళలు యువతలో ప్రజలు అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కాలనీలో కరెంట్ సమస్యలు పరిష్కరించండి

**రాజేంద్రనగర్ డిసెంబర్ 2 (నినాదం):** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 18 వ వార్డు లో నీ కరెంటు సమస్యలను మంగళవారం ఏ ఈ మల్లేష్ కు తెలియజేసిన గోకరి సురేష్ గౌడ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ కాలనీ,



సాయి ద్వారకామై కాలనీలో త్రీఫేస్ కరెంటు తో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని ఏఈ ఎలక్ట్రికల్ మల్లేష్ కు తెలియడం జరిగిందన్నారు. స్పందించిన ఏ ఈ త్రీఫేస్ లైన్లు సమస్యను పరిష్కరించే విధంగా ప్రయత్నం చేస్తామని ఆయన తెలియజేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో లైన్ మ్యాన్ నరేందర్, నాయకులు ప్రవీణ్ గౌడ్, ఓంకార్ ,రమేష్ , తదితరులు కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఘనంగా బీజేపీ నాయకుడి జన్మదిన వేడుకలు

### వేడుకలలో పాల్గొన్న ఎంపీ ఈటెల రాజేందర్

**అల్వాల్, డిసెంబర్ 4 (నినాదం):** అల్వాల్ కిష్టమ్మ ఎంక్లేవ్ లో భారతీయ జనతా పార్టీ మల్కాజిగిరి అర్బన్ సెక్రటరీ చింతల మాణిక్య రెడ్డి 50వ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు ఈ వేడుకలకు మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ తినిపించి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కంటోన్మెంట్ వైస్ ప్రెసిడెంట్ సదాకేశవ రెడ్డి, నామినేటెడ్ మెంబర్ భానుక మల్లికార్జున్, గిరివర్ధన రెడ్డి,ప్రసన్న,మల్లికా రావ్, నరసింహ, రాజి రెడ్డి,శంకర్ యాదవ్, శ్రీనివాస్ వర్మ, కార్తీక్ గౌడ్, మురళి, సంజయ్ ,అనిల్ కుమార్ ,ఉదయ్ ప్రకాష్ ,వినయ్ శంకర్ ,సుజాత, మైపాల్ రెడ్డి, శ్రీనివాస్, వంశీ ,శ్రీధర్ రెడ్డి , లక్ష్మీనారాయణ రెడ్డి ,భూపాల్ రెడ్డి, అనిల్ మరియు పెద్ద సంఖ్యలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, స్థానిక వాసులు పాల్గొన్నారు.



## మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి : రవికుమార్ యాదవ్

**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** కాంగ్రెస్ ప్రభుత్వ రెండేళ్ల ప్రజా వంచక పాలనపై నిరసనగా తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఇందిరాపార్క్, ధర్నాచౌక్ వద్ద నిర్వహించబోయే మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. గురువారం మసీద్ బండ బీజేపీ కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి అధ్యక్షతన నియోజకవర్గ స్థాయిలోని ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు అరిగోసలు పడుతుంటే ప్రభుత్వం విజయోత్సవాలు, వారోత్సవాలు జరపడం సబబేనా అని ప్రశ్నించారు. 6 గ్యారంటీలు, 66 హామీలలో మీ ప్రభుత్వం ఎన్ని నెరవేర్చిందో ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. రైతులకు అన్యాయం చేసారని, 42 శాతం రిజర్వేషన్లు అని బి.సి లను వెన్నుపోటు పొడిచారని, లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, విద్యా భరోసా కార్డులు అని యువతకు, విద్యార్థులకు మొండిచేయి చూపించారని అన్నారు. నెలకు 2500, పెళ్ళికి లక్ష రూపాయల డబ్బు, తులం బంగారం అని మోసం చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలన అంటే అమ్మకాలు, అప్పులు, వసూళ్లు, బెదిరింపులు, ఇచ్చిన హామీలు అమలు చేయకుండా విజయోత్సవాలు, వారోత్సవాలు జరపడం అని ప్రజలకు తెలియదనుకుంటున్నారేమో ప్రజలు అన్ని గమనిస్తున్నారని అన్నారు. గత పదేళ్ల బి.ఆర్.ఎస్ పాలనను ఎలా తరిమికొట్టారో మీ రెండేళ్ల పాలనలోనే ప్రజలు ఎప్పుడు ఎన్నికలొస్తే అప్పుడు తరిమికొట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో అధికారం, పోలీసులను



ఉపయోగించి రిగ్గింగులు చేసి గెలిచేశామని సంబరాలు చేసుకుంటున్నారన్నారు. ఇక నుండి మీ ప్రభుత్వ ప్రజా వంచక పాలనపై నిరసనగళం విప్పుతూనే ఉంటామని, మీరిచ్చిన హామీలు నెరవేర్చే వరకు పోరాడుతుంటే ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అనిల్ గౌడ్, కార్యదర్శి మాణిక్ రావు, సీనియర్ నాయకులు వసంత్ యాదవ్, గోపాల్ రావు, డివిజన్ అధ్యక్షులు అరవింద్, శివాసింగ్, వేణుగోపాల్ రెడ్డి , ఆకుల లక్ష్మణ్, జితేందర్, శ్రీనివాస్ రెడ్డి, అరుణ్ కుమార్, బాలు యాదవ్, డివిజన్ నాయకులు అజిత్, భూపాల్ రెడ్డి, సత్యనారాయణ రాజు, రమణయ్య, పట్టాభిరామ్, ప్రభాకర్, శ్రీను, శివరాజ్, విజయేందర్, మహిళా నాయకురాళ్ళు పద్మ, విజయ లక్ష్మీ, మేరీ, సరోజా, కవిత, ఆదిలక్ష్మి, రాణి, శ్రీనివాస్ యాదవ్, శివా యాదవ్, ఆనంద్, భాషాశివ, సామ్రాట్, సాయి పటేల్, వేణు, నాగులు పాల్గొన్నారు.

# దుద్దెడ గ్రామాభివృద్ధే ధ్యేయం: శివకుమార్

**సిద్ధిపేట (నినాదం):** ప్రజల కష్టసుఖాలు తెలుసుకొని వారికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలు నెరవేర్చడమే తన కర్తవ్యమని దుద్దెడ గ్రామ మాజీ ఉప సర్పంచ్, ప్రస్తుత సర్పంచ్ అభ్యర్థి మిద్దె శివకుమార్ తెలిపారు. సిద్ధిపేట జిల్లా కొండపాక మండలం దుద్దెడ క్లస్టర్ లో గ్రామ సర్పంచ్ అభ్యర్థి గా ఆయన గురువారం నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ గా తనను ఆశీర్వదించాలని ప్రజల మధ్యలో ఉంటూ అనుక్షణం వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని తెలిపారు గ్రామంలో ఉన్న సమస్యలను తీరుస్తానని గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తానని తెలిపారు కార్యక్రమంలో పిల్లి నాగులు, ఖలీల్, ప్రదీప్ గౌడ్, జీకురు యాదగిరి, మహమ్మద్ నవీద్ కందుగుల కరుణాకర్, చిలుముల కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.



# శాతవాహన బాలికల వసతి గృహంలో ఆరోగ్య శిబిరం



**కరీంనగర్, డిసెంబర్ 4(నినాదం):** శాతవాహన విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని అన్యోన్య బాలికల వసతి గృహంలో రెనే హాస్పిటల్, రజిని ఫెర్టిలిటీ సెంటర్ సౌజన్యంతో ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ మెగా ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటే వారు చదువుపై శ్రద్ధ పెట్టగలరని తద్వారా మంచి మార్కులు సాధించుకొని ఉన్నత ఉద్యోగాలు సంపాదించు కోవచ్చని ప్రస్తుత కాలంలో ఆరోగ్యమే మహాభాగ్యం అని విషయాన్ని చాలా బాగా గుర్తుపెట్టుకోవాలని ముఖ్యంగా విద్యార్థినులు సమతుల్యమైన ఆహారం తీసుకోకపోవడం వల్ల ఆరోగ్యం దెబ్బతిని వ్యాధులు వచ్చే అవకాశం ఉందని తమ పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలని సౌకర్యాల కల్పనలో తాను అందుబాటులో ఉంటానని తెలిపారు. రిజిస్ట్రార్ ఆచార్య జాస్తి రవికుమార్ వసతి గృహంలో చికిత్స గదిని ప్రారంభించారు. గైనకాలజిస్ట్ డాక్టర్ రజనీ ప్రియదర్శిని మాట్లాడుతూ ప్రతి విద్యార్థినులు మూడు నెలలకు ఒకసారి తమ ఆరోగ్యాన్ని చెక్ చేసుకోవాలని తమ ఆహారంలో పళ్లకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. 450 మంది విద్యార్థినులకు పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెనీ హాస్పిటల్ కు చెందిన జనరల్ ఫిజీషియన్ డా.సుస్మిత, పవన్ ప్రసాద్, సోనాలిక, శ్రీవాణి విశ్వవిద్యాలయ ఓఎస్డి టు వి సి డాక్టర్ హరికాంత్, డాక్టర్ సరసిజ, సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమాకాంత్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సూరేపల్లి సుజాత, చీఫ్ వార్డెన్ డాక్టర్ నజిముద్దీన్ మునావర్, వార్డెన్లు డాక్టర్ కిరణ్, డాక్టర్ కృష్ణకుమార్, సావిత్రి, సంధ్య విద్యార్థినులు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి రోశయ్య వర్ధంతి వేడుకలు



**జమ్మికుంట, డిసెంబర్ 5 (నినాదం):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పటి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కి ముఖ్య సలహాదారుడుగా పోషించిన వ్యక్తి కొణిజేటి రోశయ్య అని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ గుర్తు చేశారు. గురువారం జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో దివంగత నేత రోషయ్య వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను పెట్టిన మహనీయుడు రోశయ్య అన్నారు. గతంలో మున్సిపల్ ఉద్యోగులకు కార్మికులకు జీతభత్యాలు సాధన నిధులనుండి ఇచ్చేవారని, 4-5 నెలలకు ఒకసారి వేతనాలు అందేవని, మున్సిపల్ కార్మికులు ఉద్యోగులు రాష్ట్ర అభివృద్ధికి పాటు పడుతున్నారని గ్రహించి ఈ విషయంపై కులంకుశంగా చర్చించి అప్పటి ఆర్థిక మంత్రి రోషయ్య సలహాలతో ఒకటో తేదీని మున్సిపల్ ఉద్యోగులకు మున్సిపల్ కార్మికులకు అందరికీ జీతాలు అందించే విధంగా కృషి చేసిన మహనీయులు రోశయ్య అని అన్నారు. అందరికీ ఒకటో తేదీ 010 కింద జీతాలు అందించారని గుర్తు చేయించారు. దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణానంతరం ఆర్థిక మంత్రి రోశయ్య కొంతకాలం ముఖ్యమంత్రి పదవి బాధ్యతలు చేపట్టారు. ఆయన చేసిన సేవలు మరవలేనివని ఆయన ఎందరికో స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జి రాజిరెడ్డి, టిపిఓ శ్రీధర్, అకౌంట్ ఆఫీసర్ రాజశేఖర్ రెడ్డి, ఏఈ వికాస్, టిపిస్ రాజకుమార్, టిపిబివో దీపిక, సీనియర్ అసిస్టెంట్ వాణి, భాస్కర్, శ్రీనివాస్, సానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

# వలస కార్మికుల పిల్లల చదువును ప్రోత్సహిస్తాం

**ఇటుక బట్టీల్లో పిల్లలను బడిలో చేర్పించడం**

**గట్టుభూత్కూర్‌లో ప్రత్యేక తరగతి ప్రారంభం**

**కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్, డిసెంబర్ 4(నినాదం):** జిల్లాలోని వలస కార్మికుల పిల్లల చదువును ప్రోత్సహిస్తామని, ఇందు కోసం జిల్లాలో ఎంపిక చేసిన పాఠశాలల్లో వారికి ప్రత్యేక తరగతి గదు లను నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. గంగాధర మండలం గట్టుభూత్కూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో వలస కార్మికుల పిల్లల కో సం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన తరగతి గదిని కలెక్టర్ గురువారం ప్రారంభించారు. ఇక్కడ 42 మంది వలస కార్మికుల పిల్లలని గుర్తించి విద్యా బుద్ధులు నేర్పిస్తున్నారు. ఈ సంద ర్భంగా తరగతి గదిలోని చిన్నారు లను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వివిధ భాషల్లో పలుకరించి చదు వు, స్వస్థలం, కుటుంబ సభ్యుల వివరాల వంటివి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో వలస కా ర్మికుల పిల్లలందరినీ గుర్తించి వారికి సమీప పాఠశాలల్లో ప్రత్యేక తరగతి గదిలో విద్యా బోధన చేస్తున్నామని తెలిపారు. గత ఏడాది సుమారు 500 మంది విద్యార్థులను పాఠశాలలో చేర్పి చదువు చెప్పించామని అన్నారు. ఈ సంవత్సరం కూడా మరిన్ని పాఠశాలల్లో ఈ పిల్లల కోసం ప్రత్యేక తరగతి గదులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పాఠశాలకు వచ్చే పిల్లలందరికీ మధ్యాహ్న భోజనం, పోషకాహారం అందిస్తామని తెలిపారు. ప్రత్యేక మెడికల్ క్యాంపు ల ద్వారా వారి ఆరోగ్యాన్ని పరిరక్షిస్తామని అన్నా రు. వలస కార్మికుల పిల్లల కోసం ఏర్పాటు చేసే పాఠశాలల్లో అన్ని రకాల వసతులు కల్పించాలని అధి కారులను ఆదేశించారు. ఇటుక బట్టీల యజమానులతో మాట్లాడి పాఠశాల వరకు రవాణా సదు పాయం ఉండేలా చూడాలని సూ చించారు.

**పూర్వ ప్రాథమిక పాఠశాల సందర్శన**

విద్యాశాఖ ఆధ్వర్యంలో గట్టుభూత్కూరు మండల ప్రాథమిక పాఠశాలలోని పూర్వ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. ఇక్కడ పూర్వ ప్రాథమిక విద్య అభ్యసిస్తున్న పిల్లలతో మమేకమయ్యారు. ఆటపాటలతో కూడిన విద్యను అందించాలని, ఇందుకోసం ప్రభుత్వం నుండి వచ్చిన అన్ని ఆట వస్తువులను, పుస్తకాలను వినియోగించాలని సూచించారు. పూర్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల నమోదు, హాజరు శాతం పెంచాలని అన్నారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ రజిత, మండల విద్యాధికారి ఏనుగు ప్రభాకర్ రావు తదితరులు ఉన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోండి

**గవర్నర్‌కు డబ్లూజేఐ వినతి**

**యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు నందనం కృపాకర్**




**కరీంనగర్, డిసెంబర్ 4(నినాదం):** రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను, బిఎంఎస్ అనుబంధ వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర శాఖ గురువారం గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ దృష్టికి దృష్టికి తీసుకెళ్ళింది. యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు నందనం కృపాకర్, అధ్యక్షుడు రాణా ప్రతాప్ (రజ్జు భయ్యా), ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్, కార్యదర్శి శివనాథుని ప్రమోద్ కుమార్, కప్పర ప్రసాద్ తదితరులతో కూడిన ప్రతినిధి బృందం గురువారం లోకభవన్ లో గవర్నర్ ను కలసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించింది. రాష్ట్రంలోని జర్నలిస్టులకు సంబంధించి అక్రిడికేషన్ల జారి,ప్రక్రియలో రెండేళ్లుగా జరుగుతున్న జాప్యాన్ని యూనియన్ ప్రతినిధి బృందం గవర్నర్ దృష్టికి తీసుకువచ్చింది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం 219 కార్మిక చట్టాల స్థానంలో తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్ లలో ఎలక్ట్రానిక్, డిజిటల్, వెబ్ మీడియాకు అవకాశం కల్పించడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపింది. తెలంగాణ మీడియా అక్రిడిటేషన్ పాలసీలో కేంద్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు డిజిటల్,వెబ్ జర్నలిస్టులకు అవకాశం కల్పించాలని కోరింది. ఆరోగ్య బీమా అమలులో అంతులేని నిర్లక్ష్యం గ్రామీణ జర్నలిస్టులకు శాపంగా పరిణమించిందని యూనియన్ నేతలు గవర్నర్ దృష్టికి తెచ్చారు. రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులందరికీ ప్రభుత్వం హెల్త్ కార్డులు జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో జర్నలిస్టుల నివేశన స్థలాల సమస్యలు ఏళ్ళ తరబడి కొలిక్కి రాకపోవడం వల్ల జర్నలిస్టుల సొంతింటి కల నెరవేరడం లేదన్నారు. ఈ విషయంలో సత్వర నిర్ణయం. తీసుకునే విధంగా ప్రభుత్వానికి,సూచన చేయాలని కోరారు. హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న జర్నలిస్టులకు మెట్రోలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు. అదే విధంగా జాతీయ రహదారులపై టోల్ ప్లాజాల వద్ద,జర్నలిస్టులకు రాయితీ కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి వెలువడుతున్న స్థానిక, దినపత్రికల మనుగడ కోసం సమాచార శాఖ కార్యాలయంలో ఎన్ ప్యానల్ మెంట్ వేగవంతం. చేయాలని, అర్హత గల పత్రికల ఎన్ ప్యానల్ మెంట్ పూర్తి చేస్తూ,పెరిగిన ధరలకు అనుగుణంగా వాటి రేట్ కార్డు పెంచాలని కోరారు.

## కాంగ్రెస్, బిఆర్ఎస్ నుంచి

# బిజెపిలో భారీ చేరికలు

**-గ్రామాల అభివృద్ధి బిజెపి తోనే సాధ్యం**

**-బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**



**జమ్మికుంట, డిసెంబర్ 5 (నినాదం) :** హుజురాబాద్ నియోజకవర్గం లోని జమ్మికుంట, ఇల్లంతకుంట మండలంలోని మాచినపల్లి గ్రామం, మల్యాల గ్రామంలో నుండి బిజెపి పార్టీలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా వారికి బీజేపీ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హుజురాబాద్ నియోజకవర్గం లో అభివృద్ధి కొరకై నిరంతరం కృషి చేస్తున్నారని రాబోయే సర్పంచ్ ఎన్నికల తర్వాత అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారని వారు అభివృద్ధిని చూసి మేము పార్టీలో చేరామని టిఆర్ఎస్ నాయకుడు పర్లపెల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకురాలు గుడి కందుల పావని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, పుప్పాల రఘు, మండలాధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు, బైరెడ్డి రమణారెడ్డి, కొలకాని రాజు, తూర్పాటి రాజు, ఉప్పుల రమేష్, బండారి తిరుపతి యాదవ్, దొంతర వీణ రమేష్ యాదవ్, పర్రెపల్లి మనమ్మ, సంపత్ రావు, సాంబమూర్తి, శ్రీనివాస్, అబిడి తిరుపతిరెడ్డి, రావుల విజయ్, కైలాసకోడి గణేష్, చేర్యాల విజయ్ మరియు అనేకమంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్‌జిఎఫ్ జాతీయస్థాయి

# బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపిక



**కరీంనగర్, డిసెంబర్ 4(నినాదం):** క్రీడలలో చాలా లాభాలు ఉంటాయని ప్రధానంగా విద్యార్థులకు ఉపకరిస్తాయని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో పాఠశాల కు చెందినటువంటి విద్యార్థులు జాతీయస్థాయి ఎస్జీఎఫ్ పోటీలకు ఎంపికైన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రపంచంలోని శక్తివంతమైన క్రీడలలో బాస్కెట్బాల్ క్రీడా ఒకటని విద్యార్థులకు అవగాహన కల్పించాలని వారు చెప్పారు. పాఠశాల స్థాయిలో విద్యార్థులకు వ్యాయామ ఉపాధ్యాయులచే శిక్షణ ఇప్పిస్తూ వివిధ స్థాయిలో నిర్వహింపబడేటువంటి పోటీలకు ఎంపిక చేస్తున్నామని వారు తెలిపారు. విద్యార్థులకు కావలసినటువంటి వనరులు సైతం కల్పించి వారిలో దాగివున్న ప్రతిభను వెలికి తీస్తున్నామని చెప్పారు. ఇటీవల కాలంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించినటువంటి,ఎస్జీఎఫ్ రాష్ట్రస్థాయి బాస్కెట్బాల్ పోటీలలో పాఠశాలకు చెందినటువంటి బి. సిద్ధార్థ, 10వ తరగతి మరియు ముక్తహాసిని 9వ తరగతి అత్యుత్తమ ప్రతిభను కనబరచడమే కాకుండా కాకుండా జాతీయ స్థాయి పోటీలకు సైతం ఎంపిక అవ్వడం చాలా గొప్ప విషయం అని చెప్పారు. జాతీయ స్థాయి పోటీలలోను విశేష ప్రతిభను ఆకాంక్షిస్తూ పుష్పగుచ్ఛాలను అందజేసి ముందస్తుగా శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు పెద్దపల్లి విద్యార్థి



**పెద్దపల్లి ప్రతినిధిడిసెంబర్04(నినాదం):** రాష్ట్రస్థాయి క్రికెట్ జట్టు ఎంపిక పోటీలకు పెద్దపల్లి విద్యార్థి బెజ్జంకి భృవిక్ చంద్రన్ చారి ఎంపికయ్యాడు. జిల్లాస్థాయి అండర్ 14జట్టు ఎంపికలో భాగంగా ఇటీవల రాజన్న సిరిసిల్ల జిల్లాలో జరిగిన పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన భృవిక్ సెలెక్టర్ల దృష్టిని ఆకర్షిం చాడు. ఎడమచేతి వాటంతో పరుగుల వరద సృష్టించాడు. దీంతో భద్రాచలంలో జరిగే రాష్ట్ర జట్టు ఎంపిక పోటీలకు అర్హత సాధిం చాడు. పెద్దపల్లిలోని హోలీ ఫెయిత్ పాఠశాలలో భృవిక్ 8వ తరగతి చదువుతున్నాడు. భృవిక్ ఎంపిక పట్ల పలువురు క్రికెట్ కోచులు, క్రీడాకారులు, క్రికెట్ అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్ర జట్టుకు భృవిక్ ఎంపికయితే మరోసారి జాతీయ వార్తల్లో పెద్దపల్లి పేరు నిలవనుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

# పంచాయతీ ఎన్నికలకు పటిష్ట భద్రత



**-నామినేషన్ కేంద్రాలు పరిశీలించిన సీపీ గౌష్ ఆలం**

**జమ్మికుంట, డిసెంబర్ 5 (నినాదం):** కరీంనగర్ జిల్లాలో మూడు దశల్లో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పటిష్ట భద్రత ఏర్పాటు చేసినట్లు పోలీసు కమిషనర్ గౌష్ ఆలం తెలిపారు .మూడవ విడత నామినేషన్ల స్వీకరణ కేంద్రాల వద్ద మరియు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లను సీపి గురువారం పర్యవేక్షించారు.?మూడవ విడత ఎన్నికలు జరగనున్న వీణవంక, జమ్మికుంట, హుజురాబాద్, ఇల్లందుకుంట, సైదాపూర్ మండలాల్లో నామినేషన్ల స్వీకరణ కేంద్రాలు పరిశీలించారు.? ఎన్నికలు సజావుగా సాగేందుకు వీలుగా, సీపీ పలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శిం చారు. వీణవంక మండలంలోని చల్లూరు, మామిడాల పల్లిబీ జమ్మికుంట పరిధిలోని జగ్గయ్యపేట, వల్భాపూర్ ఇల్లందుకుంట మండలంలోని నాగంపేట, టేకుర్తిబీ హుజు రాబాద్ మండలంలోని పెద్దపాపయ్యపల్లి, చిన్నపాప య్యపల్లి పరిశీలించి పటిష్ట భద్రత చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులకు సూచించారు. పోలింగ్ కేంద్రాల పరిసరాలు కవర్ అయ్యేలా సీసీ కెమెరాల ఏర్పాటు చేయాలని అధికారులకు సీపీ సూచిం చారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకుం టామని పేర్కొన్నారు. హుజురాబాద్ ఏసీపీ మాధవి, ఇన్స్పెక్టర్లు లక్ష్మీనారాయణ, కరుణా కర్, రామకృష్ణ, ఎస్సైలు ఆవుల తిరుపతి, క్రాంతికుమార్‌లతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో భారీగా చేరికలు



**పెద్దపల్లి రూరల్, డిసెంబర్ 04(నినాదం):** పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధి మరియు ప్రజా సేవకు ఆకర్షితులై పెద్దపల్లి మండలంలోని హనుమంతునిపేట గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వారిని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాధరంగ ఎమ్మెల్యే విజయ రమణారావు ఆహ్వానించారు. మ్యాదగోని శ్రీనివాస్ గౌడ్, సత్యం, కారుపాకల రమేష్, నూను భూమయ్య, గుర్రం సతీష్, గుర్రం సదయ్య, పడాల తిరుపతి, గుర్రం రాజేశం, గుర్రం తిరుపతి, దామ కనకయ్య, పల్లె ఆనంద్, పులిపాక రవి, మారుపాక సమ్మయ్య, గుర్రాల తిరుపతి, ఈర్ల నరేష్, ఆరేపల్లి అభిషేక్, కంది రాజయ్య, కలవేన సురేందర్, కందుల సమ్మయ్య, సలిగంటి రాయమల్లు, ఆరేపల్లి శ్రీనివాస్, నాకని జంపయ్య, ఆరేపల్లి దీపక్, అక్షయ్, రవి, రామస్వామి, పులిపాక శ్రీనివాస్, ముత్యం శ్రీను, శనిగరం స్వామి, కందుల శేఖర్, తాళ్ళపల్లి అంజయ్య, పేర్క దుర్గయ్య, గుర్రాల సతీష్, తీగల రమేష్, బాలసాని శంకర్ గౌడ్, నర్రా రాము, కంది సతీష్, ఎర్రం సదయ్య, కలవేన మల్లేష్, గుర్రం రాజయ్య, దామ సతీష్ కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో హనుమంతునిపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ కేంద్రాలను

# పరిశీలించిన సిపి గౌష్ అలం



**జమ్మికుంట, డిసెంబర్ 5 (నినాదం):** వీణవంక మండలం లోని చల్లూరు, కోర్కల్ ,వీణవంక, వల్భాపూర్ గ్రామాల్లో నామినేషన్ కేంద్రాలను కరీంనగర్ సిపి గౌస్ ఆలం గురువారం పరిశీలించారు. హుజురాబాద్ నియోజకవర్గంలో జరుగుతున్న మూడో విడత నామినేషన్ కేంద్రాలను కరీంనగర్ సిపి గౌస్ అలం పరిశీలించారు. వీణవంక మండలంలోని చల్లూరు కోర్కల్ వీణవంక గ్రామాలలో గల నామినేషన్ కేంద్రాలను పరిశీలించి పోలీసులకు తగు సూచనలను ఇచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో సిపి గౌస్ అల్లం మాట్లాడుతూ నామినేషన్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని నామినేషన్ ప్రక్రియను సైతం ఎలాంటి గొడవలకు తావివ్వకుండా ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరు పోలీస్ శాఖకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ముందస్తుగా పాత నేరస్తులను బైండోవర్ చేయడం జరిగిందని గతంలో నేరాలకు పాల్పడిన వారు సైతం ఎలాంటి ఇబ్బందులు చేయకుండా ప్రతి ఒక్కరు ఓటును సద్వినియోగం చేసుకునే విధంగా సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఏసిపి మాధవి, వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి రూరల్ సీఐ లక్ష్మీనారాయణ తోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# యువతరాజకీయాల్లోకి రావాలని ప్రోత్సాహిస్తున్న యువ నాయకుడు

**చెన్నూర్ డిసెంబర్ 4 (నినాదం):** జైపూర్ మండలం యువత రాజకీయాల్లోకి రావాలనే లక్ష్యంతో యువ నాయకుడు ప్రకటించిన పథకానికి మంచి స్పందన లభిస్తోంది. చెన్నూర్ అసెంబ్లీ ఇండియన్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మొహమ్మద్ ఇలియాజుద్దీన్ ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ, ఇప్పటికే కొంతమంది యువ అభ్యర్థుల నామినేషన్ డిపాజిట్ రుసుములను స్వయంగా చెల్లించారు జైపూర్ మండల వ్యాప్తంగా సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్గా పోటీ చేయాలనుకున్న 18-35 సంవత్సరాల మధ్య ఉన్న ఎస్సీ/ఎస్టీ/బిసి మరియు జనరల్ యువ అభ్యర్థులు ముందుకు రావడంతో, వారి ఆర్థిక భారాన్ని తగ్గించి రాజకీయాల్లోకి రావడానికి ప్రోత్సాహకంగా అవకాశం కల్పించాలనే ఉద్దేశ్యంతో ఆయన ఈ చర్య చేపట్టారు ఇలియాజుద్దీన్ ఇప్పటికే కొన్ని గ్రామాల యువ అభ్యర్థులకు సర్పంచ్ పోస్టుకు ?1,000 / 2,000, వార్ మెంబర్ పోస్టుకు ?250 / ?500 నామినేషన్ ఫీజులను వ్యక్తిగతంగా చెల్లించారు. యువతకు సర్పంచ్‌గా గెలవడం ద్వారా ప్రజలకు ప్రత్యక్ష సేవ చేసే పెద్ద అవకాశం మాత్రమే కాదు, ప్రభుత్వం అందించే నెల జీతం ?7,500 కూడా లభిస్తుంది అని ఆయన ప్రత్యేకంగా తెలియజేశారు.

# విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్స్ ప్రధానం



**కరీంనగర్, డిసెంబర్ 4(నినాదం):** స్థానిక నగరంలోని పారమిత ఉన్నత పాఠశాల స్కౌట్స్ అండ్ గైడ్స్, నవంబర్ 23 నుండి 29 వరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని లక్నోలో నిర్వహించిన 19 వ జాతీయ స్థాయి జంబూరి క్యాంపులో 10 మంది స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు పాల్గొన్నారని పారమిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ తెలిపారు. జాతీయ స్థాయి జంబూరి క్యాంపులో భాగంగా నవంబర్ మాసంలో ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని లక్నోలో వికసిత్ యువ వికసిత్ భారత్ అనే నినాదంతో నిర్వహించిన జంబూరి క్యాంపుకు కరీంనగర్ జిల్లా నుండి 18 మంది విద్యార్థులను ఎంపిక చేయగా అందులో పారమిత పాఠశాల నుండి 9 వ తరగతి చదువుతున్న పి. శ్రీనిక, పి. శ్రీజై 8 వ తరగతి చదువుతున్న అర్ దివిజ, పి. వర్ణిక, కె. శ్రీహిత, ఎమ్. సాన్విక, కె. కీర్తి చైతన్య, ఎమ్. తనుశ్రీ , సి.హెచ్. సమర్థ్ , కె. రాజేష్ లు గైడ్ కెప్టెన్ రజిత ఆధ్వర్యంలో ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని లక్నోలో జరగిన జంబూరి క్యాంపుకు ఎంపిక కావడం జరిగింది. క్యాంప్ లో భాగంగా వారం రోజులపాటు నిర్వహించిన,ఇట్టి పోటీలలో పాల్గొని విజయాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు పాఠశాలలో జరిగిన అభినందన సభలో పాఠశాల అధినేత డా: ఇ. ప్రసాదరావు మెరిట్ సర్టిఫికెట్స్ ప్రధానం చేసి అభినందించారు. డైరెక్టర్లు ప్రసూన, రశ్మిత, అనుకర్ రావు, వినోద రావు, వి. యు.యం ప్రసా ద్, హనుమంతరావు, ప్రధానో పాధ్యా యులు ప్రశాంత్, బాలాజి, కవిత సమ న్వయ కర్త శ్రీనాథ్, గైడ్ కెప్టెన్ రజిత, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులను అభినందించారు.

# కోరపల్లిలో పోచమ్మ తల్లి బోనాలు



**జమ్మికుంట, డిసెంబర్ 5 (నినాదం):** జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామానికి చెందిన ముదిరాజ్ కులస్తులు పోచమ్మ తల్లి బోనాలను ఘనంగా నిర్వహించారు. పోచమ్మ తల్లి బోనాల సందర్భంగా ప్రతి ఇంటి నుండి మహిళలు నెత్తిన బోనాలను పెట్టుకుని డప్పు చప్పుల మధ్య ఊరేగింపు నిర్వహిస్తూ నృత్యాలు చేస్తూ పోచమ్మ తల్లికి గ్రామదేవతలకు భవనాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామము సుభిక్షంగా పాడిపంటలతో సంతోషంగా ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలను నిర్వహించారు.

# రైలు కిందపడి యువకుడి ఆత్మహత్య



**జమ్మికుంట, డిసెంబర్ 5 (నినాదం):** జమ్మికుంట మండలంలోని తనుగుల గ్రామానికి చెందిన రజనీకాంత్(31) అనే యువకుడు ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. రైల్వే హెడ్ కానిస్టేబుల్ తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం తనుగుల గ్రామానికి చెందిన రజనీకాంత్ ట్రాక్టర్ నడుపుకుంటూ జీవనం కొనసాగించేవాడు. దీనికి తోడు ఇటీవల అనారోగ్యం పాలు కావడంతో గతంలో చేసిన అప్పులు తీర్చలేక తీవ్ర మనస్తాపం చెంది గురువారం తెల్లవారుజామున విలాసాగర్ గ్రామ శివారులో గల రైల్వే ట్రాక్ పై ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి తల్లి రమ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. రజనీకాంత్ మృతితో తనుగుల గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# నగర కాంగ్రెస్ నాయకులతో అత్యవసర సమావేశం


**-కార్పొరేషన్ అర్బన్ డిసిసి అధ్యక్షులు వైద్యుల అంజన్‌కుమార్**



**కరీంనగర్, డిసెంబర్ 4 (నినాదం):** కరీంనగర్ కార్పొరేషన్ లోని కాంగ్రెస్ నాయకులతో అత్యవసర సమావేశం ఎజెండా రేపు నూతనంగా నియమింపబడ్డ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మేడి పల్లి సత్యంకి ఘనంగా స్వాగతం పలకాలని ఎజెండా, టు ప్రతి బూతు నుంచి 100 సంతకాల సేకరణ చేయాలని ఓట్ చోరీ మీద ఈ రెండిటి మీద అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగింది కరీంనగర్ కార్పొరేషన్ అర్బన్ డిసిసి అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎస్సీ సెల్ ఎస్టీ సెల్ మైనార్టీ సెల్ మహిళా కాంగ్రెస్ బీసీ సెల్ యూత్ కాంగ్రెస్ నగరంలోని నగర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## చెక్ డాం పరిశీలనకు

# నిజ నిర్ధారణ కమిటీ సభ్యుల రాక



**జమ్మికుంట, డిసెంబర్ 5 (నినాదం):** కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం తనుగుల గ్రామ శివారులో మానేరు నదిపై చెక్ డ్యామ్ ను 23 కోట్ల ఖర్చుతో నిర్మించిన చెక్ డ్యాంను స్థానిక ఇసుక మాఫియా జిలెటిన్ స్టిక్స్ తో పేల్చివేసినట్టు సాగునీటి శాఖ ఉప కార్యనిర్వాహక ఇంజనీరు పాలకుర్తి రవి జమ్మికుంట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయం తెలుగు, ఇంగ్లీష్ పత్రికలు ఫోటోలతో సహా ప్రచురించిన వార్తలు నిజ నిర్ధారణ కమిటీ సభ్యుల దృష్టికి వచ్చింది. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి నిజానిజాలు ప్రజలకు తెలియజేయడానికి తగిన చర్యలను ప్రభుత్వానికి సూచించడానికి తెలంగాణ జలవనరుల అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ప్రకాశ్ ఆధ్వర్యంలోమేధావులు, ఇంజినీర్లు, జర్నలిస్టులు తనుగుల చెక్ డ్యామ్ ను సందర్శించి మీడియా తో తమ అభిప్రాయాలను తెలుసుకునేందుకు రావడం జరుగుతుంది. శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు చెక్ డాం పరిశీలనతో పాటు మీడియా సమావేశం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోనిజనిర్ధారణ కమిటీ సభ్యులు తెలంగాణ జలవనరుల అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ప్రకాష్, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ మాజీ ఉపకులపతి ప్రొఫెసర్ సీతారామారావు, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ రాఘవరెడ్డి, సాగునీటిశాఖ విశ్రాంత సూపరిండెంటెంట్ ఇంజనీర్ దామోదర్ రెడ్డి, విశ్రాంత సూపరింటెండెంట్ ఇంజనీర్ వెంకటేశం, శ్రీధర్ రావు, తెలంగాణ ఉద్యమకారుడు సీనియర్ జర్నలిస్ట్ పిట్టల రవీందర్, తెలంగాణ వికాస సమితి రాష్ట్ర కార్యదర్శి ఏ శ్రీనివాస్, తెలంగాణ వికాస సమితి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మల్లోజుల విజయనంద్ ,సీనియర్ జర్నలిస్ట్ బుచ్చన్న, శంకర్ తదితరులు హాజరుకానున్నట్లు వెల్లడించారు.

# మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి తిరుపతి పటేల్



**కరీంనగర్, డిసెంబర్ 4(నినాదం):** తెలంగాణ రాష్ట్రంలో మున్నూరుకాపుల ఐక్యతకు రాజ్యాధికార దిశగా పని చేస్తానని తెలుపుతూ నా నియామకానికి సహకరించిన రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు పుటం పురుషోత్తం పటేల్ కి, స్థానిక కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర మంత్రి బండి సంజయ్ , ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ , కరీం నగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ , రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరి శంకర్, జిల్లా మున్నూరు కాపు సంఘ అధ్యక్షులు బొమ్మ రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి నలువల రవీం దర్ మంకమ్మ తోట మున్నూరు కాపు సంఘ అధ్యక్షుడు ముప్పిడి సునీల్ కుమార్ పటేల్, నా రాష్ట్ర కార్యవర్గంలోని సభ్యులు కనకం అమర్ పటేల్ , దామర సంతోష్ పటేల్, కంజర్ల రేణుక, తదితర కుల బాంధవులందరికీ పేరు, పేరునా ధన్యవాదాలు తెలియపరుస్తున్నాను అన్నారు.

# డ్రగ్స్ రహిత జిల్లా లక్ష్యంగా పనిచేయాలి

**రైల్వే, బస్ స్టేషన్లలో నిఘా పెంచి ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలి**

**కలెక్టర్ అండ్ మేజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**



**మహబూబాబాద్ డిసెంబర్ 4(నినాదం):** జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా చేయడంలో అధికారులు, పోలీసు శాఖ సమన్వయంతో కృషి చేయాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో లిజిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్లి రెవెన్యు అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్ తో కలిసి నేషనల్ నార్కోటిక్స్ కో-ఆర్డినేషన్ జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎవరైనా మాదక ద్రవ్యాల రవాణా, వినియోగం చేస్తే ఎన్డీపీఎస్ చట్టం ప్రకారం శిక్షార్హులవుతారని తెలిపారు. మాదక ద్రవ్యాల నియంత్రణకు ముఖ్యంగా యువతను దృష్టిలో ఉంచుకుని జిల్లాలోని కళాశాలల్లో పోలీసు శాఖ ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మాదకద్రవ్యాల అలవాటుకు ఎవరూ బానిసలు కారాదని, ముఖ్యంగా యువత మేల్కొని డ్రగ్స్‌ను వదులుకోవాలని సూచించారు. వైద్య, ఆరోగ్యం, రెవెన్యూ, విద్య, అటవీ, డ్రగ్స్ తదితర శాఖల అధికారులు అందరూ పోలీసు శాఖతో సమన్వయం చేసుకుని మాదక ద్రవ్యాల నియంత్రణకు కృషి చేయాలని తెలిపారు. జిల్లాలోని రెవెన్యూ, మార్కెటింగ్, అటవీ, పోలీసు అన్ని చెక్‌పోస్టుల్లో పటిష్ట నిఘా పెట్టాలని చెప్పారు. డిగ్రీ, ఇంటర్మీడియట్ కాలేజీల ప్రిన్సిపాల్స్, ఎంఈవోలతో శిక్షణా అవగాహన కార్యక్రమాలు చేయాలని, అలాగే అందరూ వైద్యాధికారులు, ఏరియా హాస్పిటల్స్, సీహెచ్‌సీలలో ఎక్కడైనా మాదక ద్రవ్యాలు సేవించి ఎవరైనా వస్తే అలాంటి వారి వివరాలను పోలీసు శాఖకు అందజేయాలని సూచించారు.

అలాగే వీఆర్ఏ, వీఆర్‌వోలకు గ్రామాల్లో డ్రగ్స్ సేవిస్తున్న వారి వివరాలను తెలియజేసేలా తగు ఆదేశాలు జారీ చేయాలని ఆర్డీవోలకు సూచించారు. జిల్లాలో విస్తృత ప్రత్యేక తనిఖీలు నిర్వహించి డ్రగ్స్ ల నాణ్యత ప్రమాణాలు, మందుల చిట్టి లేకుండా మందులు లేకుంటే ఎట్టి పరిస్థితిలో మందులు పంపిణీ చేయబడదని సంబంధిత మెడికల్ షాపుల యజమానులకు తెలిపాలని అన్నారు,సమావేశంలో డీఎస్పీ తిరుపతి రావు,ఎక్సైజ్ శాఖ అధికారి కిరణ్ కుమార్ , ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దేశీ రామ్ నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి విజయ నిర్మల, డ్రెస్ ఇన్స్పెక్టర్ ఉమారాణి, తదితరులు పాల్గొన్నారు.

## స్నేహపూర్వకమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకోవాలి

**మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామసహాయం సత్యనారాయణ రెడ్డి**



**డోర్నకల్/మరిపెడ డిసెంబర్ 04(నినాదం):** స్థానిక సంస్థల ఎన్నికల్లో బరిలో నిలిచిన అభ్యర్థులు డా బీమ్ రావు అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తిని చాటుకోవాలని సీనియర్ రాజకీయ నాయకులు, మహబూబాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామసహాయం సత్యనారాయణ రెడ్డి కోరారు. మండలంలోని తానంచర్లలో ఆయన మాట్లాడుతూ అభ్యర్థి ప్రత్యర్థి మధ్య స్నేహపూర్వక వాతావణం ఉండాలని వ్యక్తిగత కక్ష కార్పణ్యాలకు చోటు లేకుండా మసులుకోవాలని కోరారు.అనవసరమైన ఖర్చులు పెట్టి అప్పుల పాలు కావద్దని లేని పోని ఘర్షణలతో కేసుల పాలు కావద్దని కోరారు.కేసులతో ఉజ్వల భవిష్యత్ దూరం కానుందని విచారం వ్యక్తం చేశారు.ఎన్నికల పోటీ ఈ రోజు ఉంటుందని జీవిత కాలం గ్రామాల్లో కలిసి మెలసి ఉండవలసి ఉంటుందన్నారు. గెలిచిన ఓడిన సమన్వయంతో గ్రామాభివృద్ధికి కృషి చేయాలన్నారు.రాజ్యాంగ స్ఫూర్తి మనందరి బాధ్యత అన్నారు.

## హోంగార్డ్ రైజింగ్ డే వేడుకలు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో హోంగార్డ్ రైజింగ్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ప్రారంభించిన అనంతరం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో వనమహోత్సవంలో భాగంగా మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణకు శ్రీకారం చుట్టారు. అలాగే హోం గార్డ్ల వాలీబాల్ క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ హోం గార్డ్ల కోసం నిర్వహించే ఇలాంటి క్రీడా కార్యక్రమాలు మానసిక ఉల్లాసం, జట్టు స్ఫూర్తి, శారీరక దృఢత్వం సేవాభావం పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. అలాగే విధి నిర్వహణలో శ్రద్ధ, క్రమశిక్షణ, సమన్వయం పెంపుకు క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని ఆయన ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. ఈ వేడుకల్లో పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా నామినేషన్ ఆమోదం

**అధికారులపై చర్యలు తీసుకోవాలి**

**బిఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థి సోమ రాజేశ్వరి**

**మిర్యాలగూడ డిసెంబర్ 4( నినాదం):** నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా నామినేషన్ ఆమోదం తెలిపారని దామరచర్ల బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సోమరాజేశ్వరి ఆరోపించారు. గురువారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బంటు రేణుక సిరి పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నామినేషన్ల స్క్రూట్ ని అయిపోయాక దామరచర్ల సర్పంచ్ పదవికి 12 మంది అభ్యర్థుల నామినేషన్లు ఆమోదించినట్లు అధికారులు తెలిపారని దీనిపై గ్రామపంచాయతీ లో ఆమోదించిన అభ్యర్థుల లిస్టు అంటించారని, బుధవారం అర్ధరాత్రి కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి బంటు రేణుక సిరి నామినేషన్ ఆమోదిస్తున్నట్లు 13వ పేరుగా చేర్చారని ఆరోపించారు. ఆమె నామినేషన్ ఆమోదంపై అనుమానాలు ఉన్నాయని, రాత్రికి రాత్రే నామినేషన్ ఎలా ఆమోదిస్తారని ప్రశ్నించారు. ఇప్పటివరకు దామరచర్ల ఓటర్ జాబితాలో ఆ అభ్యర్థి పేరు నమోదు కాలేదని అయినప్పటికీ నామినేషన్ ఆమోదిస్తున్నట్టు ప్రకటించారని చెప్పారు. అక్రమంగా నిబంధనలకు విరుద్ధంగా నామినేషన్ ఆమోదించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని, బంటు రేణుక సిరి నామినేషన్ ను రిజెక్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై ఎన్నికల ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఆమె వెంట బిఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ వీర బాబు,సోమ సైదిరెడ్డి, కుందూరు వీర కోటిరెడ్డి, నారాయణరెడ్డి, హాథీరాం నాయక్ ప్రకాష్ నాయక్ తదితరులు ఉన్నారు.

### కాంగ్రెస్ భూక్యా తండా సర్పంచ్ బరిలో మాలోత్ శారద



**డోర్నకల్/మరిపెడ డిసెంబర్ 04 (నినాదం):** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం భూక్య తండా గ్రామ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా మాలోత్ శారద బిక్కు నాయక్ గురువారం అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ కు నామినేషన్ పత్రాలు సమర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ,గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని మాలోత్ శారద బిక్కు నాయక్ తెలిపారు.గ్రామ అభివృద్ధి ఇప్పటికీ నామమాత్రంగానే ఉందని,సర్పంచ్ గా ఎన్నికైతే అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లే ప్రత్యేక ప్రణాళికతో పనిచేస్తానని పేర్కొన్నారు.తాగునీటి శుద్ధి,వీధిదీపాల మరమ్మతులు,యువత కోసం నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు, రైతుల సమస్యల పరిష్కారం తమ ముఖ్య ప్రాధాన్యత అని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో నరేంద్రమోడీ హవా కొనసాగుతుంది

**బీసీలకు అన్యాయం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం**

**స్థానిక సంస్థ ఎన్నికలో బిజెపి సత్తా చాటుతుంది**

**మాజీ ఎంపీ అజ్మీరా సీతారాం నాయక్**



**డోర్నకల్/మరిపెడ డిసెంబర్ 04(నినాదం):** దేశ ప్రధాని నరేంద్ర మోడీ హవా దేశంలో కొనసాగుతుందని మాజీ ఎంపీ సీతారాం నాయక్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని బీచ్ రాజ్ పల్లి గ్రామపంచాయతీ లో బీజేపీ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా జరుపుల ఝాన్సీ సురేష్ నాయక్ నామినేషన్ దాఖలు చేశారు.ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీ అజ్మీరా సీతారాం నాయక్ పాల్గొని విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మారుమూల గిరిజన తండాలు అభివృద్ధి చెందడానికి బిజెపి కేంద్ర ప్రభుత్వమే నిధులను విడుదల చేసిందన్నారు.దేశ ప్రధాని నరేంద్రమోడీ గ్రామాల అభివృద్ధిని కొనసాగిస్తూనే,మరోవైపు దేశ రక్షణను కాపాడడంలో ముందుంటున్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి చెందడానికి 60 నుండి 70 శాతం నిధులను నేరుగా కేంద్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ అకౌంట్లో జమ చేసిందన్నారు.గ్రామీణ ప్రాంతాలలో కూడా బిజెపి పార్టీకి ఓట్ల శాతం పెరిగిందని,బిజెపి కోసం పనిచేసే నాయకులు,కార్యకర్తలు ఉన్నారన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెనుకబడిన బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని మాటలు చెప్పి ఈరోజు దానికి 16 శాతానికి చేసిందన్నారు. బీసీలకు అన్యాయం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక ఎన్నికలలో ఓట్లతో బుద్ధి చెప్పాలన్నారు. 8 మంది అగ్రవర్ణాల మంత్రులు తమ మంత్రి పదవులను రాజీనామా చేసి బీసీలకు ఇవ్వాలని కోరారు.దేవులపై ఓట్లు పెట్టి తెలంగాణ రాష్ట్ర ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. డోర్నకల్ నియోజకవర్గంలో బిజెపి పార్టీ నుండి స్థానిక సంస్థలలో చాలా చోట్లలో గెలుపు పొందుతుందని తమ ధీమాను వ్యక్తం చేశారు.రానున్న అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని డబుల్ ఇంజన్ సర్కారు నడుస్తుందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం హవా నడుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు గాదె రాంబాబు,జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం అశోక్,బీజేపీ నాయకులు గుగులోత్ శంకర్ నాయక్,మండల అధ్యక్షులు గంగాధర్,బుల్లెట్ కృష్ణ,భాస్కర్,భూక్యా సుధాకర్ నాయక్,బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన.. మంత్రి కోమటిరెడ్డి, ఎమ్మెల్యే బాలు నాయక్



**చింతపల్లి, డిసెంబర్ 4(నినాదం):** ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా డిసెంబర్ 06వ తేదీన దేవరకొండ మున్సిపాలిటీలో పలు అభివృద్ధి కార్యక్రమాల కోసం విచ్చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన ఏర్పాట్లను రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే బాలు నాయక్ క్షేత్రస్థాయిలో పనులను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజాప్రభుత్వం కొలువుదీరి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు.ప్రభుత్వం ఈ రెండేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంతో పాటు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి పట్టణాల్లో పర్యటిస్తున్నారని తెలిపారు.అదే విధంగా తెలంగాణ రైజింగ్ 2047 గ్లోబల్ సమ్మిట్‌ను హైదరాబాద్ లో నిర్వహించబోతున్నామని, ఈ సమ్మిట్ లో వ్యవసాయం, పరిశ్రమలు, మహిళల సాధికారిత, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు, పెట్టుబడులు, ఇలా అనేక అంశాలపై చర్చలు జరిపి, ఒక రూట్ మ్యాప్‌ను సిద్ధం చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకేపల్లి కాంగ్రెస్ పార్టీ సర్పంచి అభ్యర్థిగా జయకుమార్



**నూతనకల్,డిసెంబర్ 4(నినాదం):** వెంకేపల్లి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గా యిమ్మడి జయకుమార్ ను నియమించినట్లు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుంటా చంద్రారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తొణుకునూరి సైదులు గౌడ్ తెలిపారు. మండల కేంద్రంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల్లో గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలందరి అభిప్రాయం మేరకుప సర్పంచ్ అభ్యర్థిగా యిమ్మడి జయకుమార్ ను నియమించినట్లు తెలిపారు. కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేస్తామని తెలిపారు. ఈనాటి కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుంట బుచ్చిరెడ్డి, బాణాల వీరారెడ్డి, కుంట పవన్ రెడ్డి, పాల్వాయి వెంకన్న, పాల్వాయి పరుశరాములు, యనగందుల సోమయ్య, పాల్వాయి కార్తీక్, రాజశేఖర్,గంగాధరి శ్రీధర్, మాతంగి మహేష్, పాల్వాయి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## పొగమంచుపై డ్రైవర్లు జాగ్రత్తలు తీసుకోవాలి

**ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**



**జయశంకర్ భూపలపల్లి బ్యూరో, (నినాదం):** చలి కాలంలో దట్టమైన పొగమంచు కురుస్తున్న క్రమంలో వాహన డ్రైవర్లు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ సూచించారు. జిల్లాలో చలి తీవ్రత పెరిగిన నేపథ్యంలో పొగమంచు కారణంగా రోడ్లపై దృష్టి మందగించడం, వాహనాలు, పాదచారులు, సిగ్నల్స్ స్పష్టంగా కనిపించక పోవడం వంటి సమస్యలు ఏర్పడుతున్నాయని తెలిపారు. ఈ పరిస్థితుల్లో చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉన్నందున డ్రైవర్లు తప్పనిసరిగా కొన్ని జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ముఖ్యంగా పొగమంచు కారణంగా ప్రయాణం ఆలస్యమయ్యే అవకాశం ఉన్న క్రమంలో కొంచెం ముందుగానే బయలుదేరాలని, అతివేగం, ఓవర్‌టేకింగ్ పూర్తిగా నివారించాలన్నారు. హైబీమ్ వలన పొగమంచు కాంతిని చెదరగొట్టి దృష్టి తగ్గించే ప్రమాదం ఉన్నందున లోబీమ్ లైట్లు ఫాగ్ లైట్లు ఉపయోగించాలని సూచించారు. ముందు వెళు న్న వాహనం స్పష్టంగా కనిపించకపోవడాన్ని దృష్టిలో ఉంచుకొని సురక్షిత దూరం పాటించాలని, రోడ్డుపై స్పష్టత లేని పరిస్థితుల్లో లేన్ క్రమశిక్షణను తప్పకుండా పాటించాలన్నారు. అవసరమైతే కొద్దిగా కిటికీ అద్దాలు దించి దృష్టి మెరుగుపర్చుకోవాలని పొగమంచు అధికంగా ఉన్న ప్రాంతాల్లో కొంతసేపు వాహనాన్ని ఆపి, పరిస్థితి సరిగా ఉన్న తర్వాత మాత్రమే ప్రయాణం కొనసాగించాలన్నారు. వాహనం ముందు%-%వెనుక అద్దాలు, వైపర్లు, డీ-ఫ్రాస్టర్లు శుభ్రంగా సక్రమంగా పనిచేసేలా చూసుకోవాలని, మలుపులు, మారే దిశలలో ముందుగానే ఇండికేటర్లు ఇవ్వాలన్నారు. రోడ్లు తడిగా, స్లిప్పరీగా ఉండే అవకాశం ఉన్నందున సడన్ బ్రేకింగ్‌ను నివారించి, నెమ్మదిగా బ్రేక్ వేయాలని, చలికాలంలో రోడ్డు భద్రత ప్రతి డ్రైవర్ బాధ్యత అని, ప్రతి ఒక్కరూ ఈ సూచనలను పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని ఆయన స్పష్టం చేశారు.

## స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలి





**పంచాయతీ ఎన్నికల్లో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకం**

**కలెక్టర్ ఆదర్శ్ సురభి విజ్ఞప్తి**

**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 4 (నినాదం):** ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించడంలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. వనపర్తి కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో గురువారం మైక్రో అబ్జర్వర్లకు నిర్వహించిన శిక్షణకు ఎన్నికల సాధారణ పరిశీలకులు మల్లయ్య భట్టు, వ్యయ పరిశీలకులు శ్రీనివాస్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యాదయ్య తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ ప్రక్రియను పరిశీలన చేయడమే కీలకమని, అలాకాకుండా పిఓలు, ఏపీఓల విధుల్లో జోక్యం చేసుకోరాదని చెప్పారు. పోలింగ్ ప్రక్రియ ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం జరుగుతుందా లేదా పరిశీలన చేయడం మైక్రో అబ్జర్వర్ల ప్రధాన బాధ్యత అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ నిర్వహణలో ఏమైనా సమస్యలు ఉంటే అబ్జర్వర్లకు తెలియజేయాల్సిన బాధ్యత మైక్రో అబ్జర్వర్లపై ఉంటుందన్నారు. మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ విధానాన్ని పరిశీలిస్తూ ఎలాంటి తప్పిదాలు ఉల్లంఘనలు జరిగిన ఎన్నికల పరిశీలకుల దృష్టికి తీసుకుపోవాలన్నారు. పోలింగ్ విధానాన్ని నిశితంగా పరిశీలించి మైక్రో అబ్జర్వర్లకు ఇచ్చిన ఫార్మట్‌లోనే నివేదిక సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. పోలింగ్ రోజున ఉదయం 6:00 కల్లా మైక్రో అబ్జర్వర్లు నిర్దేశించిన పోలింగ్ కేంద్రానికి చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. మైక్రో అబ్జర్వర్లు తాము ఫిల్ చేయాల్సిన చెక్ లిస్ట్ ను చాలా జాగ్రత్తగా పూర్తి చేయాలని సూచించారు. మైక్రో అబ్జర్వర్ పరిధిలో ఎన్ని పోలింగ్ కేంద్రాలు ఉంటే అన్ని చెక్ లిస్ట్ లు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు మల్లయ్య బట్టు మాట్లాడుతూ పోలింగ్ ప్రక్రియ నిర్వహణలో మైక్రో అబ్జర్వర్లు ఎన్నికల కమిషన్ తరపున కళ్ళు చెవుల లాగా పనిచేయాలని సూచించారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికల పోలింగ్ నిర్వహణకు మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమని పరిశీలకులు తెలిపారు.ఈ సమావేశంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శివకుమార్, ట్రైనర్ శ్రీనివాసులు, డిప్యూటీ సీఈఓ రామ మహేశ్వర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గెలిపించి ఆశీర్వదించండి

**7వ వార్డు అభ్యర్థి ఐతరాజు సరిత సత్యం**

**మునుగోడు డిసెంబర్ 4 (నినాదం):** మునుగోడులో సర్పంచ్ ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా 7వ వార్డ్ అభ్యర్థిగా బరిలో నిలబడ్డారు ఐతరాజు సత్యం సరిత. వార్డు ప్రజలందరూ కలిసి గ్యాస్ పొయ్యి గుర్తు మీద ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించమని గురువారం ఇంటింటికి వెళ్లి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వార్డులో ఉన్న అన్ని వర్గాల పేద ప్రజలందరికీ నిరంతరం సేవ చేస్తానని, వార్డు ప్రజలకు అందుబాటులో ఉండి ఎవరికి ఏ ఆపద వచ్చిన కంటికి రెప్పలాగా మా కుటుంబ సభ్యులు లాగా కాపాడుకుంటామని, అన్నారు. అలాగే తనను వార్డు సభ్యులుగా గెలిపిస్తే ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని తెలిపారు. నన్ను గెలిపించుకొని ఆశీర్వదించడానికి వార్డు ప్రజలు సిద్ధంగా ఉన్నారని వారు అన్నారు. వార్డ్ ప్రజల ఆశీర్వాదంతోనే వార్డు నెంబర్ బరిలో ఉన్నామని తెలిపారు. ముఖ్యంగా మహిళలు యువకుల ముందుండి గెలిపించి భారీ మెజార్టీ ఇవ్వాలని కోరారు. వార్డ్ అభివృద్ధి కోసం ప్రజలకు నచ్చే విధంగా ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తూ అభివృద్ధి చేసి చూపిస్తామని ప్రజలకు హామీ ఇస్తున్నాను అని అన్నారు.

### సోమ్లా తండా సర్పంచ్ అభ్యర్థిగా భూక్యా జ్యోతి సుధాకర్ నాయక్ నామినేషన్ దాఖలు



**డోర్నకల్/మరిపెడ డిసెంబర్ 04(నినాదం):** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం సోమ్లా తండా గ్రామపంచాయతీ బీజేపీ సర్పంచ్ అభ్యర్థిగా భూక్యా జ్యోతి సుధాకర్ నాయక్ నామినేషన్ దాఖలు చేశారు.కొన్ని సంవత్సరాల తరబడి బిజెపి పార్టీలో కొనసాగుతూ,గ్రామ అభివృద్ధి కోసం తమ వంతుగా పాత్ర నిర్వహించాలని బిజెపి పార్టీ తరఫున సర్పంచ్‌గా నామినేషన్ దాఖలు చేశారు.తండా ప్రజలు ఆశీర్వదించి గెలిపించాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు గాదె రాంబాబు,మండల అధ్యక్షులు గంగాధర్, బిజెపి నాయకులు భాస్కర్ ఇంకా తదితరులు పాల్గొన్నారు.స్టేజి తండా గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా భూక్యా శిరీష గోపికృష్ణ నాయక్ నామినేషన్ దాఖలు చేశారు.

## బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

**బిఆర్ఎస్ మండల నాయకులు గుర్రం జలంధర్**



**మునుగోడు డిసెంబర్ 4 (నినాదం):** మునుగోడ జరగనున్న సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు గుర్రం జలంధర్ అన్నారు. గురువారం రాజీవ్ నగర్ కాలనీలో 9.10 వార్డుల్లో ఇంటింటి ప్రచారం చేపట్టి బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి జీడిమెట్ల జలంధర్ ను. వార్డు సభ్యులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజల కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బిఆర్ఎస్ ప్రభుత్వ హాయాములో ఈ ప్రాంత అభివృద్ధి ప్రదాత మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తో ఎంతో అభివృద్ధి సాధ్యమైందని అన్నారు. మళ్లీ అభివృద్ధి జరగాలంటే బి ఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా. ప్రజలు మాత్రం న్యాయం వైపు ఉంటారని ధీమా వ్యక్తం చేశారు. బి ఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిచే విధంగా కార్యకర్తలంతా సైనికుల పని చేయాలని అన్నారు ఈ ప్రచార కార్యక్రమంలో రూపని నాగరాజు. గుర్రం వెంకటేశ్వర్లు. ఆలకుంట్ల శ్రీను. గుర్రం పులేందర్. గుర్రం రవి. జానీ. తదితరులు పాల్గొన్నారు.

## గుండంరాజుపల్లి బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా చెక్కుల శ్రీనివాస్



**డోర్నకల్/చిన్నగూడూరు, డిసెంబర్ 04 (నినాదం):** మహబూబాద్ జిల్లా చిన్నగూడూరు మండలం గుండంరాజుపల్లి బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా చెక్కుల శ్రీనివాస్ నామినేషన్ దాఖలు చేశారు.స్వగ్రామంలో ఉంటూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా ఎంతో పేరు ప్రతిష్టలు ఉన్నాయి.గ్రామ ప్రజలు ఆశీర్వదిస్తే సర్పంచిగా గెలిచి గ్రామ అభివృద్ధి కోసం నిత్యం పాటుపడాలనుకునే యువకుడు సర్పంచ్ అభ్యర్థి చెక్కుల శ్రీనివాస్,నేటి యువత రాజకీయంగా ముందుకు వచ్చి యువతకు రాజకీయంగా సపోర్ట్ చేస్తూ తమ వంతు పాత్ర పోషించాలని కోరారు.బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా ఉన్న చెక్కుల శ్రీనివాస్ ఎలాంటి మచ్చలేని నాయకుడిగా ప్రజల మన్నలను పొందుతూ,నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజల బాగోవులు తెలుసుకునే నాయకుడిగా పేరుందినారు.

## పోలింగ్ సిబ్బందికి ఉత్తర్వుల కాఫీ అందే విధంగా చూడాలి

**కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం**



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 4 (నినాదం):** ఎన్నికల విధులు కేటాయించిన పోలింగ్ సిబ్బందికి ఉత్తర్వు కాపీ సజావుగా అందే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం కలెక్టర్ ఛాంబర్ తొలివిడత ఎన్నికలు జరిగే అయిదు మండలాలకు సంబందించి ఎన్నికల పరిశీలకుల ఆధ్వర్యంలో రెండవ ర్యాండమైజేషన్ ప్రక్రియ ద్వారా మండలానికి టీములను కేటాయించారు. ఘనపూర్ మండలానికి సంబంధించిన 29 గ్రామ పంచాయతీలకు ఒక ప్రిసైడింగ్ అధికారి, ఒక సహాయ పోలింగ్ అధికారి ఒక టీమ్ చొప్పున 211 టీమ్ లను, 1+2 చొప్పున 36 టీమ్ లను, 1+3 ఒక టీమ్ ను వెరసి 248 టీములు ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. గోపాల్ పేట మండలానికి సంబంధించి 15 గ్రామ పంచాయతీలకు 1+1 (70) టీమ్ లు, 1o2 (61) టీములు, 1+3 (5) టీములు వెరసి 136 టీములు కేటాయించారు. పెద్దమందడి మండలంలోని 23 గ్రామ పంచాయతీలకు 1+1 (167) టీములు, 1+2 (45)టీములు వెరసి 212 టీములు కేటాయించారు. ఏదుల మండలానికి సంబంధించిన 11 గ్రామ పంచాయతీలకు 1+1 (78) టీములు, 1+2 (24) టీములు వెరసి 102 టీములును కేటాయించారు. రేవల్లికి సంబంధించి 9 గ్రామ పంచాయతీలకు 1+1 (50) టీములు, 1+2 (32) వెరసి 82 టీములను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. ఇప్పుడు కేటాయించిన టీముల నుండి మూడవ ర్యాండమైజేషన్ ప్రక్రియ ద్వారా పోలింగ్ సిబ్బందిని ఆయా పోలింగ్ కేంద్రాలకు కేటాయించడం జరుగుతుందని చెప్పారు. వనపర్తి జిల్లా సాధారణ పరిశీలకులు మల్లయ్య బట్టు, వ్యయ పరిశీలకులు యం.శ్రీనివాసులు, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) యాదయ్య, డి.పి.ఓ తరుణ్ చక్రవర్తి, డివిజనల్ పంచాయతీ అధికారి రఘుపతి రెడ్డి ర్యాండమైజేషన్ ప్రక్రియను పరిశీలించారు.

# పంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

### రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని






**నిర్మల్ ప్రతినిధి, డిసెంబర్ 4.(నినాదం):** గ్రామపంచాయతీ ఎన్నికలను ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికా రులతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా ఆమె మాట్లాడుతూ, గ్రామపంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఉపసర్పంచ్ ఎన్నికల ఎన్నిక పారదర్శంగా జరపాలన్నారు. ఇప్పటివరకు పూర్తి చేసిన నామినేషన్ల ప్రక్రియ, ఏకగ్రీవమైన సర్పంచ్, వార్డు సభ్యుల వివరాలను జిల్లాల వారీగా కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలకు పట్టిష్ట పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు అందరికీ శిక్షణను పూర్తి చేయాలని చెప్పారు. ఎన్నికల విధులు నిర్వహించే అధికారులందరూ పోస్టల్ బ్యాలెట్ ఓటును వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ సమావేశం మందిరం నుంచి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలిపారు. 400 సర్పంచ్ స్థానాలకు గాను 62 సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం కాగా, 474 వార్డు సభ్యుల స్థానాలు ఏకగ్రీవమైనట్లు వివరించారు. జిల్లాలో నామినేషన్ ప్రక్రియకు ఎటువంటి ఇబ్బందులు కలుగలేదని పేర్కొన్నారు. అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, ఆర్వో స్టేజ్ 2 జోనల్ అధికారులు వెంటనే పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేయాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లే రోడ్డు మార్గాలను పరిశీలించాలని వివరించారు. నిర్దేశించిన జాబితా ప్రకారం పోలింగ్ కేంద్రాలలో అన్ని మౌలిక సదుపాయాలు ఉన్నాయో లేదో చూడాలని చెప్పారు. సిబ్బంది, ఎన్నికల సామాగ్రి తరలింపునకు అనువైన వాహనాలను వెంటనే సమకూర్చాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంక్షేమ శాఖకు సంబంధించి, అంతర్జాతీయ మహిళా హింస వ్యతిరేక వారోత్సవాల గోడ ప్రజలను కలెక్టర్, అధికారులు కలిసి ఆవిష్కరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఏఎస్పీ ఉపేంద్రా రెడ్డి, డిపిఓ శ్రీనివాస్, జెడ్పీ సీఈవో శంకర్, డీఈవో భోజన్న, డీఆర్డీవో విజయలక్ష్మి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన దత్తాత్రేయ నవరాత్రి ఉత్సవాలు

### స్వామివారిని దర్శించుకుని పునీతులైన భక్తులు



**మంథని టౌన్ డిసెంబర్ 04 (నినాదం):** మంథని పట్టణంలోని శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు గురువారం ఘనంగా ముగిశాయి. తొమ్మిది రోజుల పాటు ఘనంగా నిర్వహించిన ఈ ఉత్సవాల్లో వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని పునీతులయ్యారు. ఆలయ అర్చకులు కొల్లారపు వెంకటరాజం ఉదయం స్వామివారికి అర్చనలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం ఘనంగా పూజలు చేశారు. వేలాది సంఖ్యలో భక్తులు ఆలయంకు తరలి రావడంతో పండుగ వాతావరణ నెలకొంది. చివరి రోజున అన్నదాన కార్యక్రమాన్ని లోకే మనోహర్, శరత్, మంథని రాహుల్ ఏర్పాటు చేశారు.

**షిరిడి సాయిబాబా ఆలయంలోపుష్పాభిషేకం**

షిరిడి సాయిబాబా ఆలయంలో దత్తాత్రేయ స్వామి జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని మహా పుష్పాభిషేకం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో విశేష సంఖ్యలో భక్తులు సాయిబాబాను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రామడుగు సాయి శ్రీనివాస్, ఆలయ నిర్వాహకులు మహావాది జలజ సత్యనారాయణ, పనకంటి మురళీధర్, లోకి మనోహర్, మారుపాక సత్యనారాయణ, తల్లం శ్రీనివాస్ తో పాటు భక్తులు పాల్గొన్నారు.

## పోలీస్ సంక్షేమానికి మరో అడుగు

### జిల్లాలో నూతన పోలీసు భవనాల ప్రారంభం

### -రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి





**నిర్మల్ ప్రతినిధి, డిసెంబర్ 4.(నినాదం):** నిర్మల్ జిల్లాలో ఈ రోజు గౌరవ రాష్ట్ర డీజీపీ శ్రీ శివధర్ రెడ్డి తన పర్యటనలో భాగంగా ఎల్లపల్లి వద్ద పోలీస్ అధికారులు, సిబ్బంది కొరకు నూతనంగా నిర్మించిన భవనాలను ప్రారంభించారు. పోలీసు సిబ్బందికి మెరుగైన వసతులు, సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ నిర్మాణాలు, భవిష్యత్‌లో నిర్మల్ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయనున్నాయి. అనంతరం, నూతన జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయ భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం రాష్ట్ర డీజీపీ చేతుల మీదుగా నిర్వహించారు. అనంతరం డీజీపీ మాట్లాడుతూ నూతనంగా నిర్మించిన ఈ ఆధునిక భవనాలు పోలీసు సిబ్బందికి మెరుగైన పనిస్థలం, నివాస వాతావరణం అందించడమే కాకుండా, జిల్లాలో సేవల నాణ్యతను పెంచేందుకు దోహదపడతాయని అన్నారు. నిర్మల్ పోలీసింగ్ రాష్ట్రంలో ఆదర్శంగా నిలవాలని, ప్రజా సేవలో మరింత నిబద్ధతతో పనిచేయాలని అన్ని స్థాయి అధికారులను డీజీపీ సూచించారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర డీజీపీ శ్రీ శివధర్ రెడ్డి ఐపీఎస్తో పాటు, ఎం.ఎల్.ఏ మహేశ్వర్ రెడ్డి, ఐ.జి.పి(పి అండ్ ఎల్)ఎండీ.టి.జి.పి.హెచ్.సి రమేష్, జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, పోలీస్ అధికారులు, జిల్లా ఉన్నతాధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## 27 అడుగుల గణపతి విగ్రహానికి శంకుస్థాపన





### అభివృద్ధి-ఆధ్యాత్మికతకు ప్రాధాన్యత : ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**గోదావరిఖని, డిసెంబర్ 04 (నినాదం):** గోదావరిఖనిలో 27 అడుగుల గణపతి విగ్రహ నిర్మాణానికి గురువారం ఎమ్మెల్యే దంపతులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, మనాలి ఠాకూర్ శంకుస్థాపన చేశారు. వేదపండితులు వొజ్జెల వెంకటేశ్వర్లు పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రామగుండాన్ని మెడికల్, ఎడ్యుకేషన్, వ్యాపార కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. అన్ని మతాల పూజాస్థలాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తున్నామని పేర్కొన్నారు. అంజనాద్రి గుట్టపై 125 అడుగుల రామాంజనేయ స్వామి విగ్రహం, టి-జంక్షన్ వద్ద గణపతి విగ్రహం పూర్తయ్యే సరికి రామగుండం ఆధ్యాత్మిక కేంద్రంగా మారుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దీటి బాలరాజు, జాలి రాజమణి, ఆసిఫ్ పాషా, కొలిపాక సుజాత, బాల్ రాజ్ కుమార్, కుందూరు శ్రీనివాస్ రెడ్డి, ఉల్లంగుల రమేష్, వ్యాపారవేత్తలు సునీల్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలి

### గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలి

### పెద్దపల్లి జిల్లా మాజీ బీజేపీ అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి



**మంథని టౌన్ డిసెంబర్ 04 (నినాదం):** స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని పెద్దపల్లి జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి పిలుపు నిచ్చారు. గురువారం మంథని పట్టణం లోని బీజేపీ పార్టీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన బీజేపీ నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిధిగా సునీల్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన సర్పంచ్, వార్డ్ అభ్యర్థు లకు దిశ నిర్దేశం చేశారు. ప్రతి కార్యకర్త సమిష్టి గా కృషి చేసి కేంద్రం ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల కు వివరిస్తూ, బీజేపీ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అధిక మెజారిటీ తో గెలిపించి బీజేపీ పార్టీ సత్తా చాటలని ఆయన తెలిపారు. ఈకార్య క్రమంలో బిజెపి సీనియర్ రాష్ట్ర నాయకులు కొండా పాక సత్య ప్రకాష్, చల్లా నారాయణ రెడ్డి, మండల అధ్యక్షులు, యువ నాయకులు పాల్గొన్నారు.

## మహానేత రోశయ్యకు రామగుండం పోలీసుల నివాళి

### ప్రజాసేవకు ప్రతీక రోశయ్య: సీపీ అంబర్ కిషోర్ ఝా



**గోదావరిఖని, డిసెంబర్ 04 (నినాదం):** మాజీ ముఖ్యమంత్రి, గవర్నర్, ఆర్థిక మంత్రిగా ప్రజలకు ఎన్నో దశాబ్దాల పాటు సేవలందించిన కొణిజెటి రోశయ్య వర్ధంతి సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో రోశయ్య చిత్రపటానికి కమీషనర్ అంబర్ కిషోర్ ఝా, పోలీసు అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ రోశయ్య రాజకీయ ప్రయాణం, ప్రజాసేవకు ఆయన అంకితభావం, సాదాసీదా జీవనం ప్రజలకు మార్గదర్శకమని పేర్కొన్నారు. పరిపాలనా నైపుణ్యం, నైతిక విలువలు, పారదర్శకతకు రోశయ్య గారు నిలువెత్తు నిదర్శనమని చెప్పారు. మహనీయుల ఆదర్శాలను అనుసరించి సమాజానికి సేవ చేయడం ప్రతి ఒక్కరి బాధ్యతనీ సీపీ సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఈఓ శ్రీనివాస్, ఇన్స్పెక్టర్స్, ఆర్ఐలు, సీపీఓ సిబ్బంది, పలువురు పోలీసులు పాల్గొన్నారు.

## దత్త జయంతి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**నిర్మల్ ప్రతినిధి,(సారంగాపూర్) డిసెంబర్ 4.(నినాదం):** దత్త జయంతి సందర్భంగా సారంగాపూర్ మండలంలోని ప్యారామూర్, మలక్ చించొలి గ్రామాల్లోని దత్తాత్రేయ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి. అనంతరం ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, మేడిసెమ్మ రాజు, మండల అధ్యక్షులు నరేష్ తో పాటు, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన విజయోత్సవాలు కాదు ప్రజా వంచన ఉత్సవాలు

### బిజెఎల్‌పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**నిర్మల్ ప్రతినిధి, డిసెంబర్ 4.(నినాదం):** కాంగ్రెస్ ఇచ్చిన హామీలెప్పుడు అమలవుతా యా అని రైతులు, రైతు కూలీలు, మహిళలు, నిరుద్యోగులు, ఉద్యోగులు, పెన్షనుదారుల వంటి వర్గాలన్నీ రెండేళ్లుగా ఆశగా చూస్తుంటే, హామీలను అమలు చేయకుండా ప్రజాపాలన విజయోత్సవా లంటూ రేవంత్ రెడ్డి సంబరాలు చేసుకోవడానికి సిగ్గుండాలి. ఏ మొహం పెట్టుకుని సీఎం రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటన చేస్తూ సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అనుకూలురను గెలిపించాలని ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో ఏం సాధిం చిందని ప్రజా విజయోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఎగ్గొట్టినం దుకు విజయోత్సవాలా ... ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను నిలువెల్లా దగా చేసిన కాంగ్రెస్ సర్కారుకు విజయోత్సవాలు చేసుకునే అర్హత లేదు. ప్రజలను వంచించినందుకు సీఎం రేవంత్ రెడ్డి ముందుగా క్షమాపణలు చెప్పి ముక్కు నేలకు రాయాలి. అసెంబ్లీ ఎన్నికలకు ముందు సాధ్యం కానీ హామీలిచ్చి అన్ని వర్గాల ప్రజలను మభ్యపెట్టి మోసం చేసినందుకు విజయోత్సవాలా ఎందుకు విజయోత్సవాలు ... ఏమి ఒరగబెట్టారని, ఏం పొడిచారని విజయోత్స వాలు ... సీఎం రేవంత్ రెడ్డికి దమ్ముంటే ఎంపీటీసీ, జడ్పిటీసీ, మున్సిపాలిటీ ఎన్నికలు నిర్వహించాలి. అపుడు నమ్మించి మోసం చేసిన కాంగ్రెసును జనం ఓడించి బొందపెట్టడం ఖాయం అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ మేనిఫెస్టో అభయహస్తంలో ఇచ్చిన 420 హామీల్లో ఎన్ని వాగ్ధానాలు అమలు చేసారో ప్రజలకు వివరించే దమ్ముందా ముఖ్యమంత్రికి ... రెండేళ్ల పాలనపై ప్రజా విజయోత్సవాలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ సర్కారుకు దమ్ముంటే హామీల అమలుపై శాఖల వారీగా శ్వేతపత్రం విడుదల చేయాలి. మంత్రులంతా తమ శాఖల్లో ఇచ్చిన హామీల్లో అమలు చేసినవెన్ని అనే అంశాలపై ప్రజలకు శ్వేతప్రతాల రూపంలో వివరణ ఇవ్వాలి. ఎందుకు ప్రజా విజయోత్సవాలు ... కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో అభయ హస్తము పేరుతో ఆరు గ్యారంటీల కార్డును ప్రధాన హామీగా ఇవ్వడమే కాకుండా, కాంగ్రెస్ ముఖ్య నేతలంతా ఈ ఆరు గ్యారంటీలను బాండ్ పేపర్ల రూపంలో ప్రజలకు మాటిచ్చి ఎన్నికల్లో గెలిచి, పదవులు పొందాకా ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా మోసం చేసినందుకా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 2023 డిసెంబర్ 7న రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశాక తొలి సంతకం అభయ హస్తం ఫైలు పైనే చేశారు. క్యాబినెట్ తొలి భేటీలో కూడా అభయహస్తం ఆరు గ్యారంటీల కార్డుకు చట్టబద్ధత కల్పించాలని నిర్ణయించి, దానికి చట్టబద్ధత కల్పించకుండా అటకెక్కించి తెలంగాణ ప్రజలను మోసం చేసినందుకా ఎందుకు ప్రజా విజయోత్సవాలు ... తెలంగాణలో మార్పు తమ తోనే సాధ్యమన్న కాంగ్రెస్ ఏడాది పాలనలో ఏ రంగంలోనూ మార్పు సాధించకుండా మరింత దిగజార్చుతూ ... రాష్ట్రం పరిస్థితిని పేనం నుంచి పొయ్యిలో పడిన విధంగా మార్చినందుకా బిఆర్ఎస్ పాలనలో కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ భగీరథ పథకాల్లో జరిగిన అవినీతిని వెలికితీసి కేసిఆర్, కేటిఆర్, హరీష్ రావులను దోషులుగా నిలబెడుతామని, వారు దోచుకున్న అవినీతిని కక్కిస్తామని చెప్పి ... అవేమి చేయకుండా వారితో మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకుని సగం సొమ్మును కొట్టేసినందుకా ఎందుకు ప్రజా విజయోత్సవాలు ... కాళేశ్వరం, మిషన్ భగీరథ స్కాములే కాకుండా, ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా ఈ-రేసింగ్, ధరణి అక్రమాలపై ఇప్పటి వరకు గత ప్రభుత్వ పెద్దలపై ఒక్క కేసు కూడా నమోదు చేయకుండా బీఆర్ఎస్ తో మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకున్నందుకా ఎందుకు ప్రజా విజయోత్సవాలు ... కాంగ్రెసు రెండేళ్ల పాలనలో సిఎం రేవంత్ రెడ్డితో పాటు ఆయన కోటరి, మంత్రులు కొందరు కాంగ్రెస్ నేతలు అవినీతికి పాల్పడుతూ వేల కోట్లు వెనకేసుకుంటున్నందుకా ఎందుకు ప్రజా విజయోత్సవాలు ...హిల్ట్ పాలసీ తెచ్చి పారిశ్రామిక వాడల్లో ఉన్న 9292 ఎకరాల భూములను కొల్లగొట్టె లంకెబిందెలు దొరికినందుకా ... హిల్ట్ పాలసీ జీవో-27 బయటకు ఎలా వచ్చిందని ఎంక్వయిరీ నిర్వహించడానికి సీఎం రేవంత్ రెడ్డికి సిగ్గుండాలి.

## రామగుండంలో విమానాశ్రయానికి స్థల పరిశీలన

### ఎఏఐ బృందం పర్యటన త్వరలో కేంద్ర ప్రభుత్వానికి రిపోర్ట్



**గోదావరిఖని, డిసెంబర్ 04 (నినాదం):** రామగుండం నియోజకవర్గం అంతర్గం మండల కేంద్రంలో ప్రతిపాదిత విమానాశ్రయ స్థలాన్ని ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఏ.ఏ.ఐ.సభ్యుల బృందం గురువారం పరిశీలించింది. గోలివాడ గోదావరి నది పరివాహక ప్రాంతం, పెద్దంపేట్ పరిసరాలు, రామగుండం రైల్వే స్టేషన్, ఎల్లంపల్లి ప్రాజెక్టు ప్రాంతాలను అధికారులు సమగ్రంగా పరిశీలించారు. ఈ పరిశీలనలో జిల్లా రెవెన్యూ, శాఖ అధికారులు కూడా పాల్గొన్నారు. భౌగోళిక పరిస్థితులు, రన్‌వే ఏర్పాటుకు అనుకూలత, మౌలిక సదుపాయాల కల్పనకు అనువైన మార్గాలను పరిశీలించారు. పరిశీలన అనంతరం ప్రీ ఫీజిబిలిటీ నివేదికను కేంద్రప్రభుత్వానికి సమర్పించనున్నట్లు ఎఏఐ అధికారులు వెల్లడించారు. నివేదిక ఆధారంగా ప్రభుత్వం తదుపరి చర్యలు చేపట్టనుంది. పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య, అంతర్గం మండల తాసిల్దార్ తోము రవీందర్ పటేల్, పోలీసు అధికారులు ఉన్నారు.

## 2వ రోజు 47 సర్పంచ్ నామినేషన్లు

### -ఎంపీడీవో దివ్యదర్శనరావు



**సుల్తానాబాద్, డిసెంబర్ 04 (నినాదం):** రెండవ రోజు 47 సర్పంచ్ అభ్యర్థులు నామినేష న్లు వేశారని సుల్తానాబాద్ ఎంపీడీవో దివ్యదర్శన రావు తెలిపారు. అత్యధికంగా నీరుకుల్లలో 8 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారని అన్నారు. సుల్తానాబాద్ మండలంలోని 27 గ్రామ పంచాయతీల సర్పంచులు, వార్డు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. 27 స్థానాల్లో గాను మొ దటి రోజు 33, రెండవ రోజు 46 మొత్తం 77 మం ది సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్లు వేశారు. అ లాగే రెండు రోజులుగా 262 మంది వార్డు సభ్య లుగా నామినేషన్లు దాఖలు చేశారని ఎంపీడీవో తెలిపారు.

## ఆహార శుద్ధి రంగంలో నిపుణుల కొరత

## పరిష్కారానికి కేంద్రం తీసుకుంటున్న చర్యలేంటి

**ఖమ్మం, డిసెంబర్ 04(నినాదం):** ఆహార శుద్ధి రంగంలో నైపుణ్య లోటును పూరించేందుకు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందని, కేవలం మూడు శాతం కార్మికులకు మాత్రమే ప్రత్యేక శిక్షణ ఉన్న నేపథ్యంలో.. సాంకేతికతల వినియోగ వివరాలు తెలపాల్సిందిగా ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో కోరారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో భాగంగా..ఈ అంశాన్ని లేవనెత్తగా కేంద్ర ఆహార శుద్ధి పరిశ్రమల సహాయ మంత్రి రవ్ నీత్ సింగ్ బిట్టూ గురువారం లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.

**-ఎఫ్ఐసీఎస్ఐ ద్వారా చర్యలు..**

నైపుణ్య శిక్షణ కోసం ఫుడ్ ఇండస్ట్రీ కెపాసిటీ అండ్ స్కిల్ ఇనిషియేటివ్ ( ఎఫ్ఐసిఎస్ ఐ), జాతీయ నైపుణ్యాభివృద్ధి, పారిశ్రామిక మంత్రిత్వ శాఖ ద్వారా సెక్టర్ స్కిల్ కౌన్సిల్ ఆమోదించిన 60 విభాగాల్లో ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు కేంద్ర సహాయ మంత్రి తెలిపారు.



**-సాంకేతిక సంస్థలతో కలిసి 2.72 లక్షల మందికి శిక్షణ సర్టిఫికెట్లు.**

ఎఫ్ఐసిఎస్ఐ విద్య, సాంకేతిక సంస్థలతో కలిసి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కేంద్ర సహాయ మంత్రి పేర్కొన్నారు. 2015-16 నుంచి ఇప్పటివరకు 2.72 లక్షల మందికి శిక్షణ అందించి సర్టిఫికెట్లు ఇచ్చినట్లు తెలిపారు. ఇంకా.. 2.60 లక్షల మంది పిఎంకెవివై ద్వారా.. విద్యాసంస్థలు, ఆహార శుద్ధి కేంద్రాల్లో శిక్షణ పూర్తి చేసుకున్నట్లు తెలిపారు.

**-ప్రమాణాలు పాటించే యూనిట్లకు ప్రాధాన్యం.**

ఎన్ఐఎఫ్ టియం - తంజావూరు 110కంటే ఎక్కువ టెక్నాలజీలు అభివృద్ధి చేయగా ఇప్పటికే 75కు పైగా , కుండ్లీ 52 సాంకేతికతలను పరిశ్రమలకు, స్టార్టప్ లకు అందజేసినట్లు పేర్కొన్నారు. మొబైల్ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, 3డీ, పోషక విలువలతో కూడిన ఉత్పత్తులకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. రెండు సంస్థల శిక్షణ కార్యక్రమాలు ఆధునిక సాంకేతికతలకు అనుగుణంగా రూపొందించబడ్డాయని, యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు.

## ఎన్నికల కోసం కట్టుదిట్టమైన చర్యలు



**వెల్గటూర్,డిసెంబర్04(నినాదం న్యూస్):** నియోజకవర్గంలో మూడో విడత స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ లు జరుగుతున్న సందర్భంగా గురువారం జగిత్యాల డిఎస్పి రఘుచందర్ ఎండపల్లి మండలంలోని ఎండపల్లి నామినేషన్ కేంద్రము,రాజారంపల్లి ఎలక్షన్ కేంద్రాలను సందర్శించి భద్రత ఏర్పాట్లు పర్యవేక్షించి, సిబ్బందికి తగు సూచనలను సూచించారు. నామినేషన్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు పరిశీలించారు. ధర్మపురి సీఐ రాం నరసింహారెడ్డి, వెల్గటూర్ ఎస్సై పి ఉదయ్ కుమార్,ధర్మపురి ఎస్సై రవీందర్ లు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## థాయ్ లాండ్‌లో చిక్కుకున్న భారతీయులను స్వదేశానికి రప్పించాలి

### ఎంపీ అర్వింద్ ధర్మపురి

**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 4 (నినాదం) :** తెలుగు రాష్ట్రాల నుండి యువతను థాయ్‌లాండ్‌లో ఉద్యోగాలు కల్పిస్తామని నమ్మబలికి, ఏజెంట్లు లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారు. అక్కడికి చేరిన వెంటనే వారి పాస్‌పోర్టులను స్వాధీనం చేసుకుని, మయన్మార్‌లోని మయావడ్డి వంటి తిరుగుబాటు ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న సైబర్ నేర శిబిరాలకు విక్రయిస్తున్నారు. బాధితులకు తీవ్రమైన హింస, ఆహారం ఇవ్వకపోవడం, చీకటి గదుల్లో నిర్బంధం వంటి దారుణాలు ఎదురవుతున్నాయి. ఈ పరిస్థితిని అత్యవసరంగా పరిగణించి, థాయ్ లాండ్ లో చిక్కుకున్న భారతీయులను రక్షించి, తిరిగి స్వదేశానికి రప్పించే చర్యలు తీసుకోవాలని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ అన్నారు. పార్లమెంట్ శీతకాల సమావేశాలలో నిబంధన 377 కింద అత్యవసరంగా నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ధర్మపురి థాయ్ లాండ్ లో ఉద్యోగాల పేరిట మోసపోయిన యువత పక్షాన లేవనెత్తారు. యువతను నకిలీ ఉద్యోగాల పేరుతో విదేశాలకు తరలించి, సైబర్ నేర గ్యాంగ్‌లకు బందీలుగా మార్చుతున్న అత్యంత తీవ్రమైన సమస్యపై లోక్ సభలో కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేరాలకు స్థానిక మిలీషియా, సైన్యంలో కొందరు లంచాలు తీసుకుని సహకరిస్తున్నందున రక్షణ చర్యలు మరింత కష్టతరం అవుతున్నాయని ఎంపీ అర్వింద్ ధర్మపురి ఆందోళన వ్యక్తం చేశారు. నిజామాబాద్ నియోజకవర్గానికి చెందిన పలువురు యువకులు కూడా ఈ ముఠాకు బలి అయ్యే ప్రస్తుతం అక్కడ చిక్కుకుపోయి ఉన్నారని చెప్పారు. వారి కుటుంబ సభ్యుల ద్వార ఈ విషయం తెలిసిందని పేర్కొన్నారు. ఈ పరిస్థితిని అత్యవసరంగా పరిగణించి, చిక్కుకున్న భారతీయులను రక్షించి, తిరిగి స్వదేశానికి రప్పించే చర్యలు చేపట్టాలని కోరారు. ముఖ్యంగా వెనుకబడ్డ జిల్లాలో విదేశీ ఉద్యోగ మోసాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, ఈ నేరాలకు సహకరిస్తున్న భారతీయ ఏజెంట్లు, రిక్రూటర్ల పై కఠిన చర్యలు తీసుకోవాలని అర్వింద్ కోరారు.

## ఓర్వలేకనే అభివృద్ధిపై
# ప్రతిపక్షం తప్పుడు ప్రచారం

### రెండేళ్లలో 1000 కోట్లు తెచ్చి పనులు చేస్తున్నాం

**రైజింగ్ సభలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**





**గోదావరిఖని, డిసెంబర్ 4 (నినాదం):** జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ప్రతిపక్షం తప్పుడు ప్రచారం చేస్తోందని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్నారు. ప్రజాపాలన ప్రభుత్వం రెండేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో 'రామగుండం రైజింగ్' పేరుతో బహిరంగ సభ నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ మాట్లాడారు. సోషల్ మీడియాలో కొందరు తనపై,తన కుటుంబంపై, కార్యకర్తలపైనా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. అయినా ఏమాత్రం తాను భయపడేది లేదన్నారు. ప్రజలు ఇచ్చిన బాధ్యతను నిబద్ధతగా నిర్వర్తిస్తున్నామని తెలిపారు.ఒకప్పుడు మాంచెస్టర్ ఆఫ్ ఇండియాగా పిలవబడ్డ రామగుండం గత పాలకుల నిర్లక్ష్యంతో బొందలగడ్డగా మారిందన్నారు. గతంలో ఇక్కడి నిధులు ఇతర జిల్లాలకు మళ్లించినా మాట్లాడే నోరే లేని పరిస్థితిని ఎమ్మెల్యే గుర్తుచేసారు. ప్రస్తుతం రోడ్ల వెడల్పులు,అభివృద్ధి చేస్తుంటే ప్రతిపక్షం అబద్దాల ప్రచారంలో మునిగిపోయిందని, గడీల పాలనకు తెరపడిన తర్వాతే రామగుండం తిరిగి అభివృద్ధి పథంలో పడిందన్నారు. రెండేళ్లలో 1,000 కోట్లకు పైగా నిధులు తెచ్చి పనులు ప్రారంభించామన్నారు. 1×800 మెగా ప్లాంట్ రామగుండంకు తీసుకొస్తే, అది కూడా ప్రతిపక్షం రాద్ధాంతం చేస్తోందన్నారు. ఒకప్పుడు నీళ్లు–నిధులు–బొగ్గు ఉన్నాయని పాదయాత్ర చేసిన వారు... ఇప్పుడు ప్లాంట్ తీసుకొస్తే అడ్డుపడటమే పనిగా పెట్టుకుంటున్నారని ఆరోపించారు.త్వరలో రామగుండంలో వ్యాపార–విద్యా కేంద్రాలు స్థాపించి 2000 మందికి పట్టాలు ఇవ్వడానికి సిద్ధమయ్యామని ఎమ్మెల్యే స్పష్టంచేసారు. బూడిద,మట్టి,ఇసుక దోపిడీ అంటూ ప్రచారం చేస్తున్న వారు గతంలో కమిషన్ల కోసం తిరిగిన వారేనన్నారు. రామగుండం అభివృద్ధి చూస్తూ వారి కళ్లు మండుతున్నాయని రాజ్ ఠాకూర్ పునరుద్ఘాటించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాకూర్, బొంతల రాజేష్, మహంకాళి స్వామి, కాల్వ లింగస్వామి, దీటీ బాలరాజు, తిప్పారపు శ్రీనివాస్, గట్ల రమేష్, ఉల్లంగుల రమేష్, మెంట ఉదయ్ రాజ్, పెండ్యాల మహేష్, ఎం.డి. ముస్తఫా, మారేలి రాజిరెడ్డి, జావిద్ పాషా, కొలిపాక సుజాత, జితేందర్, మాదర బోయిన రవికుమార్, పాతిపెల్లి ఎల్లయ్య, గుండేటి రాజేష్, జాలి రాజమణి, జనగామ శివ, నెలకంటి రాము, కౌటం సతీష్, సనా ఫక్రుద్దీన్, పీక అరుణ్ కుమార్, దూళికట్ట సతీష్ తదితర నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీగా పాల్గొన్నారు.



## ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం
# పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలి

### రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 4 (నినాదం)** జిల్లాల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలను ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం స్వేచ్ఛయుత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని అన్నారు.గురువారం పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.వనపర్తి జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ డి.సునీతా రెడ్డి, సాధారణ పరిశీలకులు మల్లయ్య బట్టు, వ్యయ పరిశీలకులు శ్రీనివాస్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యాదయ్యతో కలిసి వీసీ లో పాల్గొన్నారు.ఏకగ్రీవ స్థానాలలో ఉపసర్పంచ్ ఎన్నిక, పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు, నామినేషన్ల పై వచ్చే ఫిర్యాదులు, తదితర అంశాల పట్ల ఎన్నికల కమిషనర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ నామినేషన్ల ప్రక్రియ చివరి దశకు చేరుకున్నందున సంబంధిత రిపోర్టులు టి– పోల్ నందు పెండింగ్ లేకుండా నమోదు చేయాలని అన్నారు.ప్రతి గ్రామ పంచాయతీకి సంబంధించి వచ్చిన నామినేషన్ లలో వాలీడ్ నామినేషన్ వివరాలు అప్ డేట్ చేయాలని అన్నారు. ఏకగ్రీవంగా ఎంపికైన గ్రామ సర్పంచ్ స్థానాలకు ఫారం 10 ప్రకారం ఫలితాల ప్రకటన చేపట్టాలని అన్నారు. వార్డు సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామాలలో ఉప సర్పంచ్ ఎన్నిక నిబంధనల ప్రకారం జరిగేలా చూడాలని అన్నారు. నామినేషన్ల ప్రక్రియ ముగిసిన తర్వాత సంబంధిత గ్రామాలలో స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారుల నియామకం పూర్తి చేయాలని అన్నారు.పోస్టల్ బ్యాలెట్ కోసం వచ్చిన ప్రతి దరఖాస్తు పరిశీలించి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని, ప్రతి మండలంలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలెటేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలని అన్నారు. బ్యాలెట్ పేపర్ నిబంధనల ప్రకారం ముద్రించాలని అన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో ఎటువంటి ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలు జరుగకుండా పక్కా నిఘా ఏర్పాటు చేయాలని అన్నారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏకగ్రీవంగా ఎంపికైన 5 సర్పంచి ఏకగ్రీవమైనట్లు తెలిపారు. అదేవిధంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కోసం ప్రతి మండలంలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలెటేషన్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో డిపిఓ తరుణ్ చక్రవర్తి, డి ఎల్ పి ఓ రఘునాథ్, సి సెక్షన్ సూపరెంటెంట్ మదన్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు

# నిజామాబాద్ రూరల్‌లో బీసీలకు 51.6 శాతం రిజర్వేషన్లు

### రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి



**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 4 (నినాదం)** నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు 51.6 శాతం రిజర్వేషన్లు కల్పించామని ఎమ్మెల్యే డాక్టర్ ఆర్. భూపతిరెడ్డి తెలిపారు. గురువారం నగర శివారులోని క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో నాన్ షెడ్యూల్ 126 గ్రామ పంచాయతీలు ఉన్నాయని, వాటిలోని 64 జనరల్ స్థానాల్లో 32 సీట్లు బీసీలకు కేటాయించామని తెలిపారు. బీసీల రిజర్వేషన్లను 51.6 శాతం వరకూ పెంచి సామాజిక న్యాయాన్ని అమలు చేశామని అన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో పేర్కొన్న విధంగా 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. బీజేపీ–బీఆర్ఎస్ కలిసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రాకుండా అడ్డుకుంటున్నాయని విమర్శించారు. బీజేపీ ఎంపీలు పార్లమెంట్‌లో బీసీ బిల్లుపై రాజకీయ నాటకాలు ఆడుతున్నారని మండిపడ్డారు. బీసీలకు న్యాయం చేసేదేమిటో ప్రజలు గమనించాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

**ఏకగ్రీవ జీపీలకు ప్రోత్సాహకం**

నియోజకవర్గంలో ఏకగ్రీవమైన మేజర్ గ్రామపంచాయతీలకు ప్రత్యేక నిధుల నుంచి రూ.20 లక్షలు, మైనర్ జీపీలకు రూ.10 లక్షల ప్రోత్సాహకం ఇస్తామని ఎమ్మెల్యే భూపతిరెడ్డి ప్రకటించారు. ప్రభుత్వ తరఫున ఇప్పటికే ఏకగ్రీవ జీపీలకు రూ.10 లక్షలు ప్రకటించారని గుర్తుచేశారు. ఇప్పటివరకు 33 జీపీలు ఏకగ్రీవమయ్యాయని, మరో రెండు రోజుల్లో మరికొన్ని ఏకగ్రీవం అయ్యే అవకాశం ఉందని తెలిపారు. సమావేశంలో ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, పీసీసీ డెలిగేట్ బాడ్సి శేఖర్ గౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్కోల్ భాస్కర్‌రెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు కెతావత్ యాదగిరి, నాయకులు మునిపల్లి సాయిరెడ్డి, బాగారెడ్డి, అమృతాపూర్ గంగాధర్, నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ఉదయ్‌పూర్‌లో రష్మిక-విజయ్‌ల డెస్టినేషన్ వెడ్డింగ్

### పెళ్లి ఎప్పుడో ఇప్పుడే చెప్పలేనన్న క్యూట్ రష్మిక



టాలీవుడ్ క్యూట్ కపుల్ విజయ్ దేవరకొండ రష్మిక మందన్న వివాహంపై గత కొన్ని రోజులుగ వాడి వేడి చర్చ నడుస్తోంది. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో రాజస్థాన్‌లోని ఉదయపూర్ ప్యాలెస్‌లో వీరి పెళ్లి జరగనుందని ప్రచారం జోరుగా సాగుతోంది. ఇటీవలే రష్మిక అక్కడి ఏర్పాట్లను పర్యవేక్షించిందన్న సమాచారం బయటకు రావడంతో ఈ రూమర్స్ మరింత వేగం పుంజుకున్నాయి. అయితే ఇప్పటి వరకు ఈ వార్తలపై ఇద్దరు నటుల తరపున ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఈ నేపథ్యంలో ఓ హాలీవుడ్ మీడియాకు ఇచ్చిన తాజా ఇంటర్వ్యూలో రష్మిక తన వివాహ వార్తలపై మొదటిసారి స్పందించింది. రూమర్స్‌ను ఖండిరచలేనని, ప్రస్తుతం మాత్రం ఏ విషయాన్నీ ధ్రువీకరించలేనని చెప్పింది. తన పెళ్లి గురించి ఎప్పుడు మాట్లాడాలో, వివరాలు ఎప్పుడు షేర్ చేసుకోవాలో అనే విషయం తనకే తెలుసని, సరైన సమయానికి అందరితో పంచుకుంటానని రష్మిక స్పష్టం చేసింది. ఇప్పుడే ఏ వివరాలూ చెప్పలేనని రష్మిక చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. విజయ్?రష్మికలు ఇప్పటి వరకు ఎంగేజ్మెంట్ ఫోటో కాని, అధికారిక అనౌన్స్‌మెంట్ చేయకపోవడంతో, ఇద్దరూ ప్రత్యేకంగా ఏదో ప్లాన్ చేస్తున్నారన్న చర్చ నడుస్తోంది. ఎప్పుడు అధికారిక సమాచారం వస్తుందోనని నెటిజన్స్ ఆసక్తిగా చూస్తున్నారు. గీత గోవిందంతో హిట్ కాంబినేషన్‌గా నిలిచిన విజయ్ రష్మిక, ఆ తర్వాత డియర్ కామ్రేడ్‌లో కూడా అదే కెమిస్ట్రిని కొనసాగించారు. ప్రస్తుతం రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వంలో మరో సినిమాకు జోడీగా నటించనున్నట్టు వార్తలు వస్తున్నాయి.



అగ్ర కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న 'మన శంకరవర ప్రసాద్' చిత్రం నుంచి తాజాగా రెండో పాట విడుదల తేదీ ఖరారైంది. ఇప్పటికే విడుదలైన మొదటి పాట 'మీసాల పిల్ల' భారీ విజయాన్ని సాధించి ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తున్న నేపథ్యంలో చిత్ర బృందం తదుపరి పాట అప్‌డేట్‌తో అభిమానుల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతోంది. 'శశిరేఖ' అనే పేరుతో రాబోతున్న ఈ రెండో పాట డిసెంబర్ 8న విడుదల కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ పాటకు సంబంధించిన ప్రోమో డిసెంబర్ 6న విడుదల చేయనున్నట్లు తెలిపింది. ఈ సినిమాకు అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తుండగా.. మెగాస్టార్ చిరంజీవితో పాటు విక్టరీ వెంకటేశ్, నయనతార, కేథరిన్ థ్రెసా వంటి అగ్ర తారలు నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని సాహు గారపాటి, సుష్మిత కొణిదెల, వి. హరికృష్ణ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

## మనశంకరవరప్రసాద్ నుంచి
# మరో పాట

### 8న విడుదలకు చిత్రబృందం సన్నాహాలు



NINADAM CINEMA

# చిత్రపరిశ్రమలో ఒడిదుడుకులు సహజం

### నటి రకుల్ ప్రీత్ సింగ్ వ్యాఖ్య

చిత్రపరిశ్రమలో ఒడిదుడుకులు సహజమని నటి రకుల్ ప్రీత్ సింగ్ అన్నారు. సినిమా అన్నాక విజయాలు, అపజయాలు..నష్టాలు, లాభాలు కూడా సహజమని అన్నారు. తన భర్త జాకీ భగ్నానీ దివాలా తీశారంటూ ఇటీవల వచ్చిన వార్తలపై ఆమె స్పందించారు. కంపెనీ మూసివేశారనే వార్తలను ఖండిరచారు. ఆ సమయంలో మీడియాలో వచ్చిన రూమర్స్ గురించి ప్రస్తావించారు. క్లిక్స్ కోసం ఏమైనా రాసే సంస్కృతికి అలవాటు పడ్డారు. వాస్తవానికి, ఆ వార్తలకు చాలా వ్యత్యాసం ఉంటుంది. నాకు నిజానిజాలు అన్నీ తెలుసు కాబట్టి నేను వాటిని పట్టించుకోలేదు. పరిశ్రమలో భాగమైనప్పుడు కొన్ని విషయాల గురించి మౌనంగా ఉండడమే మంచిది. సమయం వచ్చేవరకూ ప్రజలకు అసలు నిజమేమిటనేది తెలియదు. జాకీ భగ్నానీపై వార్తలు వచ్చినప్పుడు అతడు ఎన్ని సవాళ్లు ఎదుర్కొన్నాడో నేను దగ్గర నుంచి చూశాను. కంపెనీ మూసేశారని రాశారు. అతడు నిర్మాతగా వ్యవహరించిన మూడు సినిమాలు ఆదరణ సొంతం చేసుకోలేదన్నమాట వాస్తవమే. కానీ, కంపెనీ మూసివేయలేదు. ఆర్థికంగా చాలా నష్టపోయాం. ఇండస్ట్రీలోని ప్రతి నిర్మాతకు అలా జరుగుతుంది. ఒకనొక సమయంలో అమితాబ్‌బచ్చన్‌కు కూడా ఇలానే జరిగింది. ఎదుగుతున్న సమయంలో ఇదంతా ఒక దశ అని రకుల్ అన్నారు. బాలీవుడ్ నటులు అక్షయ్‌కుమార్, టైగర్ ష్రాఫ్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'బడే మియా.. ఛోటే మియా'. భారీ తారాగణంతో రూపొందిన ఈ సినిమా అనుకున్న స్థాయిలో విజయాన్ని అందుకోలేకపోయింది. దీంతో ఈ సినిమా నిర్మాత, రకుల్ ప్రీత్ సింగ్ భర్త జాకీ భగ్నానీ దివాలా తీశారంటూ గతంలో వార్తలు వచ్చాయి.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787